


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## ఫలించిన మంత్రి లోకేష్ మంత్రాంగం

3

వైజాగ్‌లో టీసీఎస్‌కు భూ కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం

## మహానాడు దిగ్విజయంగా జరగాలి

8

- టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా పూజలు



## ట్రైబల్ వర్సిటీకి పూర్తి సహకారం

- సత్వర నిర్మాణ పూర్తికి సహకరిస్తా

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ

- సీఎంను కలిసిన వర్సిటీ వీసీ, అధికారులు

3

## అమరావతికి ప్రధాని మోదీ

మే 2న రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభం

3

# ఎస్సీ వర్గీకరణకు ఓకే




- ముసాయిదా ఆర్డినెన్స్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్లకూ పచ్చజెండా
- 24 ప్రధాన అంశాలే అజెండాగా కేబినెట్ భేటీ
- ఎస్ఐపీబీ సమావేశ ప్రతిపాదనలకూ కేబినెట్ ఆమోదం
- ఐటీహిల్ -3పైన టీసీఎస్‌కు 21.16 ఎకరాల కేటాయింపు

2



- 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టులకూ ఓకే
- త్వరలోనే డిఎస్సీ నోటిఫికేషన్: మంత్రి నిమ్మల వెల్లడి
- ఎస్సీ రిజర్వేషన్లు సమంగా అందేలా రోస్టర్: మంత్రి డోలా
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించం: హోంమంత్రి అనిత



# వైసీపీ కుట్రల లెక్క తేలుద్దాం

- ప్రజలు, ప్రాంతాలమధ్య చిచ్చుపెట్టే కుట్రలు సాగకూడదు
- ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నాలను ఉపేక్షించొద్దు
- కుటమి నేతలంతా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి
- ప్రజాభీష్టం మేరకే కూటమి ప్రభుత్వ నిర్ణయాలు
- వక్ఫ్ బిల్లుపై వైసీపీ వైఖరిని ఎండగట్టాలి
- సూర్యఘర్ పథకాన్ని వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కేబినెట్ అనంతరం మంత్రులతో భేటీలో సీఎం చంద్రబాబు

3

## అందరి సహకారంతో.. ఆర్థికవృద్ధిలో 2వ స్థానం



- కూటమి ప్రభుత్వ పాలన తొలి ఏడాదిలోనే రాష్ట్రం ఈ ఘనత సాధించడం సంతోషం
- తయారీ రంగంలో రూ.30లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం
- ఐటీ హబ్‌గా విశాఖ, ఈ రంగంలో 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
- ఆర్థిక వృద్ధికి చోదక కేంద్రంగా అమరావతి
- పీ-4 అమలుకు సీఐఐ తమవంతు సహకారం అందించాలి
- సీఐఐ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో మంత్రి నారా లోకేష్

7

## ఉన్నత విద్య సలహామండలిలో పారిశ్రామికవేత్తలకు చోటు

*- సీఐఐ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో మంత్రి నారా లోకేష్*

7

## ఆద్యంతం ఆహ్లాదభరితం!

- మంత్రి లోకేష్ సన్మానంతో విద్యార్థులు, తల్లిదండ్రుల భావోద్వేగం

6

## ఏపీ ప్రాన్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఏర్పాటు

- ఆక్వా అభివృద్ధి కమిటీ ప్రతిపాదనలు

9

## ప్రోత్సహిస్తే..మరింత పైపైకి!

- మాలాంటి పేద విద్యార్థులకు అండగా ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాం

- ఇంటర్‌లో మంత్రి లోకేష్ సంస్కరణల వల్లే ఉత్తమ ఫలితాలు

- "షైనింగ్ స్టార్స్-2025" ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థుల భావోద్వేగం

5

## మీరంతా విజేతలు.. మీకు హ్యాట్సాఫ్!



- మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా
- ప్రభుత్వ విద్య పరువును కాపాడారు
- ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు
- మిమ్మల్ని చూసి చాలామంది స్ఫూర్తి పొందాలి
- కలల సాధనకు కష్టపడాలి.. ప్రోత్సహించే బాధ్యత నాది
- పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు
- "షైనింగ్ స్టార్స్-2025" కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో రాష్ట్రస్థాయి టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సన్మానించిన మంత్రి లోకేష్

4



# ఎస్సీ వర్గీకరణకు ఓకే

- **ముసాయిదా ఆర్డినెన్స్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్**
- **అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్లకూ పచ్చజెండా**
- **24 ప్రధాన అంశాలే అజెండాగా కేబినెట్ భేటీ**
- **ఎస్ఐపీబీ సమావేశ ప్రతిపాదనలకూ కేబినెట్ ఆమోదం**
- **ఐటీహిల్ -3పైన టీసీఎస్‌కు 21.16 ఎకరాల కేటాయింపు**
- **30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టులకూ ఓకే**
- **త్వరలోనే డిఎస్సీ నోటిఫికేషన్: మంత్రి నిమ్మల వెల్లడి**
- **ఎస్సీ రిజర్వేషన్లు సమంగా అందేలా రోస్టర్: మంత్రి డోలా**
- **శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించం: హోంమంత్రి అనిత**

అమరావతి (చైతన్య రథం): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఎస్సీ ఉపవర్గీకరణలో 200 పాయింట్ల రోస్టర్ అమలుకు నిర్ణయించింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఫలాలు సమానంగా అందేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్–1లో 12 ఉపకులాలకు 1శాతం, గ్రూప్–2లో 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్–3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది. అన్ని జిల్లాలో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుంది.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్ల అంశాలపైనా మంత్రులు పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదం తెలిపారు. ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ సమావేశం మంగళవారం జరిగింది. ఏపీ సచివాలయంలో జరిగిన భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను మంత్రిమండలి చర్చించి ఆమోదించింది. ఎస్సీ వర్గీకరణ, సీఆర్డీఏ, అసెంబ్లీ, హైకోర్టు నూతన భవనాలువంటి 24 ప్రధాన అంశాలే అజెండాగా క్యాబినెట్ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా పలు అంశాలకు సంబంధించి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

జాతీయ ఎస్సీ కమిషన్‌నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో పూర్తిస్థాయి చర్చ జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను చంద్రబాబు సర్కార్ నియమించిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన నివేదికను ఏపీ శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపించారు. దాన్ని పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషన్ తిరిగి ఏపీ ప్రభుత్వానికి నివేదించింది. దీనిపై చర్చించిన మంత్రులు ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే సీఆర్డీఏ 46వ అథారిటీ నిర్ణయాలకు సైతం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్ల అంశాలపైనా మంత్రులు పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదం తెలిపారు. ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అలాగే రూ.30,667 కోట్ల పెట్టుబడులతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపిబి) 5వ సమావేశంలో నిర్ణయించారు. వీటిద్వారా 32,133మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ పనులకు కూడా ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈనెల 26న మత్స్యకార భరోసా సాయం కింద రూ.20 వేలు వేసేందుకు కాబినెట్ నిర్ణయించింది.

విశాఖలోని ఐటీహిల్ –3 పైన టీసీఎస్‌కు 21.16 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం. ఉరుస క్లస్టరుకు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియంకు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణానికి జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం తెలిపింది. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. ఒప్పంద సమయంలో పనిచేయని కాలానికి పరిహారం చెల్లించడానికి ఎటువంటి అదనపు చెల్లింపు అవసరం లేకుండా ఏడు పూర్వ జిల్లాల (శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, గుంటూరు, చిత్తూరు, కడప, అనంతపురం) సీనరేజ్ ఫీజు వసూలు కాంట్రాక్టుల కాంట్రాక్ట్ వ్యవధిని పొడిగించడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ చిన్న ఖనిజాల విధానం 2025ను మంత్రివర్గ సమావేశంలో ఆమోదించారు. ఈ విధానం ద్వారా రాష్ట్రంలో ఖనిజ ఉత్పత్తులు పెరగడం,పెట్టుబడిదారులను ఆకర్షించడం, కార్యకలాపాలను పెంచడం, సుస్థిర గణన పద్ధతులను ప్రోత్సహించడం, అనుసరణను సరళీకరించడం, పాత సమస్యలను పరిష్కరించడం, పారదర్శక సాంకేతిక నియంత్రణను అమలు చేయడం, రాష్ట్ర ఖజానాకు నిశ్చితమైన ఖనిజ ఆదాయాన్ని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని మూడు పాత జిల్లాల్లో మిగిలిన 199కు సంబంధించిన 11 కేవీ మిశ్రమ వ్యవసాయ ఫీడర్ల విభజన పనులను చేపట్టడానికి మంజూరు చేసిన సవివర ప్రాజెక్ట్ నివేదికలను ఆమోదించడానికి, ఆర్డీఎస్ఎస్ కింద పనులు చేపట్టడానికి చేసిన ప్రతిపాదనలకు కేబినెట్ ఓకే చెప్పింది. ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండలంలోని రాఘవపురం శివారు జగన్నాథపురంలో 30 ఎకరాల ప్రభుత్వ భూమిని 'శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం' అభివృద్ధి కోసం దేవాదాయ శాఖకు ఉచితంగా కేటాయించడానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చిత్తూరు జిల్లా కుప్పం మండలం బైరుగనిపల్లె గ్రామంలో కేంద్రీయ విద్యాలయం స్థాపనకు ప్రభుత్వ భూమిని పట్టాభూమిగా మార్పునకు ఓకే చెప్పింది. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రీయల్ పార్క్‌కు 87.56 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయిస్తూ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అలాగే, నేలటూరు గ్రామంలో ఇండస్ట్రీయల్ పార్క్‌కు 220.81 ఎకరాల ప్రభుత్వ భూమిని ఉచితంగా కేటాయించేందుకు చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.

## త్వరలోనే డిఎస్సీ నోటిఫికేషన్: నిమ్మల

మంత్రివర్గ నిర్ణయాలను జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాకు వివరించారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు



భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఈనెల 26న మత్స్యకార భరోసా సాయం కింద లబ్దిదారులకు రూ.20వేలు పంపిణీ చేస్తామన్నారు. "రాష్ట్రంలో టీసీఎస్ విస్తరణకు భూమి కేటాయించాలని నిర్ణయించాం. ఐటీని విస్తరించేందుకు మంత్రి లోకేశ్ ప్రయత్నిస్తున్నారు. భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రికి ఉచితంగా భూమి ఇవ్వాలని నిర్ణయించాం. గ్రేహౌండ్స్ విభాగానికి కొత్తవలసలో భూమి కేటాయిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా మంచి రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలకు సామాజిక న్యాయం జరిగింది" అని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## రోస్టర్ అమలుకు నిర్ణయం: మంత్రి డోలా

ఎస్సీ ఉపవర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎస్సీ ఉపవర్గీకరణలో 200 పాయింట్ల



రోస్టర్ అమలుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. "విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఫలాలు సమానంగా అందేలా చర్యలు తీసుకుంటాం. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్–1లో 12 ఉపకులాలకు 1శాతం రిజర్వేషన్ రానుంది. గ్రూప్–2లో 18 ఉపకులాలకు 6.5 శాతం రిజర్వేషన్ అమలు కానుంది. గ్రూప్–3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ వర్తించనుంది. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుంది" అని తెలిపారు.

## ఎవ్వరినీ వదలం: హోంమంత్రి అనిత

తిరుపతి ఆధ్యాత్మికంగా చాలా సున్నితమైన ప్రదేశమని, కానీ అక్కడా విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ కుట్రలు చేస్తోందని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎస్వీ గోశాలలో ఆవులు మృతిచెందాయంటూ తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. క్యాబినెట్ మీటింగ్ అనంతరం హెూంమంత్రి మీడియాతో మాట్లాడారు. గతంలోనూ




పింక్ డైమండ్ అని చెప్పి ప్రభుత్వంపై బురదజల్లారని అనిత ఆగ్రహించారు. చివరికి విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పుకొచ్చారు. పాస్టర్ ప్రవీణ్ విషయంలోనూ కొందరు పాస్టర్ల ముసుగులో మాట్లాడకూడని మాటలు మాట్లాడారని దుయ్యబట్టారు. మతసామరస్యాన్ని దెబ్బతీయడానికి చాలా ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. పవన్ కల్యాణ్ పర్యటన వల్ల విద్యార్థులు పరీక్షలకు ఆలస్యం అయ్యారనే వార్తలో నిజం లేదని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని హెూంమంత్రి అనిత హెచ్చరించారు.

చైతన్యరథం

# వైసీపీ కుట్రల లెక్క తేలుద్దాం

- ప్రజలు, ప్రాంతాలమధ్య చిచ్చుపెట్టే కుట్రలు సాగకూడదు
- ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నాలను ఉపేక్షించొద్దు
- కట్రమి నేతలంతా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి
- ప్రజాభీష్టం మేరకే కూటమి ప్రభుత్వ నిర్ణయాలు
- వక్ఫ్ బిల్లుపై వైసీపీ వైఖరిని ఎండగట్టాలి
- సూర్యఘర్ పథకాన్ని వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కేబినెట్ అనంతరం మంత్రులతో భేటీలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): పచ్చి అబద్ధాలతో ప్రభుత్వ ప్రతిష్ఠపై బురదజల్లే కుట్రలకు పాల్పడుతున్న వైసీపీపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైసీపీ కుట్రలు చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల, తిరుమల గోశాల, వక్ఫ్ బిల్లువంటి అంశాలపై వివిధ వర్గాల ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలంతా ఒకదానివెంట మరొకటిగా సమస్యలను తీసుకువచ్చి ఏపీ ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏపీ క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కూటమి నేతలంతా అప్రమత్తంగా ఉండాలని, పాస్టర్ ప్రవీణ్ విషయంలో అన్ని సాక్ష్యాలు చూపించినా ఇంకా బురదచల్లే ప్రయత్నాలు చేస్తోన్న వైసీపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో అశాంతిరేపి అల్లర్లు సృష్టించాలని వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని అన్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "మనం ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలకు క్లియర్‌గా చెప్పి చేద్దాం. వక్ఫ్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ అంశాల్లో మనం క్లియర్‌గా ఉన్నాం. వక్ఫ్ బిల్లుపై వైసీపీ మూడు రకాలుగా వ్యవహరించింది. ఆ పార్టీ ఎంపీలు లోక్‌సభలో వ్యతిరేకిస్తూ రాజ్యసభలో అనుకూలంగా ఓటేశారు. మరోవైపు బయటికొచ్చి మళ్లీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పాస్టర్ ప్రవీణ్ విషయంలోనూ విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తున్నారు. వైసీపీ వైఖరి ఎలా ఉందనేది అందరికీ అర్థం అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం, కూటమి నేతలు ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి. రాజధాని అమరావతిలో అన్ని పనులకు టెండర్లు పిలిచాం. రహదారులు, రైతుల రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక సదుపాయాలు కల్పనకూ టెండర్లు పిలిచాం. భవనాలన్నింటికీ టెండర్లు ఖరారు చేశాం. వీటన్నింటినీ మూడేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాం. అందుకు అనుగుణంగానే ప్రణాళికలు రూపొందించామని మంత్రులతో చర్చించారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల పర్యటను వెళ్లినప్పుడు మూడు పార్టీలు నేతలను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలి. సూర్యఘర్ పథకాన్ని ఇంకా వేగంగా అమలు చేయాలి. ప్రభుత్వ భవనాలపైనా సూర్యఘర్ ఫలకాలు అమర్చాలి. రాజకీయంగా మేమంతా ఎక్కడా తప్పు చేయడం లేదు. కానీ అధికారుల అవినీతిపై ఎక్కువగా చర్చ జరుగుతోంది. దీన్ని వారు సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో తగిన చర్యలు ఉంటాయి. జిల్లాస్థాయిల్లో రెవెన్యూ అంశాల సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీటిలో పోలీసులు జోక్యం చేసుకుంటున్నారని తెలిసింది. అందరూ జాగ్రత్తగా పని చేయాలని" అని మంత్రులకు చంద్రబాబు సూచించారు.

## అమరావతికి ప్రధాని మోదీ

**మే 2న రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభం**

అమరావతి(చైతన్య రథం): రాజధాని అమరావతి నిర్మాణ పనులను పున:ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అమరావతికి రానున్నారు. మే 2వ తేదీన అమరావతిలో పర్యటించనున్నట్టు మంత్రులకు సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా ప్రధాని మోదీ పర్యటన ఉంటుందని ఇదివరకే సీఎం చంద్రబాబు స్పష్టం చేయడం తెలిసిందే. మంగళవారం ఏపీ కాబినెట్ భేటీ అనంతరం చంద్రబాబు మంత్రివర్గ సభ్యులతో పలుఅంశాలపై చర్చించారు. మూడేళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలు పూర్తి చేయాలన్న అంశాన్ని మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు.

## ఫలించిన మంత్రి లోకేష్ మంత్రాంగం

**- టీసీఎస్‌కు వైజాగ్‌లో భూ కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిరంతర ప్రయత్నాలు ఫలించి వైజాగ్‌లో టీసీఎస్‌కు 21.16 ఎకరాల భూమిని 99 పైసల నామమాత్రపు ధరకు కేటాయించడానికి రాష్ట్ర మంత్రివర్గం మంగళవారం ఆమోదం తెలిపింది. టీసీఎస్ వైజాగ్ క్యాంపస్‌లో రూ.1370 కోట్ల పెట్టుబడితో 12,000 ఉద్యోగాలను కల్పిస్తుంది. మంత్రి నారా లోకేష్ గత ఏడాది అక్టోబర్‌లో ముంబయిలో టాటా హౌస్‌ను సందర్శించి, ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా టీసీఎస్‌ను ఒప్పించారు. ఈ విషయంపై అప్పటి నుంచి ఆ సంస్థ ముఖ్యులతో మంత్రి లోకేష్ నిరంతరం ఫాలోఅప్ చేస్తూనే ఉన్నారు. చివరికి టీసీఎస్‌కు భూ కేటాయింపులో మంత్రి లోకేష్ విజయం సాధించారు. ఇంత నామమాత్రపు ధరకు భూమి కేటాయించటం సాహసోపేత నిర్ణయమే అయినప్పటికీ, ఐటీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందనే సంకేతాలను పరిశ్రమ వర్గాలకు దీనిద్వారా తెలియజేసినట్లయింది.

ఈ సందర్భంగా ఒక విషయాన్ని ప్రస్తావించుకోవాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే విధంగా 99 పైసలకు భూమిని కేటాయించి టాటా మోటార్స్‌ను తమ రాష్ట్రంలోని సనద్‌కు తీసుకెళ్లారు. ఆ నిర్ణయం గుజరాత్‌లో ఆటో పరిశ్రమ విస్తరణలో మైలురాయి ఘట్టంగా నిలిచింది.

## ట్రైబల్ వర్సిటీకి పూర్తి సహకారం

- సత్వర నిర్మాణ పూర్తికి సహకరిస్తా
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ
- సీఎంను కలిసిన వర్సిటీ వీసీ, అధికారులు



అమరావతి (చైతన్య రథం): విజయనగరం జిల్లా మెంటాడ మండలం కుంటినవలసలో నిర్మాణమవుతోన్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం సత్వర పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహకరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ వీసి ప్రొఫెసర్ టీవీ కట్టిమణి, డీన్ ప్రొఫెసర్ ఎం శరత్ సీఎం చంద్రబాబును మంగళవారం సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వర్సిటీ నిర్మాణ పనులు, అక్కడి స్థితిగతులపై వారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గిరిజన వర్సిటీ నిర్మాణానికి కేంద్రం రూ.800 కోట్లు కేటాయించగా, వాటిలో రూ.340 కోట్లు ఇప్పటికే విడుదల అయ్యాయి. మొత్తం 561 ఎకరాల వర్సిటీ ప్రాంగణంలో అడ్మిన్ బిల్డింగ్‌తో పాటు వసతి భవనాలు, అకడమిక్ బ్లాక్స్ నిర్మిస్తున్నారు. ఈ పనులు వేగవంతం చేయాలని వీసికి సీఎం సూచించారు. ఏడాదిలోగా అన్ని నిర్మాణాలు పూర్తి చేసి భవనాలను అందుబాటులోకి తేవాలని కోరారు. నిర్మాణాల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వపరంగా పూర్తిగా సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. వర్సిటీకి అవసరమైన తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, అప్రోచ్ రోడ్‌వంటి పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సత్వరం కార్యాచరణ చేపట్టాలని సమావేశంలోనే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వర్సిటీకి రెండు కి.మీ మేర అప్రోచ్ రోడ్ పనులు పూర్తి చేస్తే తమకు సౌకర్యవంతంగా ఉంటుందని వీసి చెప్పగా... ఆ పనులు వెంటనే ప్రారంభిస్తామని సీఎం అన్నారు. 100మంది టీచింగ్ స్టాఫ్ అవసరం ఉండగా, ప్రస్తుతం కేవలం 18మంది మాత్రమే ఉన్నారని వర్సిటీ అధికారులు తెలిపారు. సిబ్బందిని మరింత పెంచాల్సిందిగా కోరుతూ ప్రధానికి లేఖ రాస్తానని సీఎం తెలిపారు. మే నెలలో నిర్వహించే యూనివర్సిటీ స్నాతకోత్సవానికి రావాల్సిందిగా రాష్ట్రంనుంచి కూడా కోరుతూ ప్రధానికి లేఖ రాస్తామని వర్సిటీ అధికారులతో సీఎం చంద్రబాబు అన్నారు.

2018లో నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కాగా అప్పటినుంచి అద్దె భవనాల్లో క్లాసులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం వర్సిటీని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల పనులు జరగలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వర్సిటీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టిపెట్టింది. ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో 600మంది విద్యార్థులు వివిధ కోర్సులను అభ్యసిస్తున్నారు. సొంత భవనాలు పూర్తి అయితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. కొలువుల సాధన, నైపుణ్యం పెంచేలా బోధన ఉండేలా చూడాలని సీఎం వర్సిటీ అధికారులను కోరారు. ప్రస్తుత పరిశ్రమ, సమాజ అవసరాలకు అనుగుణంగా కోర్సులను అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు.



# మీరంతా విజేతలు..
# మీకు హ్యాట్సాఫ్!

- మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా
- ప్రభుత్వ విద్య పరువును కాపాడారు
- ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు
- మిమ్మల్ని చూసి చాలామంది స్ఫూర్తి పొందాలి
- కలల సాధనకు కష్టపడాలి.. ప్రోత్సహించే బాధ్యత నాది
- పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు
- "షైనింగ్ స్టార్స్-2025" కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో రాష్ట్రస్థాయి టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సన్మానించిన మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): మీరంతా ప్రభుత్వ విద్య పరువును కాపాడారు.. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారని ఇంటర్‌లో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో రాష్ట్రస్థాయి టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. మీరంతా విజేతలు.. మీకు హ్యాట్సాఫ్.. మీ అందరితో ఇలా కూర్చోవడం నా అదృష్టం.. మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నానని భావోద్వేగానికి గురయ్యారు. ప్రైవేటు ఇంటర్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యనభ్యసించి మార్కుల్లో రాష్ట్రస్థాయి టాపర్‌లుగా నిలిచిన 52 మంది విద్యార్థులను "షైనింగ్ స్టార్స్-2025"పేరుతో మంత్రి నారా లోకేష్ అభినందించి సన్మానించారు. ఉండవల్లి నివాసంలో మంగళవారం జరిగిన "షైనింగ్ స్టార్స్-2025" కార్యక్రమంలో విద్యార్థులకు మంత్రి లోకేష్ గోల్డ్ మెడల్ అందించి ల్యాప్‌ట్యాప్‌లను బహూకరించారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. విద్యార్థుల విజయాన్ని సెలబ్రేట్ చేసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహించాం. పేదరికంవల్ల విద్యార్థులు చదువుకుదూరం కాకూడదు. ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబుయనాయుడు ఆదేశించారు. జూనియర్ కాలేజీల విషయానికి వస్తే వైసీపీ ప్రభు త్వంలో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దానిని తిరిగి ప్రారంభించాం, ఇటీవల పాయకాపురంలో ఓ చెల్లితో మాట్లాడినప్పుడు.. తల్లిదండ్రులను కోల్పోయిన తనను చేపలమ్మి వాళ్ల అమ్మమ్మ చదివిస్తోందని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించడం వల్ల ఆమెపై భారం తగ్గిందంటూ సంతోషం వ్యక్తం చేసిందని మంత్రి లోకేష్ తెలిపారు.

## ఆ ముద్రను చెరిపేశారు

మీరందరూ విజేతలు. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు. ఇవాళ మీరందరూ బ్రాండ్ అంబాసిడర్స్. విద్యార్థుల మధ్య పోటీ ఉండాలి. నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు ఆడుతూ, పాడుతూ ఉండేవాడిని. క్రికెట్ ఆడేవాడిని. పదో తరగతికి వచ్చిన తర్వాత నన్ను బాగా రుద్దారు. నేను కూడా రుద్దుడు బ్యాచ్‌నే. తర్వాత ఇంటర్ రెండేళ్లు బాగా కష్టపడ్డాను. మూడేళ్ల పాటు చాలా కీలక సమయం. తర్వాత స్టాన్ ఫోర్డ్‌లో ఎంబీయే చేశాను. వరల్డ్ బ్యాంక్‌లో పనిచేశాను. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంటర్ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాం. ప్రిన్సిపాల్స్‌కు ప్రమోషన్లు ఇచ్చాం. ఇలా అనేకం చేశాం. ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయి. విద్యాశాఖలో జూన్ నాటికి సంస్కరణలు పూర్తిచేసి అనంతరం లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై దృష్టి పెడతామని మంత్రి లోకేష్ చెప్పారు.

## మిమ్మల్ని చూసి చాలా మంది స్ఫూర్తి పొందాలి

మిమ్మల్ని చూసి చాలామంది ఇన్‌స్పైర్ కావాలి. టాప్ మార్కులు సాధించిన వారిలో బాలికలు ఎక్కువమంది ఉన్నారు.వ్యాపారంలో కూడా మహిళలు చాలా బాగారాణిస్తారు. చదువు,వ్యాపారంలో నాకంటే బ్రాహ్మణి చాలా బెటర్. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలి.ప్రభుత్వం అన్నివిధాల ప్రోత్సాహం అందిస్తుంది.ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు విదేశీ విద్యకు ప్రత్యామ్నాయం తీసుకువస్తాం. నేను స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీయే చదివేందుకువెళ్లినప్పుడు మీవద్ద ఎన్ని డబ్బులు ఉన్నాయి, బ్యాంక్ బ్యాలెన్స్ ఎంత ఉందని అడగలేదు. ఇంటర్వ్యూ తర్వాత కావాల్సిన వారికి లోన్, ఇంటర్న్‌షిప్ అందిస్తారని మంత్రి లోకేష్ తెలిపారు.

## పేదరికం వల్ల విద్య ఆగిపోకూడదనేది మా లక్ష్యం

డబ్బులు లేవని పిల్లలు ఇబ్బంది పడకూడదనేది మా లక్ష్యం.మీరు ఈస్థాయికి వచ్చారంటే తల్లిదండ్రుల త్యాగాల వల్లే. ఇది మర్చిపోకూడదు. కఠిన సవాళ్లు ఎదురైనా ఎదుర్కోవాలి. 40 ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని నేను ఎంచుకుని పోటీ చేశా. అనేక ఇబ్బందులు ఎదుర్కొని విజయం సాధించాను. స్ట్రగుల్ ఉన్నప్పుడే గెలుస్తారు. కష్టమైనా ఏరికోరి విద్యాశాఖను ఎంచుకున్నా. టార్గెట్ పెట్టి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాకు ఈ శాఖను అప్పగించారు. ఇంటర్ తర్వాత కూడా ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవాలి. అందరూ ఐటీ వైపే వెళ్లానుకోవడం కరెక్ట్ కాదు. ఇవాళ సోలార్ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ ఒకటి క్లియర్ అయింది. నెల్లూరు, అనకాపల్లి సోలార్ ఎనర్జీ ప్లాంట్‌లు వస్తున్నాయి. కనిగిరిలో రిలయన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది.కొత్త సెక్టార్స్ వస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆయారంగాలను ఎంచుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు.

## కలల సాధనకు కష్టపడాలి.. ప్రోత్సహించే బాధ్యత నాది

జీవితం అనేది జర్నీ.. నాట్ డెస్టినేషన్. ఈ మధ్య కాలంలో విద్యార్థులు బాగా సున్నితంగా ఉంటున్నారు. ఇంటర్ ఫలితాలు ఎలా విడుదల చేయాలనేది మేం రెండు గంటల పాటు చర్చించాం. లక్ష్యం కోసం పనిచేయాలి. చిన్నచిన్న ఆటుపోట్లు ఎదురైనా తట్టుకోవాలి. మీకు అన్ని విధాల సహకారం అందిస్తాం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తాం. కలల సాధనకు కష్టపడాలి. ప్రోత్సహించే బాధ్యత నాది. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో వసతులను మెరుగు పరుస్తాం. ఇంటర్మీడియట్‌లో యూనిఫాం అందిస్తే బాగుంటుందని చాలా మంది విద్యార్థులు కోరారు. మీ ఫీడ్ బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకుని అందుకు అనుగుణంగా చర్యలుతీసుకుంటాం. సమస్యలు ఏవైనా ఉంటే కూర్చొని మాట్లాడుకుందాం. ఇంటర్ తర్వాత కాలేజీలకు వెళ్తారు. స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవద్దు. కాలేజీల్లో..డ్రగ్స్ వద్దు బ్రో..అనే క్యాంపెయిన్‌ను చేపట్టాం. ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## జాబ్ సీకర్స్ కాదు.. జాబ్ క్రియేటర్స్ కావాలి

జీవితాంతం కుటుంబానికి అండగా ఉండాలి. నేను కూడా పనిఒత్తిడిలో మా అమ్మతో, దేవాన్ష్‌తో మాట్లాడాలనే విషయం మిస్ అవుతున్నా. ఎదైనా తప్పు జరుగుతుంటే ప్రశ్నించాలి. ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక బాధ్యతల గురించి కూడా మాట్లాడాలి. స్వచ్ఛతలో మంగళగిరిని నెం.1గా మార్చే క్రమంలో వెయ్యి టన్నుల చెత్త బయటపడింది. మన పరిసరాలను చెత్త రహితంగా ఉంచుకోవాలి. మీరంతా ఉద్యోగాన్వేషులుగా కాకుండా ఉద్యోగాల సృష్టికర్తలుగా తయారు కావాలని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా..

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీల్లో రాష్ట్రస్థాయి టాపర్లుగా నిలిచిన మీరంతా విజేతలు. మీకు హ్యాట్సాఫ్. విలువలు మర్చిపోకూడదు. విలువలు మర్చిపోతే జీవితాంతం మిమ్మల్ని ఎవరూ నమ్మరు. మీరంతా జీవితంలో అద్భుతంగా రాణించాలని కోరుకుంటున్నా. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి. డ్రీమ్ బిగ్.. స్టే గ్రౌండెడ్. మీరంతా జీవితంలో విజయాలు సాధించి దేశం కోసం నిలబడాలి. మీ అందరితో ఇలా కూర్చోవడం నా అదృష్టం. నేను చదువుకునే రోజుల్లో నేనెప్పుడూ టాపర్‌ను కాను. బ్యాంక్ బెంచ్ స్టూడెంట్ ను. మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా. మీరంతా ప్రభుత్వ విద్య పరువును కాపాడారు. ఇవాళ జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా పలువురు మంత్రులు అభినందించారు. చాలా బాగా చేశారని చెప్పారు. సక్సెస్ వచ్చిన తర్వాత బాధ్యత పెరిగిందని.. ఇది తొలి అడుగు మాత్రమేనని మంత్రి లోకేష్ అన్నారు.



చైతన్యరథం

# ప్రోత్సహిస్తే.. మరింత పైపైకి!

- మాలాంటి పేద విద్యార్థులకు అండగా ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాం
- మా ర్యాంకులు చూసి తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారు
- మంత్రి లోకేష్ సన్మానిస్తారని కలలో కూడా ఊహించలేదు
- ఇంటర్‌లో మంత్రి లోకేష్ సంస్కరణల వల్లే ఉత్తమ ఫలితాలు
- "షైనింగ్ స్టార్స్-2025" ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థుల భావోద్వేగం
- పై చదువులకు ప్రభుత్వం సాయం చేయాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ఒకేషనల్‌లో విద్యనభ్యసించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన 52 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో మంగళవారం ముఖాముఖి నిర్వహించారు. వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు. పలు సమస్యలను, భవిష్యత్ ప్రణాళికలను మంత్రి లోకేష్‌తో పంచుకున్నారు. పై చదువులకు సాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ప్రతి ఒక్కరిని ప్రోత్సహించి, అండగా నిలుస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. 52 మంది విద్యార్థుల్లో 43 మంది బాలికలు కాగా 9 మంది బాలురు ఉన్నారు. వీరిలో ఆరగురు విభిన్న ప్రతిభావంతులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయ్‌రామరాజు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మా లాంటి పేద విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తాం

స్టేట్ ఫస్ట్ ర్యాంకు రావడం చాలా ఆనందంగా ఉంది. మా తల్లిదండ్రులు నా మార్కులు చూసి చాలా గర్వపడుతున్నారు. లోకేష్ మంత్రిగా వచ్చిన తర్వాత టెక్ట్ బుక్స్, నోట్ బుక్స్ అందించారు. మధ్యాహ్న భోజనం కూడా పెడుతున్నారు. చాలా ఆనందంగా ఉంది. మా లాంటి పేద విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాం. మాకు జేఈఈ మెయిన్స్ కోచింగ్ లేకపోయినా జూనియర్స్‌కు ఇస్తున్నారు. మాకు ఆర్థికంగా సహకారంతో పాటు పై చదువులకు కాలేజీలో ఉచితంగా సీటు, కోచింగ్ ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.



**- బండి పావని, విద్యార్థిని**

గ్రూప్ : ఎంపీసీ
మార్కులు : **986/1000**, కాలేజీ : జీజేసీ కాలేజీ, కర్నూలు టౌన్

## మంత్రి లోకేష్ సన్మానిస్తారని కలలో కూడా ఊహించలేదు

మా నాన్న రోజు కూలికి వెళ్తారు. నేను చిన్నప్పటి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలోనే చదివాను. ప్రైవేటు కాలేజీలో చదవాలనే కోరిక ఉండేది. అయినా మా ఆర్థిక పరిస్థితి కారణంగా చదవలేకపోయాను. హైస్కూల్ ప్లస్‌లో బైపీసీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. దీంతో నా తల్లిదండ్రులు చాలా సంతోషపడ్డారు. అత్యధిక మార్కులు సాధించడానికి ఉపాధ్యాయులు చాలా మద్దతు ఇచ్చారు. పుస్తకాలు కూడా అందించారు. మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా సన్మానం పొందుతానని కలలో కూడా ఊహించలేదు. నాకు తెలిసిన అమ్మాయి గతంలో నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకుంది. నేను కూడా బాగా చదివి అవార్డు పొందాలనుకున్నాను. ఇప్పుడు మీ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది. ఏదో ఒక రోజు చంద్రబాబునాయుడి చేతుల మీదుగా కూడా అవార్డు అందుకుంటాను. నేను డాక్టర్ కావాలనుకుంటున్నాను. గైనకాలజిస్ట్ కావాలనేది నా లక్ష్యం. నాకు సపోర్ట్ చేయండి. నాకు ఉచితంగా కోచింగ్ అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.



**- భుక్యా హరిణి, విద్యార్థిని**

గ్రూప్ : బైపీసీ
మార్కులు : **978/1000**
కాలేజీ : హైస్కూల్ ప్లస్ గర్ల్స్, మైలవరం, కృష్ణాజిల్లా

## పారా ఒలంపిక్స్‌లో పాల్గొని మెడల్ సాధిస్తాను

మాది పల్నాడు జిల్లా గుత్తికొండ గ్రామం. అక్కడ పనులు లేక మా తల్లిదండ్రులు గుంటూరుకు వలస వచ్చి పలకలూరులోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్ మెన్‌గా పనిచేస్తున్నారు. నాకు దివ్యాంగ కోటాలో సీఈసీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. మంత్రి లోకేష్ చేతుల మీదుగా నాకు ఈ అవకాశం వస్తుందని ఊహించలేదు. నా మొదటి సన్మానం లోకేష్ చేతుల మీదుగా జరగడం అదృష్టంగా భావిస్తున్నా. గతేడాది మాకు పాఠ్యపుస్తకాలు అందించలేదు. ఈ ఏడాది అందించారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ వల్ల షటిల్, క్యారమ్స్ నేర్చుకున్నాను. బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఒలింపిక్స్‌లో పతకం తెచ్చిన మాదిరిగా నేను కూడా పారా ఒలంపిక్స్‌లో పాల్గొని మెడల్ సాధిస్తాను. పీ-4 వల్ల నాలాంటి వారికి చాలా ఉపయోగం ఉంటుంది. చదువు విషయంలో నా తల్లిదండ్రులు నన్ను బాగా ప్రోత్సహించారు. పై చదువులకు మీ సాయం కావాలి. ఐఏఎస్ కావాలనేది నా లక్ష్యం. దివ్యాంగులకు నా వంతు సాయం చేస్తాను.



**- వల్లెపు కుసుమ శ్రీలక్ష్మీ కుమారి, దివ్యాంగ విద్యార్థిని**

గ్రూప్ : సీఈసీ, మార్కులు: **827/1000**
కాలేజీ : ఎన్ఎల్‌వీఆర్ జీఎస్ఆర్వీ జూనియర్ కాలేజీ, నిమ్మకూరు, పామర్రు



## 902 మార్కులు తెచ్చుకుని మీ ముందు నిల్చొన్నాను

నాకు చెవులు సరిగా వినిపించవు. నేను చదవలేనని చుట్టుపక్కల వారు హేళన చేసేవారు. మా నాన్న నన్ను బాగా ప్రోత్సహించారు. 902 మార్కులు తెచ్చుకుని మీ ముందు నిల్చొన్నాను. ఐఏఎస్ కావాలనేది నా కల. చదువుకోవడానికి సాయం చేయాలి. కొన్ని కారణాల వల్ల మా నాన్న చదువుకోలేక పోయారు. అందుకే నన్ను కష్టపడి చదివించారు. ఇక్కడ ఇంతమంది మాట్లాడినా నాకు ఏమీ అర్థం కాలేదు.



**- జంగా కీర్తన, దివ్యాంగ విద్యార్థిని**

గ్రూప్ : ఎంపీసీ, మార్కులు : **902/1000**
కాలేజీ : మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ, రూపెనగుంట్ల, నకరికల్లు, పల్నాడు జిల్లా

## నీకు నేనే స్ఫూర్తి అని చెప్పాను

మాది చాలా పేద కుటుంబం. మా అమ్మాయికి వినపడదు. నా పనులు మానుకుని నా కూతురును చదివించాను. నీకు నేనే స్ఫూర్తి అని చెప్పాను 1 నుంచి 10 వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివించాను. ప్రతి రోజూ వెళ్లి ఉపాధ్యాయులను కలిసి నా కూతురు చదువు గురించి వాకబు చేసేవాడిని. వాట్సాప్ ద్వారా వారు బాగా మద్దతు ఇచ్చారు. నా కూతురుని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్నా.



**- జంగా బ్రహ్మయ్య, జంగా కీర్తన తండ్రి**

చైతన్యరథం

# ఆద్యంతం ఆహ్లాదభరితం!

- ఉల్లాసపూరిత వాతావరణంలో ఆంధ్రప్రదేశ్ షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమం
- మంత్రి లోకేష్ సన్మానంతో విద్యార్థులు, తల్లిదండ్రుల భావోద్వేగం
- తమను గుర్తించి ప్రోత్సహించడం పట్ల మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు
- ప్రత్యేక ఆకర్షణగా వాల్ బోర్డులు



అమరావతి (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదభరిత వాతావరణంలో జరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ఒకేషనల్ కాలేజీల్లో చదివి ఇంటర్‌లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను ఉండవల్లి నివాసంలో మంగళవారం విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ సన్మానించడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు భావోద్వేగానికి గురయ్యారు. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారిని గుర్తించి, మెడల్స్, ల్యాప్‌ట్యాప్‌లు బహూకరించి ప్రోత్సహించిన మంత్రి లోకేష్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

### ప్రత్యేక ఆకర్షణగా వాల్ బోర్డులు

ఆంధ్రప్రదేశ్ షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో ఏర్పాటుచేసిన వాల్ బోర్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను వివరించే డ్రీమ్ వాల్, విద్యార్థులు తమ కెరీర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా వారిని ప్రోత్సహించిన వారి పేర్లు ప్రదర్శిస్తూ గ్రాటిట్యూడ్ వాల్ బోర్డ్ ... ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ఒకేషనల్ కాలేజీల బలోపేతానికి విద్యార్థులు, తల్లిదండ్రుల సలహాలు, సూచనల కోసం ఏర్పాటుచేసిన సజెషన్ వాల్ బోర్డు, టాప్ మార్కులు సాధించిన విద్యార్థుల పేర్లతో కూడిన ఆంధ్రప్రదేశ్ షైనింగ్ స్టార్స్-2025 వాల్ బోర్డ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### మంగళగిరి చేనేత శాలువాతో విద్యార్థులను సత్కరించిన మంత్రి లోకేష్

ఏ కార్యక్రమం అయినా మంగళగిరి చేనేతల పట్ల విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక అభిమానాన్ని చాటుకుంటారు. ఆంధ్రప్రదేశ్ షైనింగ్ స్టార్స్ -2025 పేరుతో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలోనూ విద్యార్థులను మంగళగిరి శాలువాతో సత్కరించి మంత్రి లోకేష్ మరోసారి చేనేతల పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు.

























## మా ఊరి నుంచి స్టేట్ ర్యాంక్ వచ్చిన వాళ్లు ఎవరూ లేరు

మాది కర్నూలు జిల్లా ఆదోని మండలం నాగనతహల్లి గ్రామం. ఎమ్మిగనూరులోని ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ క్రాప్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ కోర్స్ చదివాను. మాది చాలా పేద కుటుంబం. మా ఊరి నుంచి స్టేట్ ర్యాంక్ వచ్చిన వాళ్లు ఎవరూ లేరు. నేనే ఫస్ట్ టైం. ఈ ర్యాంకు రావడానికి కారణం ఉపాధ్యాయులు. వారి ప్రోత్సాహం వల్లే 958 మార్కులు సాధించాను. మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. మధ్యాహ్న భోజన పథకం పునరుద్ధరించడం వల్ల రెండు కిలోమీటర్లు వెళ్లి భోజనం తెచ్చుకునే అవస్థ తప్పింది. అగ్రికల్చర్ ఆఫీసర్ కావాలనేది నా గోల్.



- మాల రాఘవేంద్ర, ఒకేషనల్ విద్యార్థి

గ్రూప్: 109-(సి.పి.అండ్ఎమ్), మార్కులు: 958/1000

కాలేజీ : గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లా

చైతన్యరథం




# అందరి సహకారంతో..

# ఆర్థికవృద్ధిలో 2వ స్థానం

- కూటమి ప్రభుత్వ పాలన తొలి ఏడాదిలోనే రాష్ట్రం ఈ ఘనత సాధించడం సంతోషం
- తయారీ రంగంలో రూ.30లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం
- ఐటీ హబ్‌గా విశాఖ,ఈ రంగంలో 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
- ఆర్థిక వృద్ధికి చోదక కేంద్రంగా అమరావతి
- పీ-4 అమలుకు సీఐఐ తమవంతు సహకారం అందించాలి
- సీఐఐ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రజలు, పరిశ్రమదారులు, అధికార యంత్రాంగం అందరి సహకారంతో ఆర్థిక వృద్ధి రేటులో దేశంలో 2వ స్థానాన్ని సాధించగలిగామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సంతోషం వ్యక్తంచేశారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం- కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ ఆంధ్రప్రదేశ్ శాఖ (సీఐఐ-ఏపీ) తొలి జాయింట్ కన్సల్టేటివ్ ఫోరం సమావేశానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... దేశంలోనే ఏపీలో అతితక్కువ కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఉండేలా చర్యలు తీసుకుంటామని, రాష్ట్రంలో పెద్దఎత్తున పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమదారులు కోరిన విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పై దృష్టిసారిస్తామని చెప్పారు. విశాఖపట్నాన్ని ఐటి హబ్‌గా తయారుచేసేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని, ఐటి రంగంలో రాబోయే అయిదేళ్లలో 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. విశాఖపట్నానికి పెద్దఎత్తున గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు, డేటా సెంటర్లు రాబోతున్నందున, వీటికి అవసరమైన గ్రీన్ పవర్ సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. విశాఖ నగరం ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అవతరిస్తుందని, ఇందులో ఐటి కీలకపాత్ర వహించనుందని మంత్రి లోకేష్ తెలిపారు.

## రూ.83వేల కోట్ల ఎఫ్‌డిఐల లక్ష్యం

తయారీ రంగంలో రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు, 5లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాం, రాష్ట్రాన్ని 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా మార్చడం ద్వారా స్వర్ణాంధ్ర ప్రదేశ్, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించేందుకు దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి సీఐఐ తమవంతు సహకారం అందించాలి., రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చే దిశగా ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ప్రయాణాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా 15 కీలక విధానాలను ప్రకటించింది. తయారీ రంగంలో ఈ ఏడాది రూ.83వేల కోట్ల ఎఫ్‌డిఐలను రాబట్టడంతోపాటు ఎగుమతులను రెట్టింపు చేయాలన్నది మా లక్ష్యం. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉగాది రోజున ప్రారంభించిన పీ-4 కార్యక్రమానికి సీఐఐ తమవంతు సహకారం అందించాలని మంత్రి లోకేష్ కోరారు.

## ఆర్థిక వృద్ధి కేంద్రంగా అమరావతి

రాజధాని అమరావతి ఆర్థికవృద్ధి కేంద్రంగా అవతరించి స్వర్ణాంధ్ర సాధనలో టెక్నాలజీ, విద్య, ఆర్థిక, క్రీడలు, ఆరోగ్యం, ఎలక్ట్రానిక్స్, పర్యాటకం, న్యాయసేవలు వంటివి కీలకపాత్ర పోషించబోతున్నాయి. భవిష్యత్తులో అమరావతిని ఆర్థికవృద్ధి, మానవవనరుల అభివృద్ధి, ఇన్నోవేషన్స్‌కు అనుకూల పర్యావరణ వ్యవస్థగా తీర్చిదిద్దబోతున్నాం. అమరావతిని శక్తివంతమైన నగరంగా నిలిపేందుకు టెక్నాలజీ, హెల్త్ కేర్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టూరిజం రంగాల్లో ఏఐ సిటీ, మెడిసిటీ, క్వాంటమ్ వ్యాలీ, రింగ్ రోడ్డు, బౌద్ధ సర్క్యూట్ వంటి భారీ ప్రాజెక్టులు రాబోతున్నాయి.

ఇందులో భాగస్వాములయ్యే పరిశ్రమదారులకు అవసరమైన సహాయ, సహకారాలు అందించి వ్యాపార నిర్వహణ వేగాన్ని పెంచడమే కన్సల్టేటివ్ ఫోరం ప్రధాన లక్ష్యం. ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్, ఆటోమొబైల్స్ అండ్ ఆటో కాంపోనెంట్స్, రసాయనాలు, పెట్రోకెమికల్స్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్, పునరుత్పాదక శక్తి , వ్యవసాయం, ఆహార శుద్ధి, లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాలు, ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్, దుస్తులు, భవన నిర్మాణ సామగ్రి, ఖనిజ ఆధారిత పరిశ్రమలు వంటి వాటికి సంబంధించి రంగాల వారీగా కోఆర్డినేటర్లను నియమించామని మంత్రి లోకేష్ చెప్పారు. పరిశ్రమదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఇకపై ప్రతి రెండునెలలకు ఒకసారి జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

## యువత ఉపాధికి చేయూతనిస్తాం

సీఐఐ ఆంధ్రప్రదేశ్ శాఖ చైర్మన్ గన్నమని మురళీకృష్ణ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) విజయవాడలో మోడల్ కెరీర్ సెంటర్‌ను (ఎంసీసీ) ఏర్పాటు చేసింది. ఇది యువత వృత్తిపరమైన కౌన్సెలింగ్, సాఫ్ట్ స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నియామక కార్యక్రమాలకు కేంద్రంగా పనిచేస్తుంది. ఇందులో 5వేల మందికి శిక్షణ ఇస్తున్నాం. సీఐఐ నిరంతర పర్యవేక్షణతో ప్రభుత్వ లక్ష్యాల సాధనకు ఎంసీసీ తమవంతు సహకారం అందిస్తుంది. ఎంసీసీ తన కార్యక్రమాలను పొరుగు జిల్లాలకు కూడా విస్తరించాలని భావిస్తోంది, అక్కడ వృత్తి మార్గదర్శకత్వం, నిరుద్యోగం, పరిమిత వనరులకు సంబంధించిన సవాళ్లు కొనసాగుతున్నాయి. స్థానిక యువత కోసం అన్ని పరిశ్రమలలో ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మావంతు సహకారం అందిస్తామని తెలిపారు.

సమావేశంలో రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలశాఖ సీనియర్ అధికారులు ముఖేష్ కుమార్ మీనా, సురేష్ కుమార్, జయలక్ష్మి, సీఐఐ ఏపీ వైస్ చైర్మన్ ఎస్.నరేంద్రకుమార్, మాజీ చైర్మన్లు గుంటూరు శివశంకర్, డి.రామకృష్ణ, జెఎస్ఆర్ కె ప్రసాద్, నీరజ్ శారద, దాట్ల తిరుపతిరాజు, ఆర్‌విఎస్ రుద్రరాజు, సురేష్ చిట్టూరి, విజయ్ నాయుడు గల్లా, పుష్పిత్ గార్గ్, సీఐఐ తిరుపతి రీజియన్ చైర్మన్ ఓబులాపల్లి జగన్నాథ్, వైస్ చైర్మన్ ఎస్‌పి రాజేంద్రన్, విజయవాడ రీజియన్ చైర్ పర్సన్ వి.నాగలక్ష్మి, వైస్ చైర్మన్ అభినవ్ కోటగిరి, విశాఖపట్నం రీజియన్ చైర్మన్ డివిఎస్ నారాయణరాజు, వైస్ చైర్మన్ జి.కృష్ణమోహన్, సీఐఐ ఐడబ్ల్యుఎన్ పాస్ట్ చైర్ పర్సన్ రమాదేవి గౌరినేని, మెంబర్ అవినాష్ చిలుకూరి, కన్వీనర్ (ఇన్ ఫ్రా అండ్ లాజిస్టిక్స్) జి.సాంబశివరావు, ఆహ్వానితులు రాచూరి కనకారావు, సీఐఐ సదరన్ రీజనల్ డైరెక్టర్ ఎన్ఎంపి జయేష్, సీఐఐ ఏపీ హెడ్ బి.శ్రీనివాస్ సతీష్, విజయవాడ రీజియన్ హెడ్ చందన్ పట్నాయక్, డిప్యూటీ డైరెక్టర్ జెస్సి ఎ ఇనపర్తి, ఎగ్జిక్యూటివ్‌లు సివి రమేష్, యు.ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్య సలహామండలిలో పారిశ్రామికవేత్తలకు చోటు

- పరిశ్రమ అవసరాలకు తగ్గట్లుగా ఒకేషనల్ కరిక్యులమ్ రూపొందిస్తాం
- సీఐఐ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఉన్నత విద్యలో డిజిటల్ స్కిల్స్ పెంపొందించేందుకు వీలుగా ఉన్నత విద్య సలహా మండలిలో పారిశ్రామికవేత్తలకు చోటు కల్పిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన ఏపీ ప్రభుత్వం – సీఐఐ ఏపీ శాఖ ఉమ్మడి కన్సల్టేటివ్ కమిటీ తొలి సమావేశంలో మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఏపీలో ఉన్నత విద్యలో కేవలం 20శాతం మాత్రమే డిజిటల్ కంటెంట్ ఉందని, ఇది అభివృద్ధి చెందిన దేశాల్లో 70శాతంగా ఉందన్నారు. ఈ లోటును భర్తీచేసేందుకు ఉన్నత విద్య కరిక్యులమ్‌లో పెద్దఎత్తున మార్పులు చేయాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రంలో ఒకేషనల్ కోర్సులకు ప్రాధాన్యతనిస్తున్నామని, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా జర్మన్ మోడల్ ఒకేషనల్ కోర్సుల్లో కరిక్యులమ్ రూపొందిస్తామని చెప్పారు. రాబోయే 5 ఏళ్లలో 3లక్షల మంది స్కిల్డ్ వర్కర్లను సిద్ధం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన పోర్టుల్లో సరుకు ఎగుమతులకు కంటెనర్ల సమస్య ఉందని సీఐఐ ప్రతినిధులు.. మంత్రి దృష్టికి తెచ్చారు. పారిశ్రామిక సముదాయాలకు సమీపంలో గోదాముల సమస్య అధికంగా ఉందన్నారు.

విశాఖ వంటి నగరాలకు సమీపంలో గోడౌన్ల అద్దె భారీగా ఉన్నందున వేర్ హౌసింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ పరిశ్రమదారులు సొంతగా గోడౌన్లు నిర్మించుకుంటే రాయితీలు ఇస్తామని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినపుడు యాజమాన్యాలపై తీవ్రమైన చర్యలు తీసుకోవద్దని, ఎక్స్‌గ్రేషియా విషయంలో ఫ్యాక్టరీస్ శాఖ నిబంధనలను అమలుచేయాలని సీఐఐ ప్రతినిధులు కోరారు. అనకాపల్లి – ఆనందపురం రోడ్డును 80మీటర్ల రహదారిగా విస్తరించాలని కోరారు. ఐటి పరిశ్రమల ఏర్పాటుకు ప్రాపర్టీ ట్యాక్స్ తగ్గించాలని, డేటా సెంటర్లకు గ్రీన్ పవర్ సరఫరాకు చర్యలు తీసుకొని, స్టాండర్డ్ పవర్ టారిఫ్ లు నిర్ణయించాలని సీఐఐ ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు.

చైతన్యరథం

# మహానాడు దిగ్విజయంగా జరగాలి

**- ద్వారకలో టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా పూజలు**



ద్వారక (చైతన్యరథం): ఈ ఏడాది మహానాడు దిగ్విజయంగా జరగాలని కావాలంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ద్వారకలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహానాడు సన్నాహకాల ప్రారంభానికి ముందు ఆయన మంగళ వారం గుజరాత్‌లోని పవిత్ర ద్వారకా నగ రానికి వెళ్లి, శ్రీద్వారకాధీశుని ఆలయంలో విశిష్ట పూజలు చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఆధారంగా రాష్ట్రం అభివృద్ధి, ప్రగతి పథంలో అడుగు లు వేస్తున్న తరుణంలో, ఈ మహానాడు పార్టీ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలవాలని, ఎలాంటిఆటంకాలు రాకుండా విజయవంతంగా జరగాలని ఆయన స్వామివారిని ప్రార్థించారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో అధికారంలోకివచ్చిన తెలుగు దేశం ప్రభుత్వం, 'విజన్ -2047' దిశగా సంకల్పబద్ధంగా ముందుకెళ్తోందిదన్నారు. ముఖ్యంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు విద్యాశాఖ మంత్రి, యువ నాయకుడు నారా లోకేష్ తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్తుతరం కోసం దోహదపడతాయని ఆయన అన్నా రు. ఈ మహానాడు ద్వారా రాష్ట్రానికి మార్గనిర్దేశకంగా నిలిచే కీలక నిర్ణయాలు తీసుకుంటామని, పార్టీని బలోపేతం చేయడమే కాకుండా ప్రజలకు మరింత సేవచేసే లక్ష్యంతో తెలుగుదేశం ముందు కెళ్తుందని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

**ఎంబీబీఎస్ సప్లిమెంటరీ పరీక్షల్లో**

# కాపీయింగ్‌పై సమగ్ర విచారణ

**- డీఎంఈకి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం**

అమరావతి (చైతన్యరథం): విజయవాడ ప్రభుత్వ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సప్లిమెంటరీ పరీక్షల్లో కాపీయింగ్ జరగటంపై వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం, ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి లోతైన విచారణ జరిపి సమగ్రమైన నివేదికను అందజేయాలని డీఎంఈ డాక్టర్ నరసింహంను మంత్రి ఆదేశించారు. ఈ ఘటనకు దారితీసిన వ్యవస్థాగత, వ్యక్తిగత లోపాలపై దృష్టి సారించి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యల్ని తీసుకునే దిశగా నివేదిక ఉండాలని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు.

# మరో ప్రైవేట్ హోమియోపతి కళాశాలకు అనుమతి

- **చిత్తూరు జిల్లాలో ఏర్పాటు**
- **ప్రైవేట్ రంగంలో ఇది ఐదో కళాశాల**

అమరావతి (చైతన్యరథం): ఆయుష్ వైద్య విధానాలను ప్రాచుర్యంలోకి తీసుకొచ్చేందుకు కేంద్రం, ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్‌డీఏ ప్రభుత్వాలు ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో చిత్తూరు జిల్లాకు కొత్త ప్రైవేట్ హోమియోపతి కళాశాల మంజూరయ్యింది. ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు హోమియోపతి కళాశాలలు మాత్రమే ఉన్నాయి. చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం ముత్తిరేవుల గ్రామంలో శ్రీనివాస ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా హోమియోపతి కళాశాల ఏర్పాటుకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. వెంకటేశ్వర హోమియోపతి మెడికల్ కాలేజ్, హాస్పిటల్ పేరుతో కొత్త ప్రైవేట్ కళాశాలలో ప్రతి సంవత్సరం 100 మంది విద్యార్థులను చేర్చుకుంటారు. సొసైటీలో ఇప్పటికే 50 పడకల ఆసుపత్రి ఉంది. అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర సౌకర్యాల లభ్యతను సవివరంగా పరిశీలించిన తర్వాత మంత్రి ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు కలిపి మొత్తం 7 హోమియోపతి కళాశాలలున్నాయి. ఐదున్నరేళ్ల బీహెచ్ ఎంఎస్ కోర్సుల్లో ఏడాదికి 500 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు జాయిన్ అవుతున్నారు. వీటిలో గుడివాడ, రాజమండ్రి, కడపలోని 3 ప్రభుత్వ హోమియోపతి కళాశాలల్లో ఏడాదికి 120 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నారు. గుంతకల్లు, తిరుపతి, తాడేపల్లెగూడెం, విజయనగరంలో ఉన్న నాలుగు ప్రైవేట్ హోమియోపతి మెడికల్ కాలేజీలు యూజీ ప్రోగ్రామ్‌లో ఏడాదికి 400 మంది విద్యార్థులను చేర్చుకుంటున్నాయి. ప్రస్తుతమున్న ప్రతి హోమియోపతి కళాశాలలో రోజూ దాదాపు 250 మంది రోగులు అవుట్ పేషెంట్ (ఓపీ) సేవల్ని, 15 మంది రోగులకు ఇన్ పేషెంట్ సేవల్ని పొందుతున్నారు

# జగన్ ముఠా లూటీ షో.. ఫేక్ షో.. క్రైమ్ షో



**- గురజాల మాల్యాద్రి,**
**ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

13.4.2025న వర్దెల్లి మురళి తిరిగి అబద్ధాల కాలుష్యం వెదజల్లారు. సాక్షిలో రాసిన చాట భారతమంత వ్యాసంలో రోల్డ్ గోల్డ్‌ను గోల్డ్‌గా..గోల్డ్‌ను రోల్డ్ గోల్డ్‌గా నమ్మించే మ్యాజిక్ చేసి ప్రజల వివేకాన్ని చులకన చేశారు.

- **ప్రజల ధన, మాన, ప్రాణాలు, ఆస్తులు లూటీ అయింది ఆయన పాలనలోనే**
- **ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, రేషన్ బియ్యం, ఎర్రచందనం మాఫియాపై రెడ్‌బుక్**
- **శీల హనన ప్రచారాలు హద్దులు మీరింది జగన్ రాజకీయ ప్రవేశంతోనే**
- **22 ఎకరాల్లో బెంగుళూరు యలహంక ప్యాలెస్.. విలువ వేల కోట్లలో**
- **జగన్ పాలనలోనే కోకొల్లలుగా రైతుల ఆత్మహత్యలు జరిగాయి**
- **పదిచ్చి వంద కొట్టేసిన జగన్‌ది మోసకారి సంక్షేమం మాత్రమే**
- **పేదలను స్వంతకాళ్లపై నిలబెట్టిన చంద్రన్నది నిజమైన సంక్షేమం**
- **ప్రజారాజధాని అమరావతి నిర్మాణం ఖర్చు రైతుల భూములతోనే.. ప్రభుత్వ నిధులతో కాదు**
- **175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాల కల్పవల్లి అమరావతి**
- **వేల పరిశ్రమలు మూతబడి నిరుద్యోగం తారాస్థాయికి పెరిగింది జగన్ పాలన లోనే**
- **వర్దెల్లి మురళి అబద్ధాల కుతంత్రం - 18వ ఎపిసోడ్**

### ప్రజల ధన, మాన, ప్రాణాలు, ఆస్తులు లూటీ అయింది జగన్ పాలనలోనే

ధరలు, పన్నులు, విద్యుత్ చార్జీలు, చివరకు చెత్తపన్ను బాదుడు తన ప్రజల ధనాన్ని లూటీ చేశారు– మద్యం ధరలు మూడురెట్లు పెంచి పేదల సంపాదన లక్ష కోట్లు కొల్లగొట్టారు– గంజాయి, డ్రగ్స్, సైకోలు ఆడ బిడ్డల మానాల్ని దోచారు – లాండ్ టైటలింగ్ యాక్ట్ తో లక్షలాది ప్రజల ఆస్తులు లూటీ చేశారు – ప్రశ్నించిన ప్రజల్ని 600మందిని హత్యలు చేశారు – చంద్రబాబు పాలనలో ప్రజల ధన, మాన, ప్రాణాలు, ఆస్తులకు రక్షణ ఏర్పడింది. ప్రజలు స్వేచ్ఛ అనుభవిస్తున్నారు– మాఫియాలు మాత్రమే రెడ్ బుక్ నామజపం చేస్తున్నారు.

### శీల హసన ప్రచారాలు హద్దు మీరింది జగన్ రాజకీయ రంగప్రవేశంతోనే

జగన్ ముఠా లూటీని ప్రశ్నించిన మహిళల శీలహసనాన్ని ఒక ఉద్యమంగా పెంచి పోషించింది జగన్ పాలనలోనే. చివరకు జడ్జీల వక్తిత్వ హననానికి పాల్పడ్డారు. మరీ దారుణంగా సొంత చెల్లి పుట్టుకపై అనుమానాల్ని ప్రచారం చేసి తల్లి శీల హననానికి పాల్పడ్డారు. భువనమ్మ వ్యక్తిత్వాన్ని శాసనసభలో హననం చేస్తుంటే మందలించకుండా ముసిముసి నవ్వులతో వికృతానందం పొందారు. నేడు అందుకు భిన్నంగా ఆడబిడ్డల శీలంపై చేసిన వాఖ్యలు చేసిన వారిని తన..మన తేడా లేకుండా చంద్రన్న ప్రభుత్వం జైళ్లకు పంపింది. విధ్వంసం, లూటీ తప్ప అభివృద్ధి చరిత్ర లేని జగన్ ముఠా ప్రత్యర్థు లను శీల హననంతో హింసించి చంపేదారి ఎంచుకుంది. డాక్టర్ కోడెల శివప్రసాద్, డాక్టర్ సుధాకర్ ప్రాణాలు తీశారు..అలాంటి స్థితి నేడు లేదు.

### బెంగుళూరు యలహంక ప్యాలెస్ 22 ఎకరాల్లో.. విలువ వేల కోట్లలోనే

చంద్రబాబు 5 ఎకరాల్లో ఇంటి నిర్మాణానికి భూమి పూజచేస్తే దానిపై దుష్ప్రచార దాడికి ఒడిగట్టారు. ఇంటర్ నెట్‌లో చూస్తే బెంగుళూరు యలహంక జగన్ ప్యాలెస్ 22 ఎకరాల నుంచి 31 ఎకరాల్లో ఉన్నట్టు వివిధ ఇంగ్లీష్ పత్రికలు రాశాయి. బెంగుళూ రులో భూముల విలువ అమరావతిలో కన్నా ఎన్నో రెట్లు ఎక్కువ. 2004లో జగన్ ఆస్తిని రూ.2 కోట్లు లోపు ఉన్నట్టు ఎన్నికల అఫడవిట్‌లో పేర్కొన్నారు. మరి ఆనాడు వేలకోట్లు విలువైన బెంగుళూరు భూముల్లో ప్యాలెస్‌లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు ఎలా కట్టారు..దోపిడీ డబ్బుతో కాదా? చంద్రబాబు సతీమణి, కోడలు నడుపుతున్న హెరిటేజ్ 35 సంవత్సరాల నుంచి చట్టబద్ధంగా నడుస్తోంది. నందమూరి బాలకృష్ణ కుమార్తె, హెరిటేజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మిణి అమరావతిలో 5 ఎకరాలు కొనుగోలు చేయలేరా? తాను అమ రావతిలో ఇల్లు కట్టుకున్నాను.. చంద్రబాబు గెస్ట్ హౌస్‌లో ఉన్నాడని విమర్శలు చేశారు. ఇల్లు కట్టుకుంటుంటే దుష్ప్రచార దాడి చేస్తున్నారు. జగన్‌కు ఉన్న ఎన్నో ప్యాలెస్‌లపై ప్రజల దృష్టి మళ్లించడానికే నారావారి ఇంటిపై దుష్ప్రచార దాడి చేస్తున్నారు.

### జగన్ పాలనలోనే కోకొల్లలుగా రైతు ఆత్మహత్యలు

2023లో జగన్ పాలనలో 1300 రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 2004 జనవరి నుంచి జూన్ వరకు జగన్ అపద్ధర్మ పాలనలో కూడా 188 రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 2024 జూలై నుంచి గడిచిన 10 నెలల చంద్రన్న పాలనలో రైతుల ఆత్మ హత్యలు 55కు తగ్గాయి. ఈ మెతుకును బట్టి చూస్తే జగన్ పాలనలోనే రైతు దగాకు గురయ్యారు. చంద్రబాబు పాలనలో రైతు స్థితి మెరుగుపడుతుందని స్పష్టమవుతోంది. వైఎస్ పాలనలో కూడా రైతు ఆత్మహత్యలు 14,500 జరిగాయి. రైతు రుణమాఫీని వైఎస్ వ్యతిరేకించారు..జగన్ రద్దు చేశారు.

### పదిచ్చి వంద కొట్టేసిన జగన్‌ది మోసకారి సంక్షేమం

అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో లక్ష కొట్టేశాడు. డ్రైవర్‌కు రూ.10 వేలు ఇచ్చి డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి లక్ష కొట్టేశారు. ఇలా నవరత్నాల్ని నవమోసా లు చేశారు. పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్ళిం చారు. పేదల అసైన్‌మెంట్ భూములు 5 లక్షల ఎకరాలను జగన్ ముఠా కబ్జా చేసింది. పేదలను స్వంతకాళ్లపై నిలబెట్టే చంద్రన్న ప్రవేశపెట్టిన విదేశాల్లో అంబేద్కర్ విదేశీ విద్య ను నీరుగార్చారు. డ్రైవర్లను యజమానులను చేసే ఇన్నోవా కార్ల పథకం రద్దు చేశారు. ఇలా పేదలు స్వంత కాళ్లపై నిలబెట్టే పథకాలను రద్దు చేసి జగన్ పేదలను నిరుపేద లుగా మార్చారు.

### పేదలను స్వంత కాళ్లపై నిలబెట్టిన చంద్రన్నది నిజమైన సంక్షేమం

ఇన్నోవా కారు పథకం ఇచ్చి ఎస్సీ, ఎస్టీ డ్రైవర్లను ఓనర్లుగా చేసి వారిని వారి స్వంత కాళ్లపై నిలబెట్టారు చంద్రన్న. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలకు, విదేశీ అంబేద్కర్ విదేశీవిద్య లాంటి పథకాలకు నిధులి చ్చారు. ఆదరణ పథకం ద్వారా బీసీల వృత్తులను ఆధునీకరించారు. భూమి కొనుగోలు పథకం ప్రవేశపెట్టారు. వ్యాపార, పారిశ్రామిక రాయితీలు ఇచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారి టీలను స్వంత కాళ్లపై నిలబెట్టిన పేదల పెన్నిధి చంద్రన్న. కోటి మంది డ్వాక్రా మహిళ లను చంద్రన్న స్వంత కాళ్లపై నిలబెట్టారు.

### అమరావతి నిర్మాణాల ఖర్చు రైతుల భూములతోనే.. ప్రభుత్వ నిధులతో కాదు

రైతుల మిగులు భూముల విలువ 2 లక్షల కోట్ల పైమాటే. ఇందులో కొంత ప్రజా రాజధాని నిర్మాణాలకు ఖర్చు చేస్తారు. మిగిలిన నిధులు 175 నియోజకవర్గాల అభివృద్ధి కి ఖర్చు చేస్తారు. అమరావతి మరో సైబరాబాద్ లాగా అభివృద్ధి అయి 175 నియోజక వర్గాల యువతకు ఉద్యోగాలు ఉపాధి కల్పిస్తుంది. ఇలాంటి రాజధానిపై జగన్ ముఠా రాజకీయ స్వార్థ ప్రయోజనం కోసం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చ కొట్టేందుకు అబద్ధాలు ప్రచారం చేస్తోంది. బడ్జెట్ రూ.6,500 కోట్ల కేటాయింపు సర్దుబాటు కోసమే ఆ నిధులు తిరిగి ప్రభుత్వానికి జమ చేయబడతాయి.

### పరిశ్రమలు మూతబడింది.. పొరుగు రాష్ట్రాలకు తరలింది జగన్ పాలనలోనే

జగన్ పాలనలో పరిశ్రమలు మూతబడడంతో పాటు మరికొన్ని ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. దీనివల్ల ఏపీలో ఎన్నడూ లేని విధంగా పట్టభద్రుల నిరుద్యోగం 24 శాతానికి పెరిగింది. ఇది దేశంలో మొదటిస్థానం. చంద్రబాబు పది నెలల పాలనలోనే 4 లక్షల ఉద్యోగాలు కల్పించగల రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నా యి. జగన్ తన వైఫల్యాలను కూటమి ప్రభుత్వానికి అంటగట్టి..చెప్పిన అబద్ధమే వంద సార్లు చెబుతున్నాడు. ఈసారి జగన్ మాయమాటలకు ప్రజలు తగు బుద్ధి చెబుతారు.

## అమరావతిలో రెండో విడత భూసేకరణపై..

# ఇంకా నిర్ణయం తీసుకోలేదు

- ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కోసం భూమి అవసరం
- భూ సేకరణ బదులు భూ సమీకరణ మేలని ఎమ్మెల్యేలు, రైతులు అంటున్నారు
- 30 వేల ఎకరాలు సమీకరిస్తే ప్రభుత్వానికి మిగిలేది ఐదువేల ఎకరాలే
- గత ప్రభుత్వ నిర్వాకంతోనే అమరావతి పనులు ఆలస్యం
- మంత్రి నారాయణ స్పష్టీకరణ
- రాజధాని పనుల కోసం అనంతవరం లోని గ్రావెల్ కొండలను పరిశీలించిన మంత్రి



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిలో మరోసారి భూసమీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ తెలిపారు. ఐదువేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మించేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించారని, దానికోసం భూమి అవసరం ఉందన్నారు. అయితే భూ సేకరణ ద్వారా భూములు తీసుకుంటే రైతులు నష్టపోతారనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకువచ్చినట్లు మంత్రి చెప్పారు. రాజధానిలోని అనంతవరంలో గ్రావెల్ క్వారీలను మంత్రి నారాయణ మంగళవారం పరిశీలించారు. ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు, విజయవాడను కలిపి త్వరలో మెగాసిటీ ఏర్పాటుచేయాలనే ఆలోచనతో సీఎం ఉన్నారని మంత్రి తెలిపారు. అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. భూ సేకరణ ద్వారా భూములు తీసుకుంటే కేవలం రిజిస్ట్రేషన్ ధరలో రెండున్నర రెట్లు మాత్రమే ఎక్కువ వస్తుందని, అలా కాకుండా భూ సమీకరణ ద్వారా తీసుకుంటే రైతులకు ప్రయోజనం ఉంటుందన్నారు. రైతులు కూడా భూ సమీకరణను కోరుకుంటున్నారని తెలిపారు. భూ సమీకరణ ద్వారా ఎయిర్‌పోర్ట్ కోసం ముప్పై వేల ఎకరాలు సమీకరించాల్సి ఉంటుందన్నారు. వీటిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వగా మిగిలిన భూముల్లో రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌలిక వసతుల కోసం మరికొన్ని వేల ఎకరాలు అవసరం ఉంటుందన్నారు.

ఇవన్నీ పోగా ఇంకా ఐదువేల ఎకరాలు మాత్రమే మిగులుతుందన్నారు. అందుకే భూ సమీకరణ ద్వారా ఎక్కువ భూమి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ విషయంలో భూసమీకరణ లేదా భూసేకరణ అనే విషయమై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలే దని స్పష్టం చేసారు. అమరావతి నిర్మాణం కోసం 2015లో కేవలం 58 రోజుల్లోనే రైతులు స్వచ్ఛందం గా 34 వేల ఎకరాల భూమిని భ సమీకరణ ద్వారా ఇచ్చారనే విషయాన్ని మంత్రి గుర్తు చేసారు.

### గత ప్రభుత్వ నిర్ణయంతోనే అమరావతి నిర్మాణ పనులు ఆలస్యం

గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు. పనులు మధ్యలో నిలిపివేసిన నాటి ప్రభుత్వం...అప్పటి టెండర్లను కూడా రద్దు చేయకపోవడంతో న్యాయ సమస్యలు రాకుండా వాటినన్నింటిని పరిష్కరించాల్సి వచ్చిందన్నారు. దీనికోసం 8 నెలల సమయం పట్టిందన్నారు. ప్రస్తుతం రాజధానిలో పనులు ప్రారంభమయినట్లు మంత్రి తెలిపారు. మొత్తం 68 పనులకు సంబంధించి రూ.42,360 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయ్యాయి. ఈ పనులన్నీ ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. నిర్మాణానికి సంబంధించి అవసరమైన గ్రావెల్ కోసం గనుల శాఖ 851 ఎకరాలు సీఆర్డీయేకు కేటాయించింది. గతంలో అనంతవరం కొండను సీఆర్డీయేకు కేటాయించారని, అయితే గత ప్రభుత్వంలో 8 మీటర్ల లోతు వరకూ తవ్వేశారని అన్నారు. డ్రోన్ సర్వే ద్వారా ఎంత లోతు వరకూ తవ్వారనే దానిపై స్పష్టత తీసుకుంటామన్నారు. ఇక్కడ ఖాళీగా ఉన్న భూమిని కూడా ఏదొక అవసరానికి ఉపయోగించాలని చూస్తున్నామన్నారు...

### మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి

రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయన్నారు. ఒక నిర్దిష్ట కాలపరిమితితో పనులు పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. ఏడాదిలో అధికారుల నివాస భవనాలు పూర్తి చేస్తామన్నారు. ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు, రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ భవనాలు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

### ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మే 8న విశాఖలో తలసేమియా రన్

అమరావతి(చైతన్యరథం): తలసేమియాపై అవగాహన కల్పించేందు కు మే 8న విశాఖపట్నం ఆర్‌కే బీచ్ నుంచి తలసేమియా రన్ నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ మెమో రియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. తలసేమియా రోగులకు భరోసా కల్పించేందుకు, వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈకార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు చెప్పారు.మే 8న సాయంత్రం 6గంటలకు ప్రారంభ మయ్యే కార్యక్రమంలో 10కే,5కే,3కే రన్ కేటగిరీ ల్లో పాల్గొనే డబ్లూ.డబ్ల్యూ.డబ్ల్యూ.తలసేమియారన్.కామ్‌లో పేరు నమోదు చేసుకో వాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### 16వ ఆర్థికసంఘం ఛైర్మన్‌కు పయ్యావుల స్వాగతం

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో మూడు రోజుల పర్యటనకు వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌చైర్మన్ అరవింద్ పనగరియా, సభ్యులకు మంగళవారం రాత్రి గన్నవరం ఎయిర్పోర్ట్‌లో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఘనంగా స్వాగతం పలికారు. గన్నవరం ఎయిర్పోర్ట్ నుంచి ఆర్థిక 16 ఆర్థిక సంఘం చైర్మన్, సభ్యులు విజయవాడలోని నోవాటెల్ హోటల్‌కు చేరుకున్నారు



# ఏపీ ప్రాన్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఏర్పాటు

- రొయ్యల వినియోగం పెంపునకు అవగాహన
- ఆక్వా అభివృద్ధి కమిటీ ప్రతిపాదనలు




పెనమలూరు(చైతన్యరథం): కృష్ణాజిల్లా పెనమ లూరులోని మత్స్యకార కమిషనర్ కార్యాలయంలో మంగళవారం జాతీయ రొయ్యల సమన్వయ కమిటీ ఏర్పాటుకు సంబంధించి అవకాశాలు, లాజిస్టిక్స్, పద్ధతులు, ఫ్లో చార్ట్ తదితర అంశాలపై చర్చించడా నికి ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. హైదరా బాద్ ఎన్ఈసీసీ(నెక్) ఉపాధ్యక్షుడు సురేష్‌రాయుడు చిట్టూరి, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ) చైర్మన్ మంతెన రామరాజు, బీఎంఆర్ ఇండస్ట్రీస్ నుంచి బీద మస్తాన్‌రావు, కో- వైస్ చైర్మన్, రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి, ఇతర ఉన్నత స్థాయి ప్రముఖులు, ఆక్వా పరిశ్రమ వాటాదారులు, ఆక్వా రైతులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జాతీయ రొయ్యల సమన్వయ కమిటీ ఏర్పాటుకు అందరితో చర్చించారు. జాతీయ అనే పదాన్ని తీసివేసి ఆంధ్రప్రదేశ్ అనే పదంతో కూర్పు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రాన్ ప్రొడ్యూసర్స్ కంపెనీ (ఏపీపీపీసీ)గా పేరును ప్రతిపాదించారు. ఎన్‌పీసీసీ బదులుగా ఏపీపీపీసీ (ఆంధ్రప్రదేశ్ రొయ్యల సమ న్వయ కమిటీ)ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఇది మరింత ఆచరణీయ మైనదిగా, సులభమైనదిగా ఆకాంక్షించారు. ఏపీపీపీసీ ఏర్పాటు చేయుటకు విధి విధానాలపై సుదీ ర్ఘంగా చర్చించి సూచనలు తీసుకున్నారు. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎఫ్‌పీ వో) తరహాలో ఏపీ ప్రాన్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఏర్పాటు చేసేలా, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకునేందుకు సాధ్యాసాధ్యాలపై చర్చిం చారు. ప్రముఖ సినిమా నటులు ప్రముఖ సెలబ్రిటీ లతో రొయ్యల వినియోగాన్ని పెంచుటకు, గుడ్డు తరు వాత రొయ్యల్లో అత్యంత ప్రోటీన్, ఇతర పోషక విలువలు ఉన్నాయని, క్షేత్రస్థాయిలో చికెన్ అమ్మే షాపుల ద్వారా ప్రాథమికంగా 100, 250, 500 గ్రాముల ప్యాకెట్స్ రూపంలో రొయ్యల ను వండుటకు, తినుటకు వీలుగా ప్యాక్ చేసి అమ్మేలా నిర్ణయించారు. ఆక్వా కల్చర్ రైతుల పంట అవసరా లు, ఆక్వా ఎగుమతులు, దేశీయ వినియోగం, ఆక్వా రొయ్యల కౌంట్ వారీగా ధరల స్థిరత్వం, పంట స్థిరత్వం,ఇన్‌పుట్ ఖర్చు నియంత్రణ, తక్కువ ధరలో ఉత్పత్తి చేసేందుకు ఉన్న పద్ధతులపై చర్చిం చారు. ఏపీ ప్రాన్ ప్రొడ్యూసర్స్ కంపెనీ (ఏపీపీపీసీ)ని ఏర్పాటు చేయడం ద్వారా దేశీయ తలసరి రొయ్యల వినియో గాన్ని పెంచవచ్చునని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో, దేశంలోని అన్ని ఇతర రాష్ట్రాలలో ఆక్వా ఉత్పత్తుల జాతీయ స్థాయి మార్కెటింగ్ వ్యూహాలను మెరుగుపరిచేందుకు అనుస రించాల్సిన విధానాలను చర్చించారు. ఈ జాతీయ రొయ్యల సమన్వయ కమిటీని అభివృ ద్ధి చేయడానికి అన్ని చర్యలు తీసుకునేలా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. రాష్ట్రస్థాయిలో క్లస్టం, డివిజనల్, జోన్ల వారీగా ఏపీపీపీసీని ఏర్పాటు చేయడానికి, అంత ర్ రాష్ట్రీయ ఎగుమతులు పెంచుటకు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎగుమతిదారుల అసోసియేషన్ వారు గత వారంరోజుల నుంచి వాయిదా వేస్తూ వచ్చిన తరువాత మంగళవారం వివరణాత్మక చర్చల తర్వాత ఈ కింది విధంగా రొయ్యల ధరలు కౌంట్ వారీగా ప్రకటించారు. కౌంట్ 100 ధర రూ.230, కౌంట్ 90 ధర రూ.240, కౌంట్ 80 ధర రూ. 260, కౌంట్ 70 ధర రూ.280, కౌంట్ 60 ధర రూ.305, కౌంట్ 50 ధర రూ.325, కౌంట్ 45 ధర రూ.403గా నిర్ణయించారు. ఈ ధరలు 10 రోజుల వరకు అందుబాటులో ఉంచేందుకు అంగీకారం తెలిపారు. ఈ నెల 25న మరలా ధరలను సవరణ చేసేందుకు నలు గురు ఆక్వా ఫార్మర్స్, నలుగురు ఎగుమతిదారులు, అధికార ప్రతినిధులతో ధరల స్థిరీకరణ కమిటీని ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు.

# బీసీ సంక్షేమానికి దండిగా నిధులు

**పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి - బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

అమరావతి (చైతన్యరథం): వెనుకబడిన తరగతుల అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని, గతంలో ఎన్నడూ లేనంతగా బీసీల సంక్షేమానికి నిధులు కేటాయించారని బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎన్నికల్లో బీసీలకిచ్చిన ప్రతి హామీని నెం వేరుస్తున్నామని, ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అర్హు లకు సంక్షేమ పథకాలు అందేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బీసీ కులాలకు చెందిన వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతో మంత్రి సవిత మంగళవారం సమావేశమయ్యారు. బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల మేలుకు సీఎం చంద్రబా బు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బీసీ కులాల అభ్యున్నతికి నిధులు కేటాయిస్తూ వస్తున్నారని వివరించారు. 2024-25 బడ్జెట్లో ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీసీలకు రూ.39,007 కోట్లు, 2025-26 బడ్జెట్‌లో బీసీలకు రూ.48 వేల కోట్లు కేటాయించారన్నారు. ఒకవైపు సంక్షేమానికి పెద్దపీట



వేస్తూనే మరో వైపు అభివృద్ధి పనులను పెద్దఎత్తున చేపట్టారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్ర మాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయా కార్పొరేషన్ల చైర్మన్లకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత మీదేనని స్పష్టం చేశారు. చేనేతలకు అందజేసే పథకాలపైనా నేతన్నలకు వివరించాలని సూచించారు. బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తున్నామ న్నారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం మేర సీట్లు కేటాయింపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు చెప్పారు. నామినేటెడ్, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసు కొచ్చా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన స్థాయిలో సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. మరికొన్ని సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో కార్పొరేషన్లు కేవలం ప్రకట నలకు, వైసీపీ నాయకులకు రాజకీయ ఉపాధి కల్పనకే పరిమితమయ్యాయన్నారు. సీఎం చంద్రబాబు రాకతో బీసీ కార్పొరేషన్లకు పూర్వవైభవం వచ్చిందని వెల్లడించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నందం అబద్ధయ్య, వీరంకి వెంకట గురుమూర్తి, డూండి రాకేశ్, పి.విజయకుమార్, సదాశివం, ఆర్.కె.నాయుడు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

**- పూర్తి ప్రతిపాదనలతో ముందుకు రండి**
**- అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం**
**- రోడ్లు భవనాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని రోడ్లు భవనా లు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. నేడు రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకంజ వేసిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు సైతం పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌కు తరలివస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అందులో భాగంగా సచివాలయంలో బుధవారం తన కార్యాలయంలో పలువురు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు మంత్రిని కలిసి రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహకారం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఆసక్తి ఉన్న ఔత్సాహిక పెట్టుబడుదారులు, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పూర్తిస్థాయి ప్రతిపాదనలతో ముందుకురావాలని కోరారు.





**పెట్టుబడులకు ముందుకొచ్చిన పెట్టుబడుదారులు**

మాగ్నం వింగ్స్ సీఈవో అభిరామ్ చావా ఈవిటోల్స్, డ్రోన్స్ మానుఫ్యాక్చరింగ్ యూనిట్ రంగంలో మొత్తంగా రూ.1500 కోట్ల పెట్టుబడుల్లో తొలి దశలో రూ.350 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. అరిస్టాటిల్ ఏవియేషన్ అకాడమీ డైరెక్టర్ కెప్టెన్ శిరీష్ ఎయిర్ క్రాఫ్ట్ సిమ్యులేటింగ్ ట్రైనింగ్ యూనిట్ రంగంలో రూ. 600 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచారు. అలానే ఈ ప్లెయిన్ కంపెనీ డైరెక్టర్ కెప్టెన్ దివ్య ఈవిటోల్స్, ఎయిర్ టాక్సీ మానుఫ్యాక్చరింగ్ యూనిట్ రంగంలో మొత్తంగా రూ.1200 కోట్ల పెట్టుబడుల్లో తొలి దశలో రూ.270 కోట్ల మేర పెట్టు బడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. భారత్ ఏవియేషన్ డైరెక్టర్ జోసఫ్ పొన్ను స్వామి దాస్ ఏవియేషన్ సెక్టార్‌లో మెయింటెనెన్స్ - రిపేర్స్, ఓవర్ హాల్స్ (ఎమ్మార్వో) సెంటర్ స్థాపనకు ముందుకు వచ్చారు.

# మైనార్టీల ద్రోహి జగన్‌రెడ్డి



- **మళ్లీ మభ్యపెట్టాలనుకోవడం జరగని పని**
- **వక్ఫ్ సవరణపై వైసీపీ ఎంపీల ద్వంద వైఖరి**
- **ఇప్పుడు సిగ్గు లేకుండా సుప్రీంకోర్టుకు వెళ్లారు**
- **మైనార్టీలకు చేసిన ఒక్క మంచి పని లేదు**
- **చంద్రబాబు వారి కోసం అండగా ఉన్నారు**
- **వక్ఫ్ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టారు**
- **మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అహ్మద్**

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్‌రెడ్డి చేస్తున్న డ్రామాలు, నాటకాలు రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారని.. ప్రజలను మభ్య పెట్టి మోసం చేయాలంటే కుదరదని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ వ్యాఖ్యానించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని జగన్‌రెడ్డి, వైసీపీ ఎంపీలు లోక్‌సభలో వ్యతిరేకించి రాజ్యసభలో బిల్లుకు అనుకూలంగా ఓటు డ్రామాలు ఆడారు. వైసీపీ ఎంపీలు రాజ్యసభలో ఓటు వేసి న తర్వాత విప్ జారీ చేయడం మైనార్టీలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. గతంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు అవసరం లేకున్నా సీఏఏ, ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 వంటి మైనార్టీ వ్యతిరేక బిల్లులకు వైసీపీ సంపూర్ణ మద్దతు ఇచ్చింది. ఈరోజు లోక్ సభలో ఒక డ్రామా, రాజ్యసభలో మరో డ్రామా ఆడారు. ఈ రోజు సిగ్గులేకుండా మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్లి పిటిషన్ వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం సమాజంపై జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు. వైసీపీ ఐదేళ్లలో మైనార్టీలను అనేక మందిని హత్య చేశారు..దాడులకు తెగబడ్డారు. ఒక్కరోజు కూడా బయటకు వచ్చి విచారం వ్యక్తం చేయలేదు. దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయలేదు. ఈ రోజు 11 సీట్లు ఇచ్చి ఇంట్లో కూర్చోబెడితే మైనార్టీలపై ప్రేమ నటిస్తూ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. హైద రాబాద్‌లోని సాక్షి ఆఫీస్, జగన్ మామ రవీంద్రనాథ్‌రెడ్డి థియేటర్ వక్ఫ్ భూముల్లో ఉన్నాయి..మీ తండ్రి ల్యాంకో హిల్స్‌ను ఎందుకు అమ్మేశారు. మైనార్టీలను మభ్యపెట్టాల ని చూస్తే నమ్మే పరిస్థితిలో లేరని హితవుపలికారు. నేడు సీఎం చంద్రబాబు మైనార్టీలకు అండగా అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో వక్ఫ్ భూములను కాపాడే బాధ్యత తీసుకున్నారు. జగన్‌రెడ్డిని ప్రజలు చీకొట్టారు..మళ్లీ ఇప్పుడు డ్రామాలు ఆడి అధికారంలోకి రావాలని చూస్తే జరగని పని అని హితవుపలికారు.

# భూమనపై కేసు నమోదు చేయండి

**- ఎస్పీకి టీటీడీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ఫిర్యాదు**

తిరుమల: గోవుల మృతిపై అసత్య ప్రచారం చేసిన వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డిపై చర్యలకు టీటీడీ సిద్ధమైంది. ఎస్వీ గోశాలలో గోవుల మృతిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయనపై టీటీడీ ధర్మకర్తల మండలి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఎస్వీ గోశాలలో 100 గోవులు మరణించాయని.. పవిత్రమైన గోశాలను గోవధ శాలగా మార్చారంటూ కరుణాకర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని భానుప్రకాష్ రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలు చేసిన ఆయనపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా భానుప్రకాశ్ మీడియాతో మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బతినేలా భూమన కరుణాకర్ రెడ్డి వ్యవహరించారన్నారు. ఎస్వీ గోశాలపై అసత్య ప్రచారం చేశారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలను ఆధారాలతో సహా బయట పెట్టాం. కరుణాకర్ రెడ్డి మాత్రం నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన టీటీడీ చైర్మన్ గా ఉన్నప్పుడు పెద్ద సంఖ్యలో గోవులు చనిపోయాయి. వైసీపీ హయాంలో పురుగులు పట్టిన ఆహారాన్ని గోవులకు పెట్టారు. గోవిందుడు, గోవులతో ఆటలు వద్దని వైసీపీ నేతలను హెచ్చరిస్తున్నాం. టీటీడీలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని భానుప్రకాష్ రెడ్డి తెలిపారు.

కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే క్రమంలో భూమన.. టీటీడీ బోర్డుపై నిప్పులు చెరిగారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో ఈ ఏడాది తొలి మూడు మాసాల్లోనే 100 కుపైగా గోవులు, లేగ దూడలు మృతి చెందాయని.. దీనికి టీటీడీ బోర్డు నిర్లక్ష్యమే కారణమని ఆయన ఆరోపించారు. అంతేకాదు.. హిందూ మనోభావాలను కూడా దెబ్బతీస్తున్నారంటూ.. కొన్ని ఫొటోలతో పాటు ఆయన వరుసగా మీడియా సమావేశాలు పెట్టి మరీ ఆరోపించారు. దీనిపై ప్రస్తుత టీటీడీ చైర్మన్, ఈవోలు వివరణ ఇచ్చారు.

# ప్రతిష్టాత్మకంగా బీచ్ ఫెస్టివల్ క్రీడలు

- మంగినపూడిలో మే 15 నుంచి 18 వరకు పోటీలు
- జాతీయస్థాయిలో కబడ్డీ, జల క్రీడలు నిర్వహించాలి
- అంతర్జాతీయస్థాయి క్రీడలను తలపించేలా ఉండాలి
- క్రీడాకారులకు అన్ని వసతుల కల్పనకు ఏర్పాట్లు
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆదేశం
- డీఎస్‌డీవోలు, అసోసియేషన్లతో సమావేశం




విజయవాడ (చైతన్యరథం): మంగినపూడిలో మే 15 నుంచి 18 వరకు మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక పర్యవేక్షణలో జరిగే బీచ్ ఫెస్టివల్‌లో క్రీడా స్ఫూర్తి ప్రతిబింబిం చేలా జాతీయస్థాయి కబడ్డీ, జల క్రీడలు నిర్వహించాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు సూచించారు. విజయవాడ శాప్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ జిల్లాల డీఎస్‌డీవోలు, కబడ్డీ, కెనాయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ల నిర్వాహకులతో క్రీడల నిర్వహణపై మంగళవారం ఆయన సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బీచ్ ఫెస్టివల్‌లో స్పోర్ట్స్ అథారిటీకి సూచిం చిన క్రీడలను సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. శాప్ గౌరవాన్ని మరింత పెంచేలా క్రీడా అసోసియేషన్లు, డీఎస్‌డీవోలు సమష్టి కృషితో పనిచేయాలన్నారు. క్రీడలు నిర్వహించే అసోసియేషన్లకు శాప్ నుంచి కల్పించాల్సిన వసతులు, సౌకర్యాల ఏర్పాట్లను త్వరితగతిన తెలియజేయాలన్నారు. క్రీడల నిర్వహణ తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులకు అనుగుణంగా మెరుగైన క్రీడా వసతులు ఏర్పాటు చేయాలని వివరించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అసోసియేషన్ల నిర్వాహకులు మాట్లాడుతూ కబడ్డీకి సంబంధించి 29 పురుషుల జట్లు, 29 మహిళా జట్లు పాల్గొంటున్నాయన్నారు. అలాగే బోట్ రేసింగ్, ట్రెడిషనల్ బోట్, సీ కాయిటింగ్ పోటీలకు వివిధ రాష్ట్రాలకు చెందిన జాతీయ క్రీడాకారులు హాజరవుతారని వెల్లడించా రు. దీనిపై శాప్‌చైర్మన్ బదులిస్తూ క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో వసతులు కల్పించే బాధ్యత స్పోర్ట్స్ అథారిటీ తీసుకుం టుందన్నారు. బీచ్‌లో క్రీడా కోర్టులకు అనుగుణంగా ఉండే ప్రాంతాలను తక్షణమే గుర్తించాలని సూచించారు. అలాగే స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్, టెక్నికల్ టీమ్, కోచ్‌లు,రిఫరీలు, వలంటీర్లను సన్నద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా క్రీడాకారుల ప్రయోజనార్థం ట్రాన్స్ పోర్ట్, పోలీసింగ్, ఫైర్, మెడికల్ క్యాంపులు, ప్రత్యేక కమిటీల పర్యవేక్షణపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడా కోర్టులు, వేదికలు, గ్యాలరీల ఏర్పాట్లలో ప్రత్యే క పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

**అంతర్జాతీయ క్రీడాపోటీలను తలపించాలి**

బీచ్ ఫెస్టివల్‌లో క్రీడలు ఒక భాగంగా కాకుండా అంతర్జాతీయ క్రీడాపోటీలను తలపించేలా సమర్థవంతంగా నిర్వహించాలని రవినాయుడు ఆదేశించారు. సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్దఎత్తున హాజరయ్యేలా క్రీడా స్ఫూ ర్తిని రగిలించేలా శాప్ కృషి చేయాలని సూచించారు. అసోసియేషన్ల నిర్వాహకులు, డీఎస్‌డీవోలు, కోచ్‌లు అందుబాటులో ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవ డం తో పాటు అవసరమైన వసతులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ క్రీడలు మరింత మందిలో ఆసక్తిని పెంపొందించేలా చూడాలని సూచించారు. ముఖ్యంగా ఈ బీచ్ ఫెస్టివల్‌లో క్రీడల విజయవంతానికి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ముందు గానే రోజుకొక కార్యక్రమాన్ని చేపట్టి పెద్దఎత్తున ప్రచారం చేయాలన్నారు. దానికి సంబంధించి డిజిటల్, సోషల్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలను వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఈడీ సాయిబాబా, శాప్ ఏవో ఆర్.వెంకటరమణ నాయక్, పలువురు డీఎస్‌డీవోలు, కోచ్‌లు పాల్గొన్నారు.

**కోకో క్రీడాకారులకు అభినందన**

న్యూఢిల్లీ వేదికగా మార్చి 21 నుంచి 24 వరకు జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ కోకో టోర్నమెంటులో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించిన క్రీడా కారులు శాప్ చైర్మన్ రవినాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ కల్చరల్ స్పోర్ట్స్ బోర్డు నిర్వహించిన కోకో టోర్నమెంటులో బ్రాంజ్ మెడల్ సాధించిన వారిని ప్రత్యేకంగా అభినందించారు.

**షూటింగ్ బాల్ విజేతకు అభినందన**

ఇటీవల నేపాల్‌లో జరిగిన సెకండ్ ఏషియన్ షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన తెనాలికి చెందిన పి.అనురాధరెడ్డిని మంగళవారం శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడు అభినందించారు.

# నాటక రంగంలో కందుకూరి పురస్కారాలు

- కళాకారుల అత్యుత్తమ సేవలకు గుర్తింపు
- రాష్ట్ర, జిల్లా స్థాయిలో 110 మంది ఎంపిక
- నేడు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రదానం
- పర్యాటక, సాంస్కృతిక మంత్రి కందుల దుర్గేష్



అమరావతి (చైతన్యరథం): ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞా శాలి కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతి సందర్భంగా బుధవారం నిర్వహించే తెలుగు నాటక రంగ దినోత్సవంలో రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం, 26 జిల్లాలకు జిల్లా స్థాయిలో 107 మంది నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులకు కందుకూరి విశిష్ట పురస్కారాలు అందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ నాటక, సినీ రచయిత బుర్రా సాయిమాధవ్ చైర్మన్‌గా 11 మంది నాటక రంగ ప్రముఖులతో నియమించిన ఎంపిక కమిటీ ఈ మేరకు పురస్కార గ్రహీతలను పారదర్శకంగా ఎంపిక చేసిందన్నారు. నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్ఠాత్మక రంగస్థల పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు, జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి కందుకూరి విశిష్ట పురస్కారంతో పాటు రూ.10 వేల నగదును బుధవారం సాయంత్రం 6 గంటలకు విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అందించనున్నట్లు చెప్పారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర చలనచిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణ యించామని తెలిపారు. కళాకారులు, నాటకరంగ ప్రముఖులు, సాంకేతిక నిపుణులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రస్థాయి కందుకూరి పురస్కారాలకు ముగ్గురిని.. ఆరాధ్యుల వెంకటేశ్వరరావు (తెనాలి), డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు (చిలకలూరిపేట), డాక్టర్ గుర్రాల రవికృష్ణ (నంద్యాల)ను ఎంపిక చేశారు. వీరికి రూ.లక్ష నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేస్తారు.

వీరు కాకుండా జిల్లా స్థాయిల్లో మరో 107 మందిని కందుకూరి పురస్కారాలకు ఎంపిక చేశారు. వీరికి రూ.10 వేల రూపాయల నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేస్తారు.

# పోలీసులు తప్పుడు కేసులు పెట్టారు

**ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు - వినతులు స్వీకరించిన నాయకులు**





మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా విన తుల స్వీకరణ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి, గవర కార్పొరేషన్ చైర్మన్ మాల సురేంద్ర అర్జీలు స్వీకరించారు. భూకబ్జాలపై ఎక్కువగా ఫిర్యాదు వచ్చాయి. తప్పుడు కేసులు, పోలీ సుల వైఖరిపై చర్యలు తీసుకోవాలని పలువురు అర్జీలు ఇచ్చారు.

తనపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించారని, తనపై పెట్టిన తప్పుడు కేసులు తొలగించేలా చూడాలని అనంతపురం జిల్లా ఇమాంపురం గ్రామానికి చెందిన కె.కృష్ణయ్య విజ్ఞప్తిచేశారు. టీడీపీ సానుభూతిపరుడిననే కారణంతో ఈ చర్యకు పాల్పడ్డారని వివరించారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

తన కుమారుడి కారును మరో వ్యక్తి వెనుక నుంచి గుద్దగా ఆ ప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకుండా తిరిగి తన కొడుకునే వేధిస్తున్నా రని హైకోర్టు అడ్వకేట్ జి.మాధవరాజు ఫిర్యాదు చేశారు. తన కొడుకును వేధిస్తున్న తాడేపల్లి పోలీసులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు.

కర్నూలు జిల్లా ఆస్పరి మండలం కైరుప్పల గ్రామానికి చెందిన యాంపల్లి ఈశ్వర య్యస్వామి సమస్యను వివరిస్తూ తమ భూమిని ఆక్రమించారని..కబ్జాదారుల నుంచి విడిపించాలని వేడుకున్నాడు.

తాము పంట నూర్పిడికి పట్టలు అద్దెకు ఇవ్వగా కృష్ణా జిల్లా కోడూరు మండలం విశ్వనాథపురంలో కొంతమంది రైతులు తిరిగి ఇవ్వకుండా పట్టలు చినిగిపోయేలా చేశా రని పల్నాడు జిల్లా క్రోసూరుకు చెందిన మల్లెల నాగేశ్వరరావు తెలిపారు. వారిపై పోలీ సులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా పట్టించుకోవడం లేదని..న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

గత టీడీపీ ప్రభుత్వంలో తమ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎస్‌డీఎఫ్ నిధుల కింద సిమెంట్ రోడ్డు పనులు చేయగా..వాటి బిల్లు రూ.3 లక్షలకు పైగా ఇంకా రాలేద ని గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం ఎలవర్తిపాడు గ్రామానికి చెందిన షేక్ జాని బేగం తెలిపారు. బిల్లు ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రిజిస్ట్రేషన్ అయిన తమ భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించి పాస్ పుస్తకాలు ఇవ్వాలని అర్జీలు పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన వెల గా జ్యోతి ఫిర్యాదు చేశారు. తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

స్కూల్ జోన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణం ఆపాలని కోర్ట్ ఆర్డర్ ఉన్నా స్థానిక అధికారుల అండతో అక్రమ నిర్మాణం సాఫీగా జరుగు తుందని అనకాపల్లి జిల్లా పరవాడ మండలం దేశిపాత్రునిపాలెంకు చెందిన కె.రమాదేవి ఫిర్యాదు చేశారు.దయచేసి నిర్మాణాన్ని ఆపాలని విజ్ఞప్తి చేశారు.

తన భూమిని మరో వ్యక్తి అక్రమ రిజిస్ట్రర్ చేయించుకున్నాడని పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం ఏనుగువానిలంక గ్రామానికి చెందిన వంజమూరి నాగ మణి ఫిర్యాదు చేశారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తన గురువు సర్వేశ్వరానంద స్వాముల వారి నుంచి వీలునామా ద్వారా తనకు సంక్రమించిన భూమిని స్వామి వారి బంధువులమని చెప్పుకొంటూ కొంతమంది వచ్చి తమపై దౌర్జన్యం చేస్తున్నారని అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం బొమ్మక్కపల్లి గ్రామానికి చెందిన రాజరాజేశ్వరి దేవస్థానం పిఠాధిపతి పరావిద్యానందగిరి ఫిర్యాదు చేశారు. దేవాలయం తెరవనివ్వకుండా..పొలంలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్నార ని..వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

తాము మోచర్ల గ్రామంలో పొలం కొనుగోలు చేసి వెంచర్ వేసేందుకు యత్నించగా మద్దసాని శ్రీనివాసులు అనే వ్యక్తి తమ పొలం పక్కన 0.30 సెంట్లు కూడా వెంచర్ తో కలిపి అమ్మాలని కోరాడని..దానికి అంగీకరించకపోవడంతో తమ పొలానికి తప్పు డు పత్రాలు సృష్టించి పోలీసులతో బెదిరిస్తున్నాడని నెల్లూరు జిల్లా కావలికి చెందిన ఎన్.మల్లికార్జునరావు తెలిపారు. అతనిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశాడు.

# కూటమి ప్రభుత్వంతో విద్యాభివృద్ధి : ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం మండలం, పెదగొత్తిలి పంచాయితీ కేంద్రం పరిధిలోని కోలిసగూడ, ఆరికకొరిడి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన స్కూలు కాంపౌండ్ వాల్స్‌ను మంగళవారం ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో విద్యా వ్యవస్థకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అనంతరం పెదగొత్తిలి పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ తాడంగి లోకనాథం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. అంతకుముందు పెదగొత్తిలి గ్రామంలో ఎమ్మెల్యేకి మహిళలు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. సమావేశం అనంతరం ప్రజల నుండి వినతులను స్వీకరించడం జరిగింది. వినతులు పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామ మహిళా మండలి సభ్యులు ఎమ్మెల్యేకి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కలిసేటి కొండయ్య, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, స్థానిక సర్పంచ్ తాడంగి లోకనాథం, మాజీ ఎంపీపీ రమణమూర్తి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు రంజిత్ కుమార్ నాయకో, మాజీ సర్పంచ్ బి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి చేపల వేట బంద్... జూన్ 14వ వరకు విరామం



విశాఖపట్నం (చైతన్యరథం): సముద్రంలో చేపల వేట సోమవారం అర్ధరాత్రితో నిలిచిపోయింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తూర్పు తీరంలో ఏప్రిల్ 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వేటకు విరామం ప్రకటించారు. మత్స్య సంపద పరిరక్షణ, పునరుత్పత్తి, నిర్వహణ కోసం ఈ నిషేధం అమలు చేస్తున్నట్టు విశాఖ జిల్లా మత్స్యశాఖ అధికారులు తెలిపారు. మోటారు బోట్లు, ఇంజిన్ బోట్లు ఏవీ వేటకు వెళ్లకూడదని స్పష్టంచేశారు. నిషేధం నేపథ్యంలో వేటకు వెళ్లిన బోట్లల్లో దాదాపు 70 శాతం ఫిషింగ్ హార్బర్‌కు చేరుకున్నాయి. మిగిలినవి కూడా తిరుగు ప్రయాణంలో ఉన్నాయని, 24 గంటల్లో వచ్చేస్తాయని మత్స్యకార నాయకులు తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ఆస్తి పన్ను బకాయిలను ఒకేసారి చెల్లించే వారికి వడ్డీలో 50 శాతం రాయితీ ఇవ్వడానికి నిర్దేశించిన గడువును రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. గత నెల 31తో గడువు ముగిసినప్పటికీ బకాయిదారుల నుంచి స్పందన పెరుగుతుందనే భావనతో ఈనెల 30 వరకూ అవకాశం ఇచ్చింది. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను ఒకేసారి చెల్లించిన వారికి ఐదు శాతం రిబేటు ప్రకటించింది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) ఎస్.శ్రీనివాసరావు కోరారు.

# మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఆర్థిక భరోసా



అమరావతి (చైతన్యరథం): మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ఈ నెల 26వ తేదిన సీఎం చేతుల మీదుగా లబ్ది దారులకు వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు భరోసా సాయం రూ.20వేలు అందించేందుకు సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపడం జరిగిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ... ఈ నెల 26న వారికి రూ.20 వేల సాయం.. అందించనున్నారు. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి, ఈ నెల 26న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించనున్నారు. ఈ ప్రకటన నేపథ్యంలో ఆనందోత్సవాల్లో మత్స్యకార కుటుంబాలు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# అభివృద్ధికి నిరంతరం కృషి : కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా తనను నేరుగా కలవొచ్చునని తెలిపారు. గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించామని రాబోయే రోజుల్లో అన్ని గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం లావేరు మండలం, కలిశెట్టిగూడెం గ్రామంలో కలిశెట్టి వారి ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొని పూజ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న అనంతరం వనజీవి పద్మశ్రీ రామయ్య స్ఫూర్తితో, మూడవ రోజు మొక్కను నాటే కార్యక్రమంలో భాగంగా శ్రీపైడితల్లి అమ్మవారు ఆలయ ప్రాంగాణంలో నాయకులు, కార్యకర్తలు సమక్షంలో మొక్కను నాటారు. అనంతరం కలిశెట్టిగూడెం పురప్రజలతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని కలిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ టూ విజయవాడ వయా తెలంగాణ : గంటా



విశాఖ (చైతన్యరథం): విశాఖపట్నం నుంచి విజయవాడకు పలు విమాన సర్వీసులు రద్దుకావడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రా టూ ఆంధ్రా వయా తెలంగాణ అంటూ ఫేస్‌బుక్‌లో తన పోస్టును కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ట్యాగ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి పరిపాలన రాజధాని అమరావతి చేరుకోవాలంటే తెలంగాణలోని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరమన్నారు. ఈ మేరకు గంటా శ్రీనివాసరావు తన స్వీయ అనుభవాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు వచ్చిన తాను విమానంలో హైదరాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నానని గంటా శ్రీనివాసరావు తెలిపారు. అక్కడి నుంచి గన్నవరం విమానాశ్రయంలో దిగేసరికి మధ్యాహ్నం ఒంటి గంట అయిందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం కోసం విశాఖ నుంచి బయల్దేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా తన లాగే హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరుకున్నారని పేర్కొన్నారు. విశాఖ-విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమాన సర్వీసులు రద్దు చేయడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని గంటా శ్రీనివాసరావు వివరించారు. దురదృష్టవశాత్తూ ఇవాళ మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేదని చెప్పారు. దీంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చిందన్నారు. ఈ మేరకు తన అనుభవాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఇదీ విశాఖ విమాన ప్రయాణికుల దుస్థితి అంటూ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు తన పోస్టును ట్యాగ్ చేశారు. దీంతో పాటు తాను రెండు విమానాల్లో ప్రయాణించేందుకు తీసుకున్న టిక్కెట్లను సైతం గంటా షేర్ చేశారు.

# టీడీపీలో చేరిన 30 యాదవ కుటుంబాలు



బొబ్బిలి (చైతన్యరథం): నియోజకవర్గం, తెర్లాం మండలం డి.గదబవలస గ్రామానికి చెందిన 30 యాదవ కుటుంబాలు ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, ఎంపీపీ మరియు జడ్పీటీసీ ప్రతినిధి నర్సుపల్లి వెంకటేష్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మర్రాపు శంకర్రావు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే బేబీనాయన బొబ్బిలి నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి తమను టీడీపీ వైపు ఆకర్షితులను చేసిందని, బొబ్బిలి రాజుల వెంట తమ ప్రయాణం ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలు సైట్ ఆన్ లైన్ ప్రారంభం



రాయవరం (చైతన్యరథం): ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఈ నెల 14వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని రాయవరం మండలం ఎంపీడీవో కీర్తిసుందర మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. మండల కమిటీ స్థాయిలో నిబంధనలు, లక్ష్యం మేరకు ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక రుణాలు సైట్ ఆన్ లైన్ ప్రారంభమైనది. 14/04/2025 నుండి 10/05/2025 వ తేది వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చునని తెలియజేశారు.

**ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకునే లబ్ధిదారుల యొక్క అర్హతలు:**

1) లబ్దిదారుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలి., కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలి.

2) లబ్దిదారుడు ఆంధ్రప్రదేశ్ కు చెంది ఉండాలి.

3) లబ్ధిదారుల వయోపరిమితి 21 నుంచి 50 ఏళ్లు.

4) లబ్ధిదారుడు దారిద్ర్యరేఖకు దిగువన (బిపిఎల్) కేటగిరీ కింద ఉండాలి.

5) స్వయం ఉపాధి పథకాల రవాణా రంగానికి లబ్ధిదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.

6) లబ్ధిదారునికి జనరిక్ ఫార్మసీ పథకాలకు డి.ఫార్మసీ/ బి.ఫార్మసీ/ ఎం.ఫార్మసీ ఉండాలి.

**కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు :**

1. ఆధార్ కార్డు ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్ నెంబర్.
2. రేషన్ కార్డు
3. కులం మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రం
4. రవాణాకు సంబంధించి అయితే డ్రైవింగ్ లైసెన్స్.

ఇతర ధ్రువీకరణ పత్రముల ద్వారా ఆన్లైన్ చేసుకొనవలసిందిగా ఎంపీడీవో తెలిపారు.



# కూటమి ప్రభుత్వంతో మెరుగుపడుతున్న రహదారులు



పెద్దాపురం (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా ప్రాంతాల్లో రహదారులు మెరుగుపడి ప్రయాణాలు ప్రశాంతంగా సాగుతున్నాయి. పెద్దాపురం నుంచి రాజానగరం మీదుగా రాజమహేంద్రవరం ఇదివరకు 40 కిలోమీటర్ల దూరానికి గంటన్నరకు పైగా పట్టేదని, ప్రస్తుతం గంట సమయానికే చేరుకుంటున్నామని వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పెద్దాపురం నుంచి రాజానగరం వెళ్లే ఏడీబీ రహదారిపై గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కనీస మరమ్మతులు చేపట్టక వాహనదారులు నరకం చూసేవారు. 2016లో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆసియా అభివృద్ధి బ్యాంకు నిధులు సుమారు రూ.300 కోట్లతో రహదారి విస్తరణ పనులు చేపట్టారు. ఈ లోగా ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆపేశారు. అసంపూర్తి నిర్మాణంతో కార్లు, ద్విచక్ర వాహనదారులు పడిన కష్టాలు అన్నీఇన్నీకావు. ఈ దారిపై ప్రయాణం చేయలేక.. 15 కి.మీ. దూరాభారమైనా పెద్దాపురం నుంచి జగ్గంపేట మీదుగా రాజమహేంద్రవరం మార్గంలో వెళ్లడానికే మొగ్గుచూపేవారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో తప్పనిసరి పరిస్థితుల్లో రాకపోకలు సాగించేవారు. ప్రజల కష్టాలు రూపుమాపేందుకు నిర్ణయించిన కూటమి ప్రభుత్వం గుత్తేదారుకి సుమారు రూ.100 కోట్ల బకాయి బిల్లులు చెల్లించడంతో చురుగ్గా పనులు చేపట్టారు. నందం వ్యక్తం చేస్తున్నారు.

# వైసీపీకి బెహరా భాస్కరరావు రాజీనామా

విశాఖపట్నం (చైతన్యరథం): వైసీపీ కాంగ్రెస్ పార్టీకి మరొక నేత గుడ్‌బై చెప్పేశారు. పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ మండల అధ్యక్షునిగా పనిచేస్తున్న బెహరా భాస్కరరావు పార్టీ పదవితో పాటు సభ్యత్వానికి రాజీనామా చేసి, జనసేనలో చేరుతున్నట్లు సోమవారం ప్రకటించారు. ఈ మేరకు వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ ఒక లేఖను విడుదల చేశారు. బెహరా భాస్కరరావు కొంతకాలం కిందటివరకూ జీవీఎంసీలో కో-ఆప్షన్ సభ్యుడిగా పనిచేశారు. ఆయన భార్య, కోడలు ప్రస్తుతం కార్పొరేటర్లుగా ఉన్నారు. ఇదిలావుండగా ఇటీవల మేయర్ గొలగాని హరివెంకటకుమారిపై కూటమి కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇవ్వగా ఈనెల 19న కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేస్తున్నట్టు ఇన్‌చార్జి కమిషనర్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ప్రకటించారు. మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి కనీసం 74 మంది సభ్యుల మద్దతు అవసరం. అయితే కూటమికి ప్రస్తుతం 73 మంది బలమే ఉండడంతోపాటు తమతో ఉన్న కొందరి తీరుపై నేతలకు అనుమానాలు ఉండడంతో మరింత మంది మద్దతు కూడగట్టుకోవాలని నిర్ణయించారు. అందులో భాగంగానే బెహరా భాస్కరరావుతో కూటమి నేతలు గతకొద్దిరోజులుగా సంప్రతింపులు జరుపుతున్నారు. టీడీపీలో ఆయన్ను చేర్చుకునేందుకు పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అభ్యంతరం చెప్పడంతో జనసేనలోకి తీసుకోవాలని నిర్ణయించినట్టు ప్రచారం జరిగింది. జనసేనలో చేరాలంటే తనకు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త బాధ్యతలు అప్పగించాలని బెహరా షరతుపెట్టినట్టు సమాచారం. అందుకు జనసేన పశ్చిమ నియోజకవర్గ నేతలు ససేమిరా అనడంతో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ గత రెండు రోజులుగా బెహరాతోపాటు జనసేన అధిష్ఠానంతో చర్చలు జరిపారు. ఇవి సోమవారానికి ఒక కొలిక్కి రావడంతో బెహరా వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో బెహరా కుటుంబంలోని ఇద్దరు కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయనున్నారు.

# బాధ్యతలు స్వీకరించిన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి



రాయవరం (చైతన్యరథం): బ్రాహ్మణసేవా సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొత్తపల్లి శ్రీదేవి పేర్కొన్నారు. మండపేట నియోజకవర్గం, రాయవరం మండలంలోని వెదురుపాక గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్రీదేవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఏలూరులో జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిగా శ్రీదేవి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి పాటుపడటంతో పాటు సంఘ సభ్యుల నమోదుకు తన వంతు కృషి చేస్తానన్నారు. సంఘం అభివృద్ధి, పేద బ్రాహ్మణ కుటుంబాలకు సేవ చేసే విషయంలో కలిసొచ్చే ప్రతి ఒక్కరితో కలిసిముందుకెళతామన్నారు. తొలుతగా శ్రీదేవిని సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు.

# ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు : ఆదిరెడ్డి అప్పారావు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గత జగన్ ప్రభుత్వం రాజధాని అమరావతిని నిర్లక్ష్యం చేసిందని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు సీఎం అయ్యాక అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రైతులకు తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం చర్యలు తీసుకుంటోందన్నారు. 2014-19లో ఇచ్చిన టెండర్లకు గత జగన్ ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదని అన్నారు. మొత్తం 93 పనులు మిగిలిపోయాయని.. వీటిలో రూ.41,700 కోట్లకు టెండర్లు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాబోయే వంద సంవత్సరాల గురించి ఆలోచిస్తారని పేర్కొన్నారు. రాజధాని ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీగా ఉంటే ఉద్యోగాలు పెరుగుతాయని వెల్లడిరచారు. ఆ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళిక చేస్తున్నారన్నారు. అమరావతి కోసం రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని గుర్తుచేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో అసెంబ్లీ, హై కోర్ట్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ డిజైన్ పనులు కూడా జరిగాయని.. కానీ గత జగన్ ప్రభుత్వం రాజధానిని పట్టించుకోలేదని చెప్పారు. మళ్లీ చంద్రబాబు సీఎం అయ్యాక రాజధాని అమరావతి కోసం రీ టెండర్లను పిలవడం జరిగిందని, పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని సంక్షేమ పథకాలను ఏపీలో అందిస్తున్నామని, అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. గత వైసీపీ పాలకులు అమరావతిని ఎడారి అన్నారని మండిపడ్డారు. రాజధానిని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో మన దేశంలో మౌలిక వసతులు చాలా వచ్చాయన్నారు. అందుకే ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ4 తీసుకురావడం జరిగిందని గుర్తుచేశారు. ప్రైవేటు భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం కూటమి ప్రభుత్వం పని చేయడం జరుగుతోందని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పేర్కొన్నారు.

# విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యం

**●రాజవోలు గ్రామంలో హై స్కూల్ నందు బాస్కెట్ బాల్ కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని, విద్యార్థులు క్రీడా రంగంలో బాగా రాణించాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. మంగళవారం రాజవోలు గ్రామంలో స్థానిక హైస్కూల్ నందు గోరంట్ల శాంతారాం వారి జ్ఞాపకార్థం జి.ఎస్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2లక్షల 50వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్‌తో కలిసి ప్రారంభించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్య వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని, విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకుంటూ అనేక నూతన విషయాలు తెలుసుకోవాలని, తమ సోదరుడు గోరంట్ల శాంతారాం పేరుతో వారి కుమారుడు గోరంట్ల రవి రామ్ కిరణ్ బాస్కెట్ బాల్ కోర్టును చాలా సుందర వనంగా తీర్చిదిద్దారని తెలిపారు. పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ తమ పిల్లలు క్రీడల్లో బాగా రాణిస్తున్నారని, ఈ ప్రాంగణంలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలు జరిగే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే గోరంట్లను కోరారు. అలాగే అడిగిన వెంటనే తమ సొంత నిధులు కేటాయించి బాస్కెట్ బాల్ కోర్ట్ ఏర్పాటు చేసిన డాక్టర్ గోరంట్ల రవిరాం కిరణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల తెదేపా అధ్యక్షుడు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, మార్ని వాసుదేవ్, ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, స్కూల్ హెచ్ఎం పి.రమాదేవి, నిమ్మలపూడి రామకృష్ణ, కురుకూరి కిషోర్, వల్లేపల్లి శ్రీరామ్ చౌదరి, గాలి వెంకటేశ్వరరావు, చాపల వెంకటరావు, మట్ట శ్రీను, బొప్పన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

**●ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**

**●సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌ఓసి ద్వారా 60 మందికి మంజూరైన 58.47 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



ఏలూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ కింద 54 మందికి రూ.48.47 లక్షలు, ఎల్‌ఓసి ద్వారా ఆరుగురికి రూ.10 లక్షలు మంజూరు చేసిన చెక్కులను ఏలూరు శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని ఎంపీ తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని ఎంపీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మెరుగైన వైద్యం అందించడానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీ పేర్కొన్నారు. సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రభుత్వ మంజు చేసిన చెక్కులను లబ్ధిదారులకు పారదర్శంగా అందిస్తున్నామని, ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ సూచించారు. ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత ఏలూరులో పార్లమెంట్ పరిధిలో తమ కార్యాలయం ద్వారా రూ. 2 కోట్ల వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌ఓసి అవసరమైన లబ్దిదారులు ఎవరైనా, ఎప్పుడైనా పార్టీలకతీతంగా తమ కార్యాలయానికి వచ్చి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సాహిస్తే అద్భుతాలు సృష్టిస్తారు : గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): సమాజంలో విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సాహిస్తే వారు వివిధ రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం పాఠశాల విద్యాశాఖ - సమగ్ర శిక్షా - గుంటూరు జిల్లా వారి ఆధ్వర్యంలో బ్రాడిపేట శాంతినికేతన్ పాఠశాలలో "ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ" కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి, పిల్లలకు పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... వివిధ పాఠశాలల్లో ఉండే విద్యార్ధులకు శిబిరాలు ఏర్పాటు చేసి పాఠశాలల్లో చదివే విద్యార్ధులనే కాక, బయట ఉండే వారిని గుర్తించి వారికి వివిధ పరికరాలను పంపిణీ చేయటం జరిగింది. ప్రధానంగా బ్యాటరీతో పనిచేసే మోటరైజ్డ్ ట్రై సైకిల్ విత్ బాక్స్ - 11, ట్రై సైకిళ్ళు -8, సీపీ, వీల్ చైరులు- 32, వినికిడి యంత్రాలు - 43, టీఎల్ఎం (కిట్స్)-66, రోలేటర్స్ - 14, బ్రెయిలీ కిట్స్ - 21, విజువల్ ఇంపెయిర్మెంట్ కిట్-1, వీల్ చైర్స్ - 62 పంపిణీ చేయటం జరిగింది. వారి భవిత, భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందని గళ్ళా మాధవి తెలిపారు. తల్లిదండ్రులను ఎంతో అభినందిస్తున్నానని, అంగవైకల్యం తమ ప్రతిభకు అడ్డంకిగా మారిందని బాధపడే పిల్లలను పాఠశాలలకు పంపి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. సమాజంలో విభిన్న ప్రతిభావంతులు వివిధ రంగాల్లో సత్తా చాటుతూ, సమాజానికి స్ఫూర్తిగా నిలబడుతున్నారు. భవిత కేంద్రాలు, గృహ ఆధారిత విద్య, ఫిజియో తెరపి వంటి సేవలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ పాఠశాలల్లో చదివే విభిన్న ప్రతిభావంతులకు ఎటువంటి అవసరం వచ్చిన తనని సంప్రదించాలని, ఎల్లవేళలా తాను అందుబాటులో ఉండి, అండగా నిలబడతానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామినిచ్చారు.

# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన తిరుపతమ్మను అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



గుడివాడ (చైతన్యరథం): కృష్ణ జిల్లా, గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం నందు ఈనెల ఏప్రియల్ 11, 12, 13 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జగ్గయ్యపేట పట్టణం చెరువు బజారునకు చెందిన ముద్దా శ్రీనివాసరావు, కొండమ్మ దంపతుల రెండవ కుమార్తె తిరుపతమ్మ పవర్ లిఫ్టింగ్ జూనియర్ 63 కేజీల కేటగిరి విభాగంలో గోల్డ్ మెడల్, స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్ కైవసం చేసుకుంది. పవర్ లిఫ్టింగ్ సీనియర్ 63 కేజీల కేటగిరి విభాగంలో గోల్డ్ మెడల్, స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా తిరుపతమ్మ మంగళవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తిరుపతమ్మను శాలువాతో సత్కరించి, మెడల్స్ వేసి అభినందించారు.

# టీటీడీ గోమరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం : దేగల ప్రభాకర్




గుంటూరు (చైతన్యరథం): ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ మండిపడ్డారు. మంగళవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై వైసీపీ రోజుకో తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమన్నారు. కరుణాకరరెడ్డి ప్రెస్‌మీట్‌లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.

# మే 2న అమరావతికి ప్రధాని మోదీ

**●రాజధాని పున: నిర్మాణ పనులకు శ్రీకారం**






అమరావతి (చైతన్యరథం): రాజధాని పునః నిర్మాణ పనులకు శ్రీకారం.. తెలుగు ప్రజలందరూ ఎప్పటినుంచో ఉత్కంఠగా ఎదురు చూసే సమయం రానే వచ్చింది. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి విచ్చేయనున్నారు. ఈ పర్యటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఓ కీలక మలుపుగా నిలవనుంది. ఎందుకంటే, చాలా కాలంగా ఎదురుచూస్తున్న అమరావతి పునఃనిర్మాణ పనులకు మోదీ స్వయంగా శంకుస్థాపన చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. తెలుగు ప్రజలందరూ ఎప్పటినుంచో ఉత్కంఠగా ఎదురు చూసే సమయం రానే వచ్చింది. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి విచ్చేయనున్నారు. ఈ పర్యటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఓ కీలక మలుపుగా నిలవనుంది. ఎందుకంటే, చాలా కాలంగా ఎదురుచూస్తున్న అమరావతి పునఃనిర్మాణ పనులకు మోదీ స్వయంగా శంకుస్థాపన చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రధాని మోదీ పర్యటన నిర్ధారణ కాగానే ముఖ్యమంత్రి కార్యాలయం అలర్ట్ అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ పర్యటనపై మంత్రివర్గ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించి, ప్రధాని పర్యటన విజయవంతంగా చేసేందుకు భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులను అధికారులను ఆదేశించారు. ప్రధాని సభను అమరావతి సచివాలయం వెనుక భాగంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అక్కడే భారీ స్థాయిలో వేదిక నిర్మాణం జరుగుతుంది. కనీసం లక్ష మంది ప్రజలు పాల్గొనే ఈ సభకు ప్రత్యేకంగా బస్సులు, పార్కింగ్ సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మోదీ వేదికపై నుంచే అమరావతితో పాటు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు సమాచారం. ఇది కేవలం ఒక అధికారిక పర్యటన మాత్రమే కాదు.. దీంతో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రాజధాని నిర్మాణం మరోసారి జోరు అందుకుంటోంది. ఈ కార్యక్రమం రాష్ట్ర రాజకీయాలనే కాక, ప్రజల మనసుల్లో అభివృద్ధి పట్ల నూతన ఆశలు నింపనుంది. మే 2న మోదీ పర్యటనతో అమరావతి మహోగ్ర తేజంతో వెలిగిపోతుందన్న భావం అందరిలో నెలకొంది.

# రైతులకు అభయమిచ్చిన ఎంపి కేశినేని శివనాథ్

**● జిల్లా అధికారులతో చర్చించిన తడిసిన ధాన్యం కొనుగోలు అంశం**



విజయవాడ (చైతన్యరథం): ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంగళవారం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు. వర్షాల కారణంగా జిల్లాలో కొన్ని చోట్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్న విషయం, మరికొన్ని చోట్ల కల్లాలు, మిల్లులు వద్ద ఉన్న ధాన్యం తడిసిన విషయం తెలుసుకున్న ఎంపి కేశినేని శివనాథ్ తక్షణం తడిసిన ధాన్యం కొనుగోలు అంశంపై కలెక్టర్ లక్ష్మీశతో ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా రైతు సేవ కేంద్రాల ద్వారా తడిసిన ధాన్యంతో పాటు తేమ శాతం ఎక్కువ ధాన్యాన్ని, నూకలకు మినహాయింపు ఇచ్చి కొనుగోలు చేయాలని సూచించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వపు సూచించిన మద్దతు ధర ప్రకారమే సాధారణ రకం ధాన్యం క్వింటాకి రూ.2,300లు, గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాకి రూ.2,320లు చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఆరుకాలం శ్రమించి ధాన్యం పండించే రైతులు నష్టపోకూడదన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు అధైర్య పడకుండా ధైర్యంగా వుండాలన్నారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల నుంచి తడిసిన ధాన్యం కొనుగోలు చేసి ఆదుకుంటుమన్నారు.

# గుడివాడ ప్రజలకు ఉపాధి కల్పనపై ఎమ్మెల్యే రాము ఫోకస్



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ నియోజకవర్గ పరిధిలోని యువత, నిరుద్యోగులు, మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషి చేస్తున్నారని గుడివాడ పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. గుడివాడ పట్టణం కైకాల కళామందిర్ ప్రాంగణంలో తన్వి ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళలకు జాబ్ మేళా కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ ఉద్యోగ అవకాశాల కల్పన కార్యక్రమంలో గుడివాడ 36 వార్డుల పరిధిలోని మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తన్వి ఫుడ్స్ సంస్థ జనరల్ మేనేజర్ గంగాచారి మాట్లాడుతూ... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి మేరకు గుడివాడలో 100 మంది వరకు మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో జాబ్ మేళా నిర్వహించినట్లు వెల్లడించారు. అనంతరం పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు మాట్లాడుతూ.... మహిళలకు ఉపాధి కల్పించాలనే మంచి సదుద్దేశంతో గుడివాడలో జాబ్ మేళా నిర్వహించిన తన్వి సంస్థ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. గుడివాడ ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇప్పటికే నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా వందలాది మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందినట్లు ఆయన తెలిపారు. ఒకవైపు నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తూనే... మరోవైపు ప్రజల శ్రేయస్సుకు ఎమ్మెల్యే రాము చేస్తున్న కృషి ఎనలేదని ఈ సందర్భంగా రాంబాబు పేర్కొన్నారు. వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాలు పరిశీలించిన అనంతరం.. పలువురు మహిళలకు తన్వి సంస్థలు ఉద్యోగాలు ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తన్వి ఫుడ్స్ లిమిటెడ్ ప్రొడక్షన్ హెడ్ ఎం. బాలాజీ ,ఫెసిలిటీస్ మేనేజర్ దుర్గాప్రసాద్, గుడివాడ టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రజు సాంబశివరావు సయ్యద్ జబీన్, విశ్వనాథ్, కోడూరి ప్రభ, దేవాది నాగేశ్వరరావు, బూరాడ మధు పాల్గొన్నారు.

# చిత్తూరు సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

## కేంద్ర సహకారం, సీఎం చొరవతో ప్రగతిపథంలో పరుగులు

## ఎంపీ దగుమళ్ల ప్రసాదరావు వెల్లడి, ఎమ్మెల్యేలతో కలిసి రైల్వే స్టేషన్ సందర్శన

చిత్తూరు, (చైతన్యరథం): చిత్తూరులోని రైల్వే స్టేషన్‌ను చిత్తూరు పార్లమెంటు సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్ , పులివర్తి నాని, డాక్టర్ మురళీమోహన్, చిత్తూరు టీడీపీ జిల్లా అధ్యక్షులు సీఆర్ రాజన్, చిత్తూరు నగరం మేయర్ కుమారి ఆముద, చూడ చైర్పర్సన్ కఠారి హేమలత, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ సందర్శించారు. చిత్తూరు రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల పురోగతిని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు రైల్వే అధికారులు అడిగి తెలుసుకున్నారు.

చిత్తూరు రైల్వే స్టేషన్‌కు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడొద్దని రైల్వే అధికారులకు సూచించారు. రైల్వే స్టేషన్ అభివృద్ధికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తిరుపతి- కాట్పాడి రైల్వే లైన్ డబ్బింగ్ల వల్ల చిత్తూరు పార్లమెంట్ ప్రాంతం పురోభివృద్ధి చెందుతుందన్నారు. తిరుపతి, తిరుమల, తిరుచానూరు, శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్



టెంపుల్ ఆలయాలకు భక్తుల తాకిడి పెరుగుతుందన్నారు. మరీ ముఖ్యంగా వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు తాము పండించిన పంటలను సులభంగా రవాణా తీసుకునేందుకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ తిరుపతి- కాట్పాడి రైల్వే లైన్ డబ్బింగ్, చిత్తూరు పార్లమెంటు ప్రజల చిరకాల సహకారమయిందన్నారు. చిత్తూరు అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని సంస్కరణలను తీసుకువచ్చేందుకు పాటుపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అభివృద్ధి సంక్షేమాన్ని సమానంగా తీసుకెళు_న్నామన్నారు. చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధే తన ముందున్న అజెండా అన్నారు. తిరుపతి - కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు ఆమోదముద్ర వేసి, నిధులను కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# అభివృద్ధికి చిరునామా చంద్రబాబు పాలన

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం, (చైతన్యరథం): ఆటో నగర్ శంకుస్థాపన ద్వారా బుచ్చిరెడ్డి పాళెం ప్రాంత అభివృద్ధికి అంకురార్పణ మొదలయిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చి పట్టణ శివార్లలోని నాగమాంబాపురం వద్ద ఆమె ఆటోనగర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బుచ్చి మెకానిక్ అసోసియేషన్‌కు చెందిన ఆటో టెక్నీషియన్స్‌తో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ బుచ్చిరెడ్డి పాళెం మెకానిక్ సోదరుల చిరకాల స్వప్నమైన ఆటోనగర్ భూమిపూజ కార్యక్రమం ఎమ్మెల్యే హెూదాలో తన చేతుల మీదుగా జరగడంచాలా సంతోషంగా వుందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక అభివృద్ధి అనేది మాటల్లో కాదు చేతల్లో చేసి




చూపిస్తున్నామన్నారు. కనీస వసతులు లేక రోడ్ల పక్కన మెకానిక్ షెడ్లు నిర్వహించుకుంటున్న దాదాపు 150 మంది మెకానిక్స్, వెల్డర్స్ తదితర టెక్నీషియన్స్ కు ఈ ఆటోనగర్ లో శాశ్వత వర్క్ షాపులు వస్తయన్నారు. భవిషత్తులో నాగమాంబ పురం స్థానికులకు ఉపాధి కేంద్రంగా మారబోతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషించే ట్రాక్టర్లు రిపేర్లు, వ్యవసాయ పనిముట్ల తయారీ లాంటి అవసరాలకు కోసం ఇటు బుచ్చి అటు కొడవలూరు మండల రైతాంగానికి ఈ ఆటోనగర్ చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఆటోనగర్ కోసం కేటాయించిన ఈ భూమిలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ల్యాండ్ లెవెలింగ్ చేస్తున్నామన్నారు. రోడ్లు, విద్యుత్తు, మరియు తాగునీరు లాంటి మౌలిక వసతులు కల్పించి రానున్న 2 నెలల్లో ఆటోనగర్ నిర్మాణం పూర్తి చేసి తానే ప్రారంభోత్సవం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి, తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, బుచ్చి నగర పంచాయతి కౌన్సిలర్లు టిడిపి నాయకులు ఎంవి శేషయ్య, ఏటూరి శివరామకృష్ణారెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మన్ పుట్టాసుబ్రమణ్యం నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు చురగ్గా జరగాలి

## ఎమ్మెల్యే కోటంరెడ్డి, కమిషనర్ సూర్యతేజ సమీక్ష

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నగర కార్పొరేషన్ కార్యాలయంలో పొదలకూరు రోడ్డు అభివృద్ధి పనులపై రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నగర కమిషనర్ సూర్య తేజ వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలతో ఉండాలని వివిధ శాఖల అధికారులు ఎవరి బాధ్యత వారు తీసుకోవాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కమిషనర్ సూర్యతేజ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.






కనిగిరిలో అమరజీవి జయంతి వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

# పోలీసుల నుండి పారిపోవడంలో కాకాణి ఘనాపాటీ

## కాకాణి ఖర్మిలా కాలింది.. తప్పులు చేశాడు ... పిరికిపందలా పరారయ్యాడు, విరుచుకుపడిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): కరోనా విపత్తు సమయంలో ఆనందయ్య ఆయుర్వేదం మందును వెబ్ సైట్ ద్వారా అమ్మకానికి ఉంచిన నర్మదరెడ్డి తనపై పెట్టిన కేసుకు సంబంధించి కోర్టుకు హాజరయ్యానని కేసు విచారణ వచ్చే వారానికి వాయిదా పడిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. క్వార్ట్జ అక్రమ మైనింగ్ కేసులో అరెస్టు భయంతో నెల్లూరు నుంచి పరారైన కాకాణి హైదరాబాద్ లో ఓ మీడియాతోనూ అదే విధంగా మాట్లాడాడన్నారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీ గురుమూర్తి, మిగిలిన వైసీపీ ఇన్ చార్జిలు, మాజీ ఎమ్మెల్యేలందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ కాకాణి వాడే భాషనే మీపై వాడిస్తా...నేనైతే ఆ భాష మాట్లాడలేను..మా నాయకుల్లో ఎవరో ఒకరి చేత మాట్లాడిస్తా..మీ తల్లిదండ్రులను తిడతారు...ఆయన వాడే దరిద్రుడు వంటి పదాలను వాడుతారు..అప్పుడు కూడా మీరు చప్పట్లు కొడతారా అని ప్రశ్నించారు. మైనింగ్ లీజు లేకుండా 14 ప్రొక్లెయిన్లు, 30 డంపర్లు, ఒక గోదాముతో పాటు మరో ట్రక్కులో ప్రమాదకర పేలుడు పదార్థాలు..వందల కోట్ల విలువైన క్వార్ట్జ అక్రమ తవ్వకం...ఇవన్నీ కాకాణికి తెలియదంటారా అని నిలదీశారు. రెండు బస్సుల్లో హిజ్రాలు, మరో రెండు బస్సుల్లో రౌడీలు వచ్చిన సంగతి కూడా కాకాణికీ మీకు అసలే తెలియదా అని నిలదీశారు.



తాను మగోణ్ణని పోలీసు కేసులకు అదరను, బెదరను అన్న కాకాణి తప్పు చేశాడు కాబట్టే పిరికి పందలా పారిపోయాడన్నారు. మీకు సిగ్గు,శరం, దమ్ము ఉంటే కాకాణిని తీసుకొచ్చి పోలీసుల నోటీసులకు సమాధానం ఇప్పించండి..తప్పు చేయకపోతే వచ్చి సమాధానం చెప్పించండి అని సవాలు విసిరారు. పోలీసులకు చిక్కకుండా పారిపోతే ఎలాంటి నరకప్రాయమైన పరిస్థితులు ఎలా ఉంటాయో నా స్నేహితుడు చెబితే విన్నానన్నారు. భార్యాపిల్లలు, స్నేహితులతో మాట్లాడకుండా, ఫోన్ వాడకుండా, డెబిట్, క్రెడిట్ కార్డులు వాడకుండా, ఏ వైపు నుంచి శబ్దం వచ్చినా నిద్రపట్టక నరకం అనుభవించానని చెప్పాడన్నారు. పారిపోవడం కన్నా జైలుకు వెళ్లడమే మేలనిపించింది అన్నాడు..అటువంటి నరకాన్ని ఈ రోజు కాకాణి అనుభవిస్తున్నాడన్నారు, ఇడిమేపల్లి భూములకు సంబంధించి నాపై మొదటి కేసు పెట్టించారు..పోలీసులు నోటీసులిస్తే వెంకటాచలం పోలీసు స్టేషన్ లో విచారణకు హాజరయ్యానన్నారు. నేనిచ్చిన డాక్యుమెంట్లు చూసి పోలీసులు నోరు తెరుచుకున్నారన్నారు. నర్మదరెడ్డితో పెట్టించిన రెండో కేసులోనూ నేను పారిపోలేదు...జిల్లా టీడీపీ ఆఫీసులో కూర్చుని ప్రెస్ మీట్ పెట్టి సవాల్ విసిరానన్నారు. తమ తల్లిదండ్రుల గురించి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడిన రోజే జగన్ రెడ్డి చెప్పుతో కొట్టివుండాలన్నారు. నిన్న వైఎస్ భారతి గురించి ఒకరు అసభ్యంగా మాట్లాడితే మా నాయకులు ఎత్తి లోపల వేయించారని గుర్తుచేశారు. వల్లభనేని వంశీ, కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడిన సమయంలో ఆ పని చేసుండాలన్నారు. ముంబై పేలుళ్ల కేసులో నిందితుడైన తహవూర్ రాణాను అమెరికాలో అరెస్ట్ చేశారు. అంతర్జాతీయ నేరస్థులు దొరికినా కాకాణి గోవర్ధన్ రెడ్డి దొరకడం లేదంటే పోలీసుల కళ్లు గప్పి పారిపోవడం, తప్పించుకుని తిరగడంలో అంతర్జాతీయ స్థాయిలో నెంబర్ 1 అని రుజువవుతోందన్నారు. అలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండటం ఖర్మన్నారు.

# నెల రోజుల్లో ఆక్రమణల నిగ్గు తేల్చండి

**మున్సిపల్ అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోండి, ఆర్అండ్‌బి అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో సమావేశం, సెంట్రల్ పార్కుతో పాటు ఆక్రమిత స్థలాల్లో కంచెలు వేయండి, వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని సూచన**

అనంతపురం, (చైతన్యరథం): సరిగ్గా నెల రోజుల్లోపు మున్సిపల్ స్థలాలు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, ఎక్కడికక్కడ కంచెలు ఏర్పాటు చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతపురం ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆయన అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ బాలస్వామితోపాటు ప్రజారోగ్య, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా నగరంలోని సమస్యల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి చర్చించారు. ఇందులో మున్సిపల్ స్థలాలు ఆక్రమణపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అధికారులు కచ్చితంగా వీటిపై స్పందిస్తామని చెప్పగా ఎమ్మెల్యే దగ్గుపాటి వారించి కచ్చితంగా నెలరోజుల లోపల వీటిపై చర్యలు తీసుకోవాలన్నారు. సెంట్రల్ పార్క్ తో పాటు ఆక్రమిత స్థలాల్లో కంచెలువేయాలని ఆయన ఆదేశించారు. ఆ తర్వాత ఒక్క ఫిర్యాదు కూడా ఇందుకు సంబంధించి రాకూడదన్నారు. అలాగే ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం ఎక్కువగా వేస్తున్నారని ఇలాంటి ఫిర్యాదులు కూడా ఎక్కువగా వస్తున్నాయన్నారు. వీటిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సేకరించే వాహనాలు కొన్ని కాలనీలకు వెళ్లడం లేదని దీని వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అన్ని కాలనీలకు వాహనాలు వెళ్లేలా చూడాలన్నారు. అక్రమ కట్టడాల విషయంపై ఇటీవల పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయని.. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎక్కడెక్కడ అక్రమ కట్టడాలు ఉన్నాయన్నది వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు గుర్తించిన వెంటనే వాటి పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ఉండాలన్నారు. ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు ఎస్ ఈ చంద్రశేఖర్, ఈఈ షాకీర్, నరసింహులు, టౌన్ ప్లానింగ్ అధికారులు శిరీష, మంజులమ్మ, ఎమ్‌హెచ్‌వో విష్ణుమూర్తి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## వైభవంగా కనుమ మారెమ్మ జాతర

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి**

మడకశిర, (చైతన్యరథం): మడకశిర పట్టణంలో భక్తిశ్రద్ధలతో, కన్నులపండువగా నిర్వహిస్తున్న కనుమ మారెమ్మ జాతరలో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదపండితులు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలకు తీర్థప్రసాదాలను అందించారు. జాతర నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు సీఎం సహాయనిధి ఆసరా

**చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల**

వింజమూరు, (చైతన్యరథం): సీఎం సహాయ నిధి చెక్కు బాధితునికి కొండంత అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం ఖర్చుల కోసం కుటుంబాన్ని గుల్ల చేసుకొనే అభాగ్యులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆర్థిక భరోసాను కల్పించారు. అందులో భాగంగా మంగళవారం వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీకి చెందిన స్థానిక గ్రామస్థుడు ఆయన సతీమణి యన్న బత్తిన లక్ష్మి ఆరోగ్యం కోసం శక్తికి మించి ఖర్చు చేశారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు ఆమె మరణించింది. అయినప్పటికీ వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు వైద్యం కోసం ఖర్చులు చేసిన నగదులో కొంత భాగమైన సహాయం చేయాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సీఎం సహాయ నిధి నుండి తొమ్మిది లక్షల తొమ్మిది వేల రూపాయలు మంజూరు చేయించి ఆ చెక్కును బాధితుడు యన్న బత్తిన మస్తాన్‌కు వింజమూరు లోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు మస్తాన్ మాట్లాడుతూ మా కుటుంబానికి సీఎం సహాయనిధి ఎంతో బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను జీవితంలో మరిచిపోను అని ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాను అన్నారు.





## కొల్లూరు వివాహ వేడుకలో

**ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ప్రవీణ దంపతులు..!**

కలిగిరి, (చైతన్యరథం): కొల్లూరు వివాహ మహోత్సవంలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ శ్రీమతి ప్రవీణ దంపతులు పాల్గొన్నారు. కలిగిరి మండలం పెదపాడు గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొల్లూరు వేమయ్య సరస్వతి దంపతుల కుమారుడు చిరంజీవి వైభవ్ గంధపు నలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని పెళ్లి కుమారుని ఆశీర్వదించారు. పెళ్లి కుమారుడు స్వగ్రామంలో గ్రామంలో జరిగిన గంధపు నలుగు కార్యక్రమంలో కలిగిరి మండలం టిడిపి కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి బొల్లినేని రామారావు ఇతర టిడిపి నాయకులు గ్రామ నాయకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ గుర్తింపు

**టీడీపీ క్లస్టర్లు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే దగ్గుపాటి, అబ్జర్వర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సమావేశం**

అనంతపురం, (చైతన్యరథం): మీ ప్రాంతంలో ఉన్న నాయకులు, కార్యకర్తలందర్నీ కలుపుకుని ముందుకెళ్లాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పార్టీ క్లస్టర్లు, ముఖ్య నాయకులకు సూచించారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో పార్టీ పరిశీలకులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం జరిగింది. పార్టీ క్లస్టర్లు, ముఖ్యనాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పటి వరకు జరిగిన సభ్యత్వాలు, సభ్యత్వ కార్డుల పంపిణీ, డివిజన్లలో పార్టీ పరిస్థితి గురించి చర్చించారు. కొన్ని ప్రాంతాల్లో అందర్నీ కలుపుకుపోవాలని, పార్టీలో అందరూ సమానం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అబ్జర్వర్ కొంకతి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.



మరికొన్ని రోజుల్లో పార్టీ పదవులు ఉంటాయని.. కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ ఏదో ఒక రూపంలో న్యాయం జరుగుతుందన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు మనం ఇప్పటి నుంచి సన్నద్ధంగా ఉండాలని సూచించారు. అనంతపురం నగరపాలక సంస్థ పీఠంతోపాటు, నాలుగు పంచాయతీలు కవసం చేసుకోవాలని నాయకులకు తెలిపారు. పార్టీలో గ్రూపులు పెట్టుకుని పార్టీ కార్యక్రమాల దూరంగా ఉండటం వంటి చేస్తే అధిష్టానం సహించదని స్పష్టం చేశారు. మరోవైపు పార్టీ పరిశీలకులు కొంకతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గతం కంటే అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని ఇంకా మన బలాన్ని పెంచుకునే విధంగా పని చేయాలన్నారు. కేఎస్ఎస్ లో ప్రతి ఒక్కరూ నమోదు కావాలని సూచించారు. కేఎస్ఎస్ లో ఉంటేనే భవిష్యత్ లో ఎలాంటి పదవులైనా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, అనంతపురం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారం, టిడిపి నాయకులు ముక్తియార్, సరిపుటి రమణ, ఏం లేదు నారాయణస్వామి యాదవ్, గోపాల్ గౌడ్, వన్నూరప్ప, సాకే లక్ష్మీనరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీగా షేక్ నూర్ మహ్మద్ నియామకం

**ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం, కృతజ్ఞతలు తెలిపిన మైనార్టీలు**

అనంతపురం, (చైతన్యరథం): నగరంలోని 49, 50వ డివిజన్ల ఖాజీగా షేక్ నూర్ మహ్మద్ నియమితులయ్యారు. ఎన్నికల ముందు అర్హులైన ఇమామ్ లకు ఖాజీలుగా అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఖాజీగా నూర్ మహ్మద్‌ను ఎమ్మెల్యే ప్రతిపాదించారు. ఈ మేరకు ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఖాజీగా నూర్ మహమ్మద్ నేటి నుంచి పదేళ్లపాటు కొనసాగనున్నారు. ఈ నేపథ్యంలో నూతన ఖాజీ నూర్ మహ్మద్ తో పాటు 49, 50 డివిజన్ కు చెందిన మైనార్టీలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటిని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే సహకారాన్ని ఎప్పటికీ మరులేనని ఈ సందర్భంగా నూర్ మహమ్మద్ అన్నారు. కచ్చితంగా తన బాధ్యతను నియమ నిబంధనల ప్రకారం నెరవేరుస్తానని ఖాజీ నూర్ మహ్మద్ అన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. మైనార్టీల్లో పేదరికం తగ్గించాలన్నది మా లక్ష్యం అన్నారు. ఖాజీగా ముస్లిం మైనార్టీలకు మంచి సేవలందించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.



## బాంబు బెదిరింపు నేపథ్యంలో..

# అయోధ్యలో హై అలర్ట్!




అయోధ్య: బాంబు బెదిరింపు నేపథ్యంలో అయోధ్యలోని రామాలయ పరిసర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయ ట్రస్టుకు ఆదివారం రాత్రి ఈ మెయిల్ బెదిరింపు రావటం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనతో ఆలయ ప్రాంగణంలో గందరగోళం నెలకొంది. భక్తులు, సందర్శకులు ఆందోళనలో పడిపోయారు. సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఈ విషయంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తి ఆంగ్లంలో మెయిల్ చేసినట్టు వారు గుర్తించారు. దీంతో అత్యవసరంగా భద్రతా చర్యలను తీసుకోవాలని ఆలయ అధికారులు నిర్ణయించారు. సీఆర్పీఎఫ్, ఏటీఎస్, స్థానిక పోలీసులు సంయుక్తంగా భద్రతా చర్యలను అమలు చేస్తున్నారు. డ్రోన్ జామర్ వ్యవస్థలు, సీసీటీవీ కెమెరాలు, ఇతర ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఈ సమయంలో అయోధ్యతో పాటు, బారాబంకి, ఇతర పొరుగు జిల్లాలను కూడా హై అలర్ట్‌లో ఉంచారు. ఈ ఘటనపై స్పందించిన సైబర్ సెల్ అధికారులు.. ఈ బెదిరింపును తీవ్రంగా తీసుకుంటున్నామని, దర్యాప్తు కొనసాగుతోందన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయ భద్రతను పెంచడం, భక్తుల భద్రతను కాపాడడం కోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు వెల్లడించారు. బెదిరింపు మెయిల్ వచ్చిన తర్వాత, ఆలయ ప్రాంగణంలో భారీ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పోలీసులు, బాంబ్ స్క్వాడ్, ఇతర భద్రతా సంస్థలు కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఇలాంటి బెదిరింపులు ఆలయ పవిత్రతను దెబ్బతీయడం మాత్రమే కాదు, భక్తి భావనను కూడా దెబ్బతీస్తాయని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు. మరికొందరు భద్రతా చర్యలను పెంచాలన్నారు. దీంతోపాటు భక్తులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. గతంలో కొన్ని ఆలయాలకు బెదిరింపులు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. అయితే, ఈసారి రాముడి ఆలయానికి వచ్చిన బెదిరింపు చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో భక్తులు, ఆలయ సందర్శనకు వెళ్లేటప్పుడు, వ్యక్తిగత భద్రతా చర్యలను పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. అనవసరమైన వస్తువులను తీసుకురాకూడదని, భద్రతా సిబ్బందితో సహకరించాలని కోరారు. దీంతోపాటు అనుమానాస్పద వ్యక్తులను గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ బెదిరింపులు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. ఇది వరకు రైల్వే స్టేషన్, ఎయిర్ పోర్ట్, స్కూల్ సహా అనేక ప్రాంతాలకు బెదిరింపులు వచ్చాయి. కానీ తర్వాత అవి ఫేక్ అని తేలాయి. ఏదేమైనా బెదిరింపు నేపథ్యంలో అయోధ్యలో భద్రతాపరంగా హై అలర్ట్ ప్రకటించారు.



## రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై సూచనలకు కమిటీ

**- తమిళనాడు సీఎం స్టాలిన్ కీలక నిర్ణయం**

చెన్నై: రాష్ట్ర స్వయంప్రతిపత్తికి సంబంధించి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. దీనిపై అధ్యయనానికి అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. గవర్నర్ ఆర్ఎన్ రవితో విభేదాల వేళ.. రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై అధ్యయనం చేసి తగు సూచనలు ఇచ్చేందుకు ఈ కమిటీని ఏర్పాటుచేశారు. స్వయంప్రతిపత్తి కోసం తీసుకోవాల్సిన చర్యలను ఆ కమిటీ సిఫారసు చేయనుంది. బిల్లుల ఆమోదంపై గవర్నర్, తమిళనాడు ప్రభుత్వం మధ్య విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుతో స్టాలిన్ ప్రభుత్వానికి ఊరట లభించింది. పెండింగులో పెట్టిన పది బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్లే భావించాలని న్యాయస్థానం స్పష్టంచేసిన నేపథ్యంలో వాటికి చట్టబద్ధమైన హోదా కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం గెజిట్ కూడా విడుదల చేసింది. ఈ పరిణామాల వేళ తాజా నిర్ణయం వెలువడింది. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిపై సూచనలకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి స్టాలిన్ మంగళవారం అసెంబ్లీలో ప్రకటించారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ సారథ్యంలో ఈ కమిటీ స్వయంప్రతిపత్తి కోసం తీసుకోవాల్సిన చర్యలను సిఫారసు చేస్తుందని చెప్పారు. అసెంబ్లీ రూల్ నెంబర్ 110 కింద ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. ఈ నిబంధన కింద ముఖ్యమంత్రి లేదా మంత్రి చేసే ప్రకటనపై తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు విపక్షాలకు ఉండదు. రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తోందని అసెంబ్లీలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆరోపించారు. రాష్ట్రాలు, కేంద్రం మధ్య సంబంధాలను మెరుగుపరచేందుకు అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. దీనిపై కమిటీ అధ్యయనం చేసి నివేదిక అందిస్తుందని అన్నారు. కాగా, రాష్ట్ర ప్రతిపత్తిపై ఏర్పాటు చేసిన కమిటీలో ఇద్దరు ప్రభుత్వ అధికారులు అశోక్ షెట్టి, ఎంయు నాగరాజన్ సభ్యులుగా ఉంటారు. 2026 జనవరిలో కమిటీ మధ్యంతర నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. సాఫార్సులతో కూడిన తుది నివేదికను రెండేళ్లలోగా సమర్పించే అవకాశం ఉంది. పలు అంశాలపై తమిళనాడుకు, కేంద్రం మధ్య విభేదాలు నెలకొన్న నేపథ్యంలో స్టాలిన్ తాజా నిర్ణయం తీసుకున్నారు.

## ఈడీ ఛార్జిషీట్‌లో సోనియా, రాహుల్ పేర్లు

**నేషనల్ హెరాల్డ్ కేసు**



న్యూఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ కేసులో మంగళవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన ఛార్జ్‌షీట్‌లో కాంగ్రెస్ ఎంపీలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతోపాటు ఆ పార్టీ విదేశీ విభాగం చీఫ్ శ్యామ్ పిట్రోడా పేరును చేర్చింది. సోనియా, రాహుల్‌పై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయటం ఇదే తొలిసారి. హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో సంబంధమున్న మనీ ల్యాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో వ్యాపారవేత్త, ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాను ఈడీ సోమవారం ప్రశ్నించింది. ఈ ఘటన చోటు చేసుకొన్న కొన్ని గంటలకే ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. ఈ కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 25వ తేదీన జరపాలని ఈడీ ప్రత్యేక కోర్టు నిర్ణయించింది.

నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి ఈడీ చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా నోటీసులు జారీ చేసింది. ఆయా ఆస్తుల్లో ఉన్న వారు ఖాళీ చేయాలని పేర్కొంది. అద్దెకు ఉంటున్న వారు ఇక నుంచి తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని తెలిపింది. ఆక్రమ చలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేస్తున్నట్లు పేర్కొన్న ఈడీ తాజాగా ఢిల్లీ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తదుపరి విచారణను కొనసాగిస్తున్నట్లు తెలిపింది.

### ఈడీ విచారణకు రాబర్ట్ వాద్రా

కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ వాద్రా భర్త రాబర్ట్ వాద్రా ఈడీ విచారణకు హాజరయ్యారు. హరియాణాలోని ఓ భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ ఆయనకు సమన్లు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన తన ఇంటినుంచి నడుచుకుంటూ ఈడీ కార్యాలయానికి వెళ్లారు. ఈ కేసుకు సంబంధించి ఈనెల 8న తొలిసారి ఈడీ సమన్లు పంపించింది. అయితే వాటిని రాబర్ట్ పట్టించుకోలేదు. ఈ క్రమంలోనే మంగళవారం మరోసారి నోటీసులు జారీ చేస్తూ.. తమ ముందు హాజరుకావాలని ఆదేశించింది. నోటీసులు అందిన అనంతరం వాద్రా తన నివాసం ఈడీ కార్యాలయానికి నడుచుకుంటూ వెళ్లారు. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇది బీజేపీ రాజకీయ ప్రతీకార చర్యగా అభివర్ణించారు. రాహుల్ గాంధీని పార్లమెంటులో మాట్లాడనివ్వకుండా అడ్డుకున్నారు. నేను ప్రజల పక్షాన గొంతు వినిపించిన ప్రతీసారి.. వాళ్లు నన్ను అణిచివేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ కేసులో ఏమీ లేదు. అధికారులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇస్తాను. ఇదంతా రాజకీయ ప్రతీకార చర్య. ప్రజలు నేను రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పాత సమస్యలను తెరపైకి తెస్తున్నారు. గత 20 ఏళ్లుగా నాకు 15 సమన్లు అందాయని రాబర్ట్ పేర్కొన్నారు. ఈడీ వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గుర్గావ్‌లోని శికోపూర్లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. డీఎల్ఎఫ్‌కు భారీ లాభంతో విక్రయించడంతో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది.

## ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు

**- భారత వాతావరణశాఖ వెల్లడి**

న్యూఢిల్లీ: దేశంలోని రైతులకు భారత వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. ఈ ఏడాది భారత్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం రంగం వాటా 18 శాతం ఉన్నందున.. ఇది రైతులకు శుభవార్త అని నిపుణులు అంటున్నారు. జూన్ నుంచి సెప్టెంబరు వరకు దేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాలిక సగటు 87 సెంటీ మీటర్లుగా ఉండగా.. ఈసారి 105 శాతం అధిక వర్షపాతం నమోదవుతుందని అని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మొహపాత్ర వెల్లడించారు. ఈ సారి ఎల్‌నినో లాంటి పరిస్థితి ఏర్పడే అవకాశం లేదని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ కూడా ఇటీవల తన నివేదికను విడుదల చేసింది. రాబోయే నైరుతి సీజన్లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని వెల్లడించింది. మార్చి వరకు వాతావరణ పరిస్థితులు, పలు అంశాలను విశ్లేషించిన తర్వాత ఈ విషయాన్ని వెల్లడించింది. జూన్ నుంచి సెప్టెంబరు మధ్యకాలంలో దేశంలో సగటున 868.6 మి.మీ వర్షం కురుస్తుందని అంచనా వేస్తోంది. నైరుతి సీజన్ నెమ్మదిగా ప్రారంభమైనా మధ్యలో వర్షాలు వేగం పుంజుకోనున్నాయని పేర్కొంది. పశ్చిమ, దక్షిణ భారతదేశంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణతోపాటు మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటకలలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ చెప్పింది.

## పశ్చిమ బెంగాల్ అల్లర్ల వెనుక బంగ్లాదేశీయుల ప్రమేయం?



కోల్‌కతా: వక్ఫ్ (సవరణ) చట్టం అమలుకు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్లో జరుగుతున్న హింసాత్మక నిరసనల వెనుక బంగ్లాదేశీయుల ప్రమేయం ఉందొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బంగ్లా సరిహద్దుల్లోని ముర్షీదాబాద్‌లో వారం రోజులుగా హింసాత్మక పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. వీటిని అదుపు చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. అయితే.. దీని వెనక పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌కు చెందిన వారి ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలోని జాతీయ రహదారి 12పై ఒక వర్గానికి చెందిన సమూహం పోలీసులపై రాళ్లదాడికి ప్రయత్నించగా.. మరోవైపు, దూలియన్, షంషేర్‌గంజ్, సుతీల్లో కొందరు విధ్వంసానికి పాల్పడ్డారు. అయితే.. ఈ ప్రాంతం అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలో ఉండడంతో ఇతర ప్రాంతాలు లేదా పొరుగు దేశం బంగ్లాదేశ్‌కు చెందిన వారు రాష్ట్రంలోకి ప్రవేశించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు మీడియా కథనాలు ప్రచురించింది. రాళ్ల దాడి చేసిన వారు ఎక్కువగా 20 ఏళ్ల లోపు వారేనని ఎమ్మెల్యే మనిరుల్ ఇస్లాం మీడియాకు తెలిపారు. కానీ, తానెప్పుడూ వారిని చూడలేదని పేర్కొన్నారు.

దీనిపై సీనియర్ పోలీసు అధికారి ఒకరు మాట్లాడుతూ అల్లర్లు జరుగుతున్న ప్రాంతం సరిహద్దుకు సమీపంలో ఉంటుంది కాబట్టి, అస్థిర పరిస్థితుల దృష్ట్యా ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణిస్తున్నాం. బయటి వ్యక్తులు ఈ ప్రాంతంలోకి ప్రవేశించారనడంలో ఎలాంటి సందేహం లేదు. అది ఇతర జిల్లా లేదా పొరుగు దేశం నుంచి అయినా కావొచ్చు. ఈ అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. త్వరలోనే వాస్తవాలేంటో బయట పెడతామని పేర్కొన్నారు.

ఉగ్రవాద సంస్థలు యువకులను ఈ హింసలో భాగం చేశాయని కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు మీడియాకు సమాచారం అందించాయి. జాతీయ భద్రతకు సంబంధించిన అంశం కావడంతో పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపాయి. కాగా.. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా ముర్షీదాబాద్‌లో గత వారం నుంచి నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. మాల్దా, ముర్షీదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. నిరసనలు ఉద్రిక్తంగా మారడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు సహా పలువురికి గాయాలయ్యాయి. ఈ కేసులో ఇప్పటి వరకు 200 మందికి పైగా అరెస్టు చేశారు.



# చైనాలో కార్చిచ్చు

***మంటలు ఆర్పేందుకు రంగంలోకి 3వేలమంది***

చైనాలో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది. ఉత్తర చైనాలోని షాంగ్జీ ప్రావిన్స్ లింగ్చెన్ కౌంటీలో మంగళవారం కార్చిచ్చు చెలరేగింది. దీంతో మంటలను అదుపుచేసేందుకు 3వేలమందికి పైగా సిబ్బందిని రంగంలోకి దించినట్టు అధికారులు వెల్లడించారు. గత శనివారం పొరుగునున్న హుగువాన్ కౌంటీలో చెలరేగిన ఈ కార్చిచ్చు.. ఆదివారం బలమైన గాలుల కారణంగా లింగ్చువాన్ లియుక్వాన్ టౌన్‌షిప్ వరకు వ్యాపించిందని స్థానిక అధికారులు వెల్లడించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. పెద్దఎత్తున ఎగసిపడుతోన్న మంటల్ని అదుపు చేసేందుకు ఐదు హెలికాప్టర్లను రంగంలోకి దించారు. మరోవైపు, ఇప్పటివరకు లింగ్చువాన్ నుంచి 266మందిని ఖాళీ చేయించారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. కార్చిచ్చును అదుపు చేసేందుకు పెద్దఎత్తున సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ.. బలమైన గాలులు వీయడం, సంక్లిష్టమైన భూభాగం, దట్టమైన మండే స్వభావం కలిగిన వృక్ష సంపద వంటివి సవాల్‌గా మారుతున్నాయని అధికారులు తెలిపారు.

# టాయిలెట్‌లో చిక్కుకున్న పాసింజర్

**బోయింగ్‌పై 3.4 మిలియన్ డాలర్ల భారం**




వైమానికరంగ దిగ్గజం బోయింగ్ విమానాల్లో తరచుగా సాంకేతిక, ఇతర సమస్యలు ఎదురవుతుండడంతో ఆ సంస్థ పలు ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో బోయింగుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల బోయింగ్ విమానం బాత్రూంలో చిక్కుకుపోయిన ఓ ప్రయాణికుడు ఆ డోర్ తెరవడానికి తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో.. చివరికి ఆ విమానాన్ని పైలట్లు దారి మళ్లించాల్సి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించిన వార్తలు బయటకు రావడంతో అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ రంగంలోకి దిగింది.

బోయింగ్ పేరుతో రిజిస్టర్ అయిన దాదాపు 2612 బోయింగ్ విమానాల ప్రయాణ యోగ్యతపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ విమానయాన సంస్థను ప్రశ్నిస్తూ నోటీసులు జారీ చేసింది. విమానంలోని గొళ్లెం డిజైన్ సరిగ్గా లేకపోవడం వల్లే ప్రయాణికుడు బాత్రూమ్ తలుపులు తెరవలేకపోయాడని.. ఇటువంటి సమస్యలను నివారించడానికి బోయింగ్ అన్ని విమానాల్లోని గొళ్లాలను మార్చాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై స్పందించడానికి సంస్థలోని వాటాదారులకు మే 27వరకు గడువు ఇస్తున్నట్లు పేర్కొంది. అయితే ఎస్ఏఏ చెప్పినట్లు చేస్తే.. బోయింగుకు 3.4 మిలియన్ డాలర్ల భారం పడుతుందని అంచనా. అయితే విమానాలలోని బాత్రూముల్లో సమస్యలవల్ల విమానాలను మళ్లించడం ఇదే మొదటిసారి కాదు. గత నెలలో ఎయిర్ ఇండియా విమానంలోనూ ఇటువంటి సమస్య తలెత్తింది. ఓ ప్రయాణికుడు విమానంలోని బాత్రూములో బ్యాగులు, దుస్తులు ఫ్లష్ చేయడంతో అవి పని చేయకుండా ఆగిపోయాయి. దీంతో విమానం అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది.

# చైనాపై అమెరికా అత్యాధునిక సైబర్ దాడి

**ఆరోపించిన బీజింగ్**



అమెరికాలోని నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ సిబ్బంది తమ దేశంలో సైబర్ దాడులు చేసినట్లు చైనాలోని హార్బిన్ నగర పోలీసులు ఆరోపించారు. ఫిబ్రవరిలో జరిగిన 9వ ఆసియాన్ వింటర్ గేమ్స్ సందర్భంగా ఇవి జరిగినట్లు వెల్లడించారు. ముగ్గురు ఎన్ఎస్ఏ ఏజెంట్ల పేర్లను కూడా ఈసందర్భంగా వాంటెడ్ లిస్ట్‌లో చేర్చింది. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, వర్జీనియా టెక్ సంస్థలు కూడా దీనిలో భాగమైనట్లు తమ దర్యాప్తులో తేలిందని ఆరోపించారు. ఇవి ఏరకంగా దాడుల్లో భాగమయ్యాయో మాత్రం వెల్లడించలేదు. నిందితుల్లో అమెరికాకు చెందిన కేథరిన్ ఎ విల్సన్, రాబర్ట్ జే స్నెలింగ్, స్టీఫెన్ డబ్ల్యు జాన్సన్లు ఉన్నట్లు పేర్కొంది. వీరు చైనాలోని కీలకమైన మౌలిక వసతులు, సంస్థలే లక్ష్యంగా దాడి చేశారని.. బాధితుల్లో హువాకే కూడా ఉన్నట్లు పేర్కొంది. ఈమేరకు చైనా పత్రిక గ్లోబల్ టైమ్స్ కథనం వెల్లడించింది.

ఏప్రిల్లో చైనాకు చెందిన నేషనల్ కంప్యూటర్ వైరస్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్, నేషనల్ ఎమర్జెన్సీ ల్యాబొరేటరీ ఫర్ కంప్యూటర్ వైరస్ ప్రివెన్షన్ టెక్నాలజీ ఓ రిపోర్టు జారీ చేశాయి. 9వ ఆసియా వింటర్ గేమ్స్‌ను సైబర్ దాడుల ద్వారా దెబ్బతీయాలని కొన్ని విదేశీ శక్తులు ప్రయత్నించినట్టు దీనిలో పేర్కొంది. కీలక మౌలిక వసతులపై దాడి చేసి గందరగోళం సృష్టించి డేటాను అపహరించేందుకు యత్నించినట్టు వెల్లడించింది. తాము పరిశీలించిన డేటాను బట్టి 63.24శాతం దాడులు అమెరికా కేంద్రంగానే జరిగినట్లు వెల్లడించింది. అమెరికాలోని ఎన్ఎస్ఏ ఆఫీస్‌లోని ఎస్32 కోడ్‌నేమ్‌తో సంస్థ దీన్ని చేపట్టినట్లు పేర్కొంది. ఇది సిగ్నల్ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్‌కు చెందిన విభాగంగా తెలిపింది. బీజింగ్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం మాత్రం ఈ ఆరోపణలపై స్పందించలేదు. అమెరికా-చైనాల మధ్య తీవ్రమైన వాణిజ్యం యుద్ధం నెలకొన్నవేళ ఈ ఆరోపణలు వెలుగు చూడటం విశేషం. ఇప్పటికే తమ ప్రజలకు ఇరుదేశాలు ట్రావెల్ వార్నింగులు కూడా జారీచేశాయి. దీంతోపాటు అమెరికా చిత్రాలకు తమ దేశంలోకి అనుమతి లేదని చైనా వెల్లడించిన విషయం తెలిసిందే.

# బోయింగ్ విమానాల డెలివరీలు తీసుకోవద్దు

**చైనా ఆదేశాలు.. అమెరికాకు షాక్**




అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇప్పటికే బీజింగ్ అరుదైన ఖనిజాలు, మాగ్నెట్ల ఎగుమతులను నిలిపివేసి వాషింగ్టన్‌ను దెబ్బకొట్టగా.. తాజాగా మరో షాక్ ఇచ్చింది. అమెరికా వైమానికరంగ దిగ్గజమైన బోయింగ్‌నుంచి ఎటువంటి డెలివరీలు స్వీకరించవద్దని స్వదేశీ విమానయాన సంస్థలను ఆదేశించింది. ఈ విషయాన్ని బ్లూంబర్గ్ కథనంలో వెల్లడించింది. అదే సమయంలో వైమానికరంగంలో వినియోగించే విడిభాగాలను అమెరికానుంచి కొనుగోళ్లు చేయవద్దని సూచించింది. అమెరికా వస్తువులపై 125 సుంకాలను విధిస్తూ ఇటీవల ఓ ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలో ఆ దేశం నుంచి విమానాల విడిభాగాలను దిగుమతి చేసుకోవద్దని పలు సంస్థలకు సూచించింది. ఈ నిర్ణయంతో బోయింగ్ విమానాల నిర్వహణ కూడా చైనా సంస్థలకు భారంగా మారనుంది. అదే సమయంలో ఇప్పటికే బోయింగ్ నుంచి విమానాలను లీజుకు తీసుకొని నిర్వహిస్తున్న సంస్థలను ఆదుకొనే దిశగా చైనా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది.

చైనా-అమెరికా వాణిజ్య యుద్ధం దెబ్బకు బోయింగ్ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇప్పటికే ఆ సంస్థ గత కొన్నేళ్లుగా తీవ్ర నష్టాల్లో కొనసాగుతోంది. ఆ సంస్థకు చైనా అతిపెద్ద మార్కెట్‌గా నిలిచింది. రానున్న 20 ఏళ్లలో ప్రపంచ విమానాల మార్కెట్లో 20శాతం వాటా చైనాదే అన్న అంచనాలున్నాయి. ఒక్క 2018లోనే 25శాతం బోయింగ్ విమానాలను బీజింగ్ సంస్థలు కొనుగోలు చేశాయి. కానీ, వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా గత కొన్నేళ్లుగా చైనానుంచి ఎటువంటి కొత్త ఆర్డర్లు బోయింగుకు లభించలేదు.

అమెరికా చైనా వస్తువులపై 145 శాతం సుంకం విధించగా.. డ్రాగన్ కూడా అంతే వేగంగా దూకుడు ప్రదర్శించింది. అగ్రరాజ్యం వస్తువులపై 125 శాతం సుంకాలు విధించింది. దీంతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరుగుతోన్న ట్రేడ్ వార్ ఎక్కడివరకు వెళ్తుందోనన్న ఆందోళన నెలకొంది. ట్రంప్ టారిఫ్‌లపై చైనా ప్రతిఘటించడంతో అమెరికాలో ఇతర దేశాల వస్తువులతో పోలిస్తే.. చైనా దిగుమతి వస్తువుల రేట్లు చాలా ఎక్కువగా ఉండనున్నాయి. ప్రతిఘటించని దేశాలకు 90 రోజుల విరామం ఇచ్చిన సంగతి తెలిసిందే.

# విలువలు కోల్పోతే విడాకులే

***- బిల్‌గేట్స్‌తో వేరుపడటంపై మెలిండా***



మెలిండా గేట్స్‌తో విడాకులు అత్యంత బాధాకరమైన విషయమని ఇటీవల మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు బిల్‌గేట్స్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై తాజాగా మెలిండా ఫ్రెంచ్ గేట్స్ స్పందించారు. పరిస్థితులు అలా ఉన్నందునే తాము విడిపోయామని వ్యాఖ్యానించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గేట్స్ మాటలపై అడిగిన ప్రశ్నకు ఆమె ఈవిధంగా బదులిచ్చారు. 'మీ బంధాన్ని కాపాడుకోవడానికి కావాల్సిన విలువలను మీరు నిలబెట్టుకోలేకపోతే.. విడాకులు అవసరమే' అని మెలిండా పేర్కొన్నారు. బిల్‌గేట్స్ చేసిన వ్యాఖ్యలపై స్పందించేందుకు ఆమె నిరాకరించారు. విడిపోవడం అనేది కష్టమైన విషయమని.. ఆ సమయంలో ఎంతో భయాందోళనకు గురయ్యానని మెలిండా తెలిపారు. అయితే, ఆ తర్వాత తన జీవితం ఆనందంగా సాగిపోతోందని చెప్పారు. 'సోర్స్ కోడ్' పేరిట గేట్స్ ఇటీవల ఒక పుస్తకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి ఓ టీవీ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. మెలిండాతో విడాకులు చాలా బాధాకరమైనవిగా గేట్స్ అభివర్ణించారు.

మూడు దశాబ్దాల వివాహ బంధానికి స్వస్తి పలుకుతూ బిల్‌గేట్స్ -మెలిండా దంపతులు 2021లో విడాకులు తీసుకున్నారు. వీరికి 20 ఏళ్లకు పైబడిన ముగ్గురు పిల్లలున్నారు. మైక్రోసాఫ్ట్ అధినేతలుగానే కాకుండా పలు ధార్మిక కార్యక్రమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఈ జంట విశేష ఆదరణ పొందారు. విడిపోవడానికి దారితీసిన కారణాలను ఈ జంట చెప్పలేదు. అయితే, లైంగిక వేధింపుల కేసులో నేరస్థుడైన జెఫ్రీతో గేట్స్ సంబంధాలు నచ్చని మెలిండా ఆయననుంచి విడాకులు తీసుకున్నట్టు ప్రముఖ పత్రిక వాల్ స్ట్రీట్ జర్నల్ అప్పట్లో ఓ కథనంలో పేర్కొంది.

# పాక్‌పై మళ్లీ బలోచ్ రెబెల్స్ పంజా

**- దాడిని ఖండించిన అధ్యక్షుడు జర్దారీ**

**- ఉగ్రవాదులపై యుద్ధం ఆగదని హెచ్చరిక**



భద్రతా బలగాలను తీసుకెళ్తున్న వాహనమే లక్ష్యంగా మంగళవారం పాకిస్థాన్‌లో దాడి జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు ముగ్గురు భద్రతాధికారులు మరణించగా.. మరో 18మంది గాయపడినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో వాయువ్య పాకిస్థాన్లో ఇద్దరు పోలియో వర్కర్లను కిడ్నాప్ చేశారు. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని మస్తంగ్ ప్రాంతంలో భద్రతా సిబ్బంది వాహనంపై తొలిసారి దాడి జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రింద్ వెల్లడించారు. దీనిలో ది బలోచిస్థాన్ కానిస్టేబుళ్ల బృందం ఉన్నట్టు పేర్కొన్నారు. ఈ బృందం కలత్‌నుంచి తిరిగివస్తుండగా వేర్పాటువాదులు గురిపెట్టినట్టు వెల్లడించారు. ఈ దాడికి ఐఈడీని వాడినట్టు అనుమానిస్తున్నారు. ఇప్పటి వరకు ఏ గ్రూపు ఈ దాడికి బాధ్యత వహించలేదు. దాడి జరిగిన సమయంలో వాహనంలో 40మంది పోలీసులు ఉన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని క్వెటాకు తరలించగా.. స్వల్పగాయాలతో బయటపడిన వారిని స్థానిక వైద్యశాలలో చేర్చారు. ఈ దాడిని పాక్ అధ్యక్షుడు జర్దారీ, ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఖండించారు. ఉగ్రవాదులపై యుద్ధం ఆగదని ఈ సందర్భంగా షరీఫ్ వెల్లడించారు.

గత నెలలోనే బలోచిస్థాన్‌లో భద్రతా దళాలను తరలిస్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలునే వేర్పాటువాదులు హైజాక్ చేశారు. బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వతప్రాంతం క్వెట్టానుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా మిలిటెంట్లు దాడికి తెగబడ్డారు. ఈ రైలుమార్గంలో 17 సొరంగాలు ఉండగా.. 8వ సొరంగం వద్ద మిలిటెంట్లు ట్రాకును పేల్చి జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ఆ తర్వాత రైలును చుట్టుముట్టి భారీస్థాయిలో కాల్పులు జరిపారు. ఈసందర్భంగా వారు దాదాపు 182మంది బందీలను పట్టుకోవడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కొన్ని గంటల పాటు పాక్ దళాలు శ్రమించి చివరికి రైలును స్వాధీనం చేసుకొన్నారు.

పాకిస్థాన్లోని దాదాపు 44 శాతం భూభాగం తన సొంతమైన బలోచిస్థాన్ ప్రావిన్సులో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. వీటి ఆదాయం పాక్ ఖజానా నింపుతోంది. కోటిన్నర జనాభా గల ఈ పర్వత రాష్ట్రంలో మాత్రం అత్యధిక పేదరికం ఉంది. ప్రత్యేక దేశంగా ఏర్పడాలని ఇక్కడి ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పోరాడుతున్నారు.

చైతన్యరథం



## బంగ్లాదేశ్‌లో భారత పర్యటన ఖరారు

**- పూర్తి షెడ్యూల్ ఇదే..!**

ఈ ఏడాది ఆగస్టులో బంగ్లాదేశ్‌తో జరగనున్న వైట్ బాల్ సిరీస్‌ను బీసీసీఐ మంగళవారం ప్రకటించింది. ఇరు దేశాల మధ్య ఈ సిరీస్ ఆగస్టు 17 నుంచి ప్రారంభం కానుంది. ఈ ఏడాది ఆగస్టులో భారత క్రికెట్ జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటించనుంది. ఈ టూర్‌లో టీమిండియా మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. మీర్పూర్, చిట్టగాంగ్ వేదికల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ పర్యటన ఆగస్టు 17న ప్రారంభమై ఆగస్టు 31న ముగుస్తుంది. ఈ పర్యటన ఆగస్టు 17, 20, 23 తేదీల్లో వన్డే సిరీస్‌తో ప్రారంభమవుతుంది. ఆగస్టు 26, 29, 31 తేదీల్లో టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు జరుగుతాయి.

**రెండు జట్ల మధ్య పూర్తి షెడ్యూల్ ఇదే..**

**వన్డే షెడ్యూల్ ఇలా..**

*మొదటి వన్డే - ఆగస్టు 17 (మీర్పూర్)*
*రెండవ వన్డే - ఆగస్టు 20 (మీర్పూర్)*
*మూడో వన్డే - ఆగస్టు 23 (చిట్టగాంగ్)*

**టీ20 షెడ్యూల్ ఇలా..**

*మొదటి టీ20 మ్యాచ్ - ఆగస్టు 26 (చిట్టగాంగ్)*
*రెండో టీ20 మ్యాచ్ - 29 ఆగస్టు (మీర్పూర్)*
*మూడో టీ20 మ్యాచ్ - ఆగస్టు 31 (మీర్పూర్)*

ప్రస్తుతం భారత క్రికెటర్లంతా ఐపీఎస్ 2025తో చాలా బిజీగా ఉన్నారు. ఈ ఏడాది ఏపీఎల్ మే 25న ముగియనుండగా.. అనంతరం భారత జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. జూన్, జులై, ఆగస్టు నెలల్లో ఇంగ్లాండ్ తో భారత్ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ ఆగస్టు 4న ముగుస్తుంది. ఈ సిరీస్ తర్వాత్ భారత్ బంగ్లాదేశ్‌లో పర్యటించనుంది.

**ఇంగ్లండ్‌లో భారత్ షెడ్యూల్ ఇలా..**

*తొలి టెస్టు- జూన్ 20-24*
*రెండో టెస్టు -జులై 2-6*
*మూడో టెస్టు -జులై 10-14*
*నాలుగో టెస్టు -జులై 23-27*
*ఐదో టెస్టు -జులై 31-ఆగస్టు 4*

భారత్ బంగ్లాదేశ్ పర్యటన అనంతరం సెప్టెంబర్ నెలలో ఖాళీగా ఉండి అక్టోబర్ 2 నుంచి వెస్టిండీస్‌తో స్వదేశంలో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. అనంతరం నవంబర్-డిసెంబర్‌లో దక్షిణాఫ్రికాతో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది.

**వెస్టిండీస్ సిరీస్ షెడ్యూల్ ఇలా..**

*తొలి టెస్టు-అక్టోబర్ 2-6 (అహ్మదాబాద్)*
*రెండో టెస్టు - అక్టోబర్ 10-14(కోల్‌కతా)*
*భారత్ లో దక్షిణాఫ్రికా పర్యటన షెడ్యూల్ ఇలా..*
*తొలి టెస్టు-నవంబర్ 14-18(ఢిల్లీ)*
*రెండో టెస్టు -నవంబర్ 22-26(గౌహతి)*
*సౌతాఫ్రికాతో వన్డేలు ఇలా..*
*తొలి వన్డే -నవంబర్ 30(రాంచీ)*
*రెండో వన్డే-డిసెంబర్ 3(రాయ్ పూర్)*
*మూడో వన్డే -డిసెంబర్ 6(వైజాగ్)*
*సౌతాఫ్రికాతో టీ20 మ్యాచ్ లు ఇలా..*
*తొలి టీ20-డిసెంబర్ 9(కటక్)*
*రెండో టీ20 -డిసెంబర్ 11(చండీగఢ్)*
*మూడో టీ20 -డిసెంబర్ 14 (ధర్మశాల)*
*నాలుగో టీ20 -డిసెంబర్ 17(లక్నో)*
*ఐదో టీ20 -డిసెంబర్ 19(అహ్మదాబాద్)*

రెండు స్వదేశీ సిరీస్‌ల మధ్య టీమిండియా ఆస్ట్రేలియాలో 3 వన్డేలు , 5 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లను ఆడుతుంది. ఈ నెల ప్రారంభంలో క్రికెట్ ఆస్ట్రేలియా సిరీస్ షెడ్యూల్‌ను ప్రకటించింది, అక్టోబర్ 19 నుంచి వన్డేలు, అక్టోబర్ 29 నుంచి టీ20లు ప్రారంభమవుతాయి.

**ఆస్ట్రేలియాతో భారత పర్యటన ఇలా..**

*తొలి వన్డే -అక్టోబర్ 19(పెర్త్)*
*రెండో వన్డే -అక్టోబర్ 23(అడిలైడ్)*
*మూడో వన్డే -అక్టోబర్ 25(సిడ్నీ)*
*టీ20 షెడ్యూల్ ఇలా..*
*తొలి టీ20 -అక్టోబర్ 29(కాన్‌బెర్రా)*
*రెండో టీ20-అక్టోబర్ 31(మెల్బోర్న్)*
*మూడో టీ20 -నవంబర్ 2(హోబర్ట్)*
*నాలుగో టీ20 -నవంబర్ 6(గోల్డ్ కోస్ట్)*
*ఐదో టీ20 -నవంబర్ 8(బ్రిస్బేన్)*

### రఫ్ఫాడించిన చాహల్, మార్కో..

# కేకేఆర్‌పై పంజాబ్ విజయం!





ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ మరో విజయాన్ని నమోదు చేసింది. మంగళవారం ముల్లాన్‌పూర్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో ఉత్కంఠగా సాగిన లో-స్కోరింగ్ గేమ్‌లో పంజాబ్ కింగ్స్ 16 పరుగుల తేడాతో విజయం సాధించింది. యుజ్వేంద్ర చాహల్, మార్కో జాన్సెన్ సంచలన బౌలింగ్‌తో పంజాబ్ కింగ్స్ చారిత్రాత్మక విజయాన్నందుకుంది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 15.3 ఓవర్లలో 111 పరుగులకే కుప్పకూలింది. ప్రియాంశ్ ఆర్య(12 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22), ప్రభ్‌సిమ్రాన్ సింగ్(15 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30) టాప్ స్కోరర్లుగా నిలిచారు. కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా(3/25) మూడు వికెట్లు తీయగా.. సునీల్ నరైన్2/14), వరుణ్ చక్రవర్తి(2/21) రెండేసి వికెట్లు పడగొట్టారు. వైభవ్ అరోరా, అన్రిచ్ నోర్జ్ తలో వికెట్ పడగొట్టారు.

అనంతరం కేకేఆర్ 15.1 ఓవర్లలో 95 పరుగులు చేసింది. అంగ్‌క్రిష్ రఘువంశీ(28 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 37), ఆండ్రీ రస్సెల్(11 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 17 ) టాప్ స్కోరర్లుగా నిలిచారు. పంజాబ్ బౌలర్లలో(4/28) నాలుగు వికెట్లు తీయగా.. మార్కో జాన్సెన్(3/17)మూడు వికెట్లు పడగొట్టాడు. గ్జేవియర్ బార్ట్‌లెట్, గ్లేన్ మ్యాక్స్‌వెల్ తలో వికెట్ తీసారు.

**చరిత్ర సృష్టించిన పంజాబ్ కింగ్స్..**

ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ చరిత్ర సృష్టించింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యల్ప స్కోర్‌ను డిఫెండ్ చేసుకున్న జట్టుగా నిలిచింది. ఈ క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్ పేరిట ఉన్న(116/9-2009) రికార్డ్‌ను పంజాబ్ కింగ్స్(111) అధిగమించింది.

యుజ్వేంద్ర చాహల్ సంచలన బౌలింగ్‌తో మ్యాచ్‌ను పంజాబ్ వైపు మలుపు తిప్పాడు. నిలకడగా ఆడుతున్న అజింక్యా రహానే(17)ను ఔట్ చేసి 55 పరుగుల భాగస్వామ్యాన్ని విడదీసిన చాహల్.. దూకుడుగా ఆడిన రఘువంశీని కూడా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత ఒకే ఓవర్‌లో వరుస బంతుల్లో డేంజరస్ ప్లేయర్ రింకూ సింగ్(2)తో పాటు రమణ్‌దీప్ సింగ్(0)లను ఔట్ చేసి కేకేఆర్ పతనాన్ని శాసించాడు. చివర్లో భారీ షాట్లు ఆడిన రస్సెల్‌ను ఔట్ చేసి మార్కో జాన్సెన్ అన్‌సంగ్ హీరోగా నిలిచాడు.

లక్షచేధనలో కేకేఆర్‌కు శుభారంభం దక్కలేదు. వరుస ఓవర్లలో ఓపెనర్లు క్వింటన్ డికాక్(2), సునీల్ నరైన్(5) పెవిలియన్ చేరారు. దాంతో 7 పరుగులకే కేకేఆర్ 2 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో అంగ్‌క్రిష్ రఘువంశీతో కలిసి అజింక్యా రహానే(17) ఆచితూచి ఆడాడు. రహానే స్లోగా ఆడినా రఘువంశీ బౌండరీలు బాదాడు. 55 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని చాహల్ విడదీసాడు. రహానే(17)ను ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. అయితే ఈ నిర్ణయాన్ని రహానే సవాల్ చేయకుండా వెనుదిరిగాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడుతున్న రఘువంశీని చాహల్ తన మరుసటి ఓవర్‌లో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు.

**చెలరేగిన జాన్సెన్..**

వెంకటేశ్ అయ్యర్(7)ను మ్యాక్స్‌వెల్ ఎల్బీగా ఔట్ చేయగా.. రింకూ సింగ్‌ను చాహల్ స్టంపౌట్ చేశాడు. ఆ మరుసటి బంతికే రమణ్‌దీప్ సింగ్(0) గోల్డెన్ డకౌట్ అవ్వడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. హర్షిత్ రాణాను మార్కో జాన్సెన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో కేకేఆర్ ఓటమి ఖాయమని అంతా భావించారు. కానీ రస్సెల్.. చాహల్ బౌలింగ్‌లో రెండు భారీ సిక్సర్లతో పాటు ఓ బౌండరీ బాది మ్యాచ్‌ను తమవైపు తిప్పుకున్నాడు. అయితే వైభవ్ అరోరాను 9వ వికెట్‌గా అర్ష్‌దీప్ సింగ్ పెవిలియన్ చేర్చగా.. ఒత్తిడికి గురైన రస్సెల్.. జాన్సెన్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో గెలవాల్సిన మ్యాచ్‌లో కేకేఆర్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

**చెలరేగిన ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్**

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్.. ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు దూకుడుగానే ప్రారంభించారు. స్లో వికెట్‌పై ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ భారీ షాట్లతో చెలరేగారు. అయితే ప్రియాన్ష్ ఆర్యను హర్షిత్ రాణా క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 39 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్(0)ను కూడా హర్షిత్ రాణా క్యాచ్ ఔట్ చేశాడు. ఆ మరుసటి ఓవర్‌లో జోష్ ఇంగ్లిస్(2)ను వరుణ్ చక్రవర్తి బౌల్డ్ చేయగా.. హర్షిత్ రాణా తన మరుసటి ఓవర్‌లో దూకుడుగా ఆడుతున్న ప్రభ్‌సిమ్రాన్ సింగ్(30)ను క్యాచ్ ఔట్ చేశాడు.

హర్షిత్ రాణా తీసిన మూడు వికెట్ల క్యాచ్‌లను రమణ్‌దీప్ సింగ్ అందుకోవడం విశేషం. దాంతో పవర్ ప్లేలోనే పంజాబ్ 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అనంతరం నెహాల్ వధేరా(10)ను అన్రిచ్ నోర్జ్ ఔట్ చేయగా.. పంజాబ్ వరుసగా వికెట్లు కోల్పోయింది. గ్లేన్ మ్యాక్స్‌వెల్(7)ను వరుణ్ చక్రవర్తి క్లీన్ బౌల్డ్ చేయగా.. సుయాన్ష్ షెడ్గే(4), మార్కో జాన్సెన్(1)లను సునీల్ నరైన్ ఒకే ఓవర్‌లో పెవిలియన్ చేర్చాడు. ఆచితూచి ఆడిన శశాంక్ సింగ్(18) పంజాబ్ కింగ్స్ జట్టు స్కోర్‌ను 100 పరుగులు ధాటించాడు. అయితే అతన్ని వైభవ్ అరోరా వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. అదే ఓవర్‌లో గ్జేవియర్ బార్ట్‌లెట్(11) రనౌటవ్వడంతో పంజాబ్ ఇన్నింగ్స్ ముగిసింది.

**టాప్-4లో పంజాబ్..**

ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ తిరిగిన టాప్-4లో అడుగుపెట్టింది. మొత్తం 6 మ్యాచ్‌ల్లో పంజాబ్ 4 విజయాలు సాధించింది. గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, ఆర్‌సీబీ కూడా నాలుగేసి విజయాలతో టాప్-3లో కొనసాగుతున్నాయి. ఈ ఓటమితో కేకేఆర్ 6వ స్థానాన్ని పడిపోయింది. ఆ జట్టు 7 మ్యాచ్‌ల్లో మూడు విజయాలు సాధించింది.

# శ్రేయస్ అయ్యర్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ మార్చి 2025కి ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డును గెలుచుకున్నాడు. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) మంగళవారం ప్రకటించింది. న్యూజిలాండ్‌కు చెందిన జాకబ్ డఫీ, రచిన్ రవీంద్రలను అధిగమించి శ్రేయస్ అయ్యర్ ఈ ఘనతను సాధించాడు. గత కొంతకాలంగా శ్రేయస్ అయ్యర్ నిలకడగా బ్యాట్‌తో పరుగులు సాధిస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణించిన శ్రేయస్ అయ్యర్.. ఐపీఎల్ లో కూడా అద్భుతాలు చేస్తున్నాడు.

తన ప్రతిభను చూపించిన శ్రేయస్ అయ్యర్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్ తరపున శ్రేయస్ అయ్యర్ 243 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. దుబాయ్, పాకిస్థాన్ లో జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్ విజయం సాధించడంలో శ్రేయస్ అయ్యర్ కీలక పాత్ర పోషించాడు. శ్రేయస్ అయ్యర్ కంటే ముందు శుభ్‌మన్ గిల్ ఫిబ్రవరిలో ఈ అవార్డును గెలుచుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోపీలో మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ భారత్ తరపున అనేక మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు.

శ్రేయస్ అయ్యర్ ఏమన్నాడంటే..?

మార్చి నెలలో ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ గా ఎంపికైన శ్రేయస్ అయ్యర్ సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ఈ అవార్డుకు, తన విజయానికి దోహదపడినందుకు తన సహచరులు, కోచ్‌లు, సహాయక సిబ్బందికి శ్రేయస్ అయ్యర్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ, "మార్చి నెలలో ఐసీసీ ప్లేయక్ ఆఫ్ ది మంత్ గా ఎంపిక కావడం నాకు నిజంగా గౌరవంగా ఉంది. ఈ గుర్తింపు చాలా ప్రత్యేకమైనది, ముఖ్యంగా మనం ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న నెలలో - ఈ క్షణం నేను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాను." అని శ్రేయస్ అయ్యర్ అన్నాడు.

ఇంత పెద్ద వేదికపై భారత్ విజయానికి తోడ్పడటం ప్రతి క్రికెటర్ కల అని శ్రేయస్ అయ్యర్ అన్నాడు. మార్చిలో జరిగిన మూడు మ్యాచ్ ల్లో శ్రేయస్ అయ్యర్ 57.33 సగటుతో, 77.47 మోస్తరు స్ట్రైక్ రేట్ తో 172 పరుగులు చేశాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ రెండో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. రచిన్ రవీంద్ర కంటే కేవలం 20 పరుగులు వెనుకబడి ఉన్నాడు.





# శంకర్ నాయర్.. గొప్ప దేశభక్తుడు

ప్రధాని నరేంద్ర మోదీకి బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం అక్షయ్ 'కేసరి చాప్టర్ 2'తో పలకరించడానికి సిద్ధంగా ఉన్న విషయం తెలిసిందే. ఇందులో ఆయన శంకర్‌నాయర్ పాత్రలో నటించారు. జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన న్యాయవాదిగా కనిపించను న్నారు. తాజాగా హరియాణా పర్యటనలో మోదీ తన స్పీచ్‌లో శంకర్ నాయర్ గురించి ప్రస్తావించారు. ఆయన గురించి అందరూ తప్పక తెలుసుకోవాలని కోరారు. దీనికి సంబంధించిన వీడియోను అక్షయ్ పోస్ట్ చేశారు. ఆ వీడియోలో మోదీ మాట్లాడుతూ.. "శంకర్ చాలా గొప్ప వ్యక్తి. మీలో చాలామంది ఆయన పేరును కూడా విని ఉండరు. కానీ, ఇప్పుడు వింటారు. ఆయన గొప్ప విలువలు కలిగిన న్యాయవాది. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గళం విప్పారు. జలియన్ వాలాబాగ్ ఊచకోతపై బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వాదించారు. ఆ ప్రభుత్వపు పునాదులను కదిలించారు" అని గుర్తుచేశారు. దీన్ని పోస్ట్ చేసిన అక్షయ్.. "శంకర్ నాయర్‌లాంటి గొప్ప వ్యక్తి గురించి మాట్లాడినందుకు ధన్యవాదాలు మోదీజీ. మన కోసం ధైర్యంగా పోరాడిన ఎంతోమందిని గౌరవించడం మన ధర్మం. ముఖ్యంగా యువతరం వీరిని గుర్తు పెట్టుకోవాలి. అలాంటి వారిని గుర్తుచేసేందుకు చేసిన ప్రయత్నమే 'కేసరి చాప్టర్ 2" అని తెలిపారు. కరణ్ సింగ్ త్యాగి దర్శకత్వం వహించిన 'కేసరి చాప్టర్ 2' ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకురానుంది.

## బ్లో అప్


ఈషా రెబ్బా



# వెకేషన్ నుంచి వచ్చేసిన మహేశ్

ప్రస్తుతం సినీ ప్రియులంతా ఎదురుచూస్తోన్న ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబి29. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న సినిమా ప్రస్తుతం సెట్స్‌పై ఉంది. ఇటీవలే ఓ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. దీని తర్వాత టీమ్ విరామం తీసుకుంది. మహేశ్, రాజమౌళి ఇద్దరూ విదేశాలకు వెళ్లారు. అలాగే ప్రియాంక కూడా ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. తాజాగా మహేశ్ బాబు ఇటలీ వెకేషన్‌నుంచి తిరిగి వచ్చారు. కుటుంబంతో కలిసి రోమ్‌కు వెళ్లిన ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నారు. రాజమౌళి కూడా ఇటీవలే 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్ డాక్యుమెంటరీ ప్రచారం కోసం కుటుంబసమేతంగా జపాన్ వెళ్లారు. ఆయన కూడా వచ్చాక సినిమా మరో షెడ్యూల్ ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే ఒడిశాలో ఓ షెడ్యూల్ పూర్తిచేసుకొంది. సిమిలిగుడ సమీపంలోని మాలి, పుట్సేల్, బాల్డ ప్రాంతాల్లో ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. మహేశ్‌తో పాటు పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంకా చోప్రా తదితరులు ఈ షూటింగ్‌లో పాల్గొన్నారు.

# యూఐ.. ఓటీటీలో ఎప్పుడు!?



కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర, ఆయన తెరకెక్కించే సినిమాలకు తెలుగు ఆడియెన్స్‌లో పిచ్చి క్రేజ్ ఉంది. ఎన్నో ఏళ్ల కితమే అడ్వాన్స్ సినిమాలు తెరకెక్కించిన హీరో కం డైరెక్టర్ ఉపేంద్ర నుంచి చాలాకాలం తర్వాత వచ్చిన మరో ఇంట్రెస్టింగ్ సినిమానే 'యూఐ'. భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన సినిమా థియేటర్స్‌లో కన్నడ సహా తెలుగు ఆడియెన్స్‌కి కూడా ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించింది. ఇలా థియేటర్స్ రిలీజ్ తర్వాత ఇంత కాలం అయినప్పటికీ ఈ సినిమా ఓటీటీలో ఇంకా రిలీజ్‌కి రాకపోవడం గమనార్హం. అయితే నిన్నటి వరకూ చిత్రాన్ని జీ5 సొంతం చేసుకుందని టాక్ ఉంది. కానీ లేటెస్ట్ టాక్ ప్రకారం చిత్రానికి శాటిలైట్ డీల్ కంప్లీట్ అయ్యింది కానీ ఓటీటీ డీల్ కానట్టే తెలుస్తుంది. అందుకే ఇప్పటికీ సినిమా ఓటీటీలో రాలేదని తెలుస్తుంది. ఈ సినిమా కోసం కన్నడ ఆడియెన్స్ బాగానే ఎదురు చూస్తున్నారు. మరి దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది.

# వేగంగా.. దండోరా

టాలీవుడ్ సాలిడ్ హిట్స్ 'కలర్ ఫోటో', 'బెదురులంక 2012'లాంటి చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ప్రస్తుతం సినిమా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణ సాగుతోంది. 25రోజులపాటు నిరంతరంగా జరగనున్న షెడ్యూల్‌లో విలక్షణ పాత్రలతో హీరోయిన్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న బిందు మాధవి భాగమయ్యారు. ఇందులో ఆమెది వేశ్య పాత్ర. ఎమోషనల్ టచ్‌తో ఉంటూ ఆలోచింప చేసేలా ఆమె పాత్ర ఉంటుంది. ఇప్పటికే ఈ షెడ్యూల్‌లో వెర్సటైల్ యాక్టర్ శివాజీ పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బిందుమాధవి కూడా జాయిన్ కావటం విశేషం. ఈ సినిమా సాంకేతిక నిపుణులు విషయానికి వస్తే.. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకట్ ఆర్ శాఖమూరి సినిమాటోగ్రఫీ, సృజన అడుసుమిల్లి ఎడిటింగ్, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్, రేఖ బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా ఉన్నారు. త్వరలోనే మూవీకి సంబంధించి మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు.



# హిట్ 3మీద నాని ధీమా



నాని హీరోగా శ్రీనిధిశెట్టి హీరోయిన్‌గా దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కించిన చిత్రమే "హిట్ 3". ప్రమోషన్స్‌లో బిజీగావున్న చిత్రంనుంచి లేటెస్ట్‌గా వచ్చిన ట్రైలర్‌తో మరిన్ని ఎక్స్‌పెక్టేషన్స్ సెట్ చేసింది. పాన్ ఇండియా లెవెల్లో ప్లాన్ చేసిన సినిమా ట్రైలర్ ఒక్కోటి ఒక్కో భాషలో వస్తుంది. తెలుగులోనే మెయిన్ కాబట్టి హిట్ 3ట్రైలర్‌కి ఇక్కడ రికార్డు బ్రేకింగ్ రెస్పాన్స్ వచ్చిందనే చెప్పాలి. బిగ్‌స్టార్ హీరోస్ ట్రైలర్స్ రేంజ్ ని మించి రెస్పాన్స్‌ని అందుకోవడం విశేషం. మొత్తానికి నాని తన మార్కెట్‌ని అంచలంచెలుగా పెంచుతూవెళ్తున్నాడు. ఇక సినిమా విషయంలో నాని ఎంత నమ్మకంగా ఉన్నాడో గతంలోనే చెప్పేశాడు. తన నిర్మాణంలో రీసెంట్ గా వచ్చిన 'కోర్ట్' ప్రమోషన్స్‌లో చెప్పిన మాటలు ఎలా వైరల్ అయ్యాయో తెలిసిందే. కోర్ట్ సినిమా నచ్చకపోతే తన హిట్ 3 సినిమా చూడొద్దని నమ్మకంగా చెప్పాడు. కట్ చేస్తే కోర్ట్ హిట్టయ్యింది. ఇప్పుడు హిట్ 3 విష యంలోనూ అదే నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నాడు. హిట్ 3 సినిమా ఆడియె న్స్‌కి కొత్త థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వకపోతే.. తర్వాతనుంచి సినిమాలు చూడొద్దంటూ బోల్డ్ స్టేట్మెంట్ ఇచ్చే శాడు. ఇక ఈ అవైటెడ్ చిత్రం మే1న గ్రాండ్‌గా రిలీజవుతోంది.

# నేను చేస్తున్న కథే నాకు ముఖ్యం

విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. అయితే సినిమాను ప్రకటించినప్పటినుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. పూరి ఫామ్లో లేరని ఆయన స్క్రిప్టును ఎందుకు ఎంచుకున్నారంటూ విజయ్ సేతుపతిని ట్యాగ్ చేస్తూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా దీనిపై హీరో స్పందించారు. దీనికి తనదైన శైలిలో సమాధానమిచ్చారు. 'పూరి జగన్నాథ్ నేను చేయనున్న సినిమా షూటింగ్ జూన్‌లో ప్రారంభమవుతుంది. గతంలో చేసిన సినిమాల ఫలితాల ఆధారంగా దర్శకులను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తాను. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అందుకే అంగీకరించాను. ఇలాంటి కథ ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో చేసిన స్టోరీలు రిపీట్ కాకుండా చూసుకుంటాను. ఈ సినిమాలో టబు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె గొప్ప నటి. టాలెంటెడ్ కోస్టార్. గతంలో ఎప్పుడూ ఆమెతో కలిసి స్క్రీన్ పంచుకోలేదు. ఈ సినిమాలో ఆమెతో కలిసి నటించడం ఆనందంగా ఉంది' అన్నారు.

